సమావేశము - IV
వాల్యూము - I
సెం. 5

వెల : రూ. 20-00
17 మార్చి, 2016
గురువారం,
(శక సం. 1937,
ఫాల్గుణం - 27)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| 2. | 2016-17 సంవత్సరానికి వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్)పై చర్చ (కొనసాగింపు) | ... | 26 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (నాల్గవ సమావేశము - ఐదవ రోజు)

## గురువారం, మార్చి 17, 2016

(సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

### I. ప్రశ్నోత్తరాలు

ప్రత్తి రైతులకు కనీస మద్దతు ధర

ప్రశ్న నెం.1097(31)

సర్వశ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, మహమ్మద్ ఆలి షబ్బీర్, ఎం. రంగారెడ్డి. ఎం.ఎల్.సి.లు :- గౌరవనీయులైన సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ఉన్న మార్కెట్ యార్డులకు రైతులు భారీ పరిమాణంలో పత్తిని తీసుకొచ్చిన విషయం వాస్తవమేనా?

ఆ) మార్కెట్ కమిటీ సభ్యులు వ్యాపారులతో కుమ్మక్కై కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధరను నిర్ధారించి రైతులకు తీరని నష్టం కలిగించిన విషయం వాస్తవమేనా?

ఇ) ఉత్పత్తి ధర కన్నా 50 శాతం ఎక్కువగా కనీస మద్దతు ధర ఉండాలని స్వామినాథన్ కమీషన్ సిఫార్సు చేసిన విషయం వాస్తవమేనా?

ఈ) అయితే ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి ?

గౌరవనీయులైన సాగునీరు, మార్కెటింగ్ శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్ రావు):- అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరను నిర్ణయించి ప్రకటిస్తుంది.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి(శాసనసభ నియోజకవర్గం) : అధ్యక్షా, రైతులు పండించిన పంటకి కనీస మద్దతు ధర లేకుండా అనేక మార్కెట్ యార్డుల్లో కొంతమంది మధ్య దళారులు, మార్కెటింగ్ శాఖాధికారులు, జిన్నింగ్ మిల్స్ అధికారులంతా కలసి ఒక రాకెట్‌గా ఏర్పడి కావాలని కృత్రిమంగా కనీస మద్దతు ధరని తగ్గిస్తున్నారు. రైతులు అసలే ఆరుగాలం పండించి, కనీస మద్దతు ధర రాక ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భం. అందులో ఎక్కువగా పత్తి రైతులే ఉన్నారు.

గౌరవ మంత్రి గారు ఖమ్మం మార్కెట్ యార్డుకు వచ్చినప్పుడు వారికి అక్కడి పరిస్థితుల్ని వివరించగా "కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా" కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిది అయినప్పటికీ గౌరవ మంత్రి గారు మానిటర్ చేసి కేంద్రానికి ఒక డెలిగేషన్‌ని తీసుకుపోతామని, పత్తి రైతులకి రూ.4,100/- కనీస మద్దతు ధర ఇవ్వడానికి హామీ ఇవ్వడం జరిగింది.

ఆదిలాబాద్ జిల్లాలో పత్తి మార్కెట్ యార్డులు చాలా దారుణమైన పరిస్థితిలో ఉన్నాయి. కరువు విలయతాండవం చేస్తున్న పరిస్థితుల్లో ఖమ్మంలో కిలోమీటరు పొడవునా మిర్చిని పారవేయడం జరిగింది. గౌరవ మంత్రి గారు మార్కెట్ యార్డుల్లో ఆన్‌లైన్ వ్యవస్థని ప్రవేశ పెట్టినప్పటికీ, అల్టిమేట్‌గా



J.79-1 [G]

రైతులు దోపిడీకి గురి కాబడుతున్నారు. అది కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిదా, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిదా, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ ఇచ్చారా? లేదా? కొంతమంది అధికారులది మానీటరింగ్ సరిగ్గా ఉందా? లేదా? కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారు కావాలని గత మూడు సంవత్సరాలుగా ఒకే సంస్థకి ఎందుకు ఇస్తున్నారు. వారు జిన్నింగ్ మిల్స్‌తో ఎట్లా రాకెట్ అయ్యారనే విషయాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.

అలాగే, ఇది కేంద్ర ప్రభుత్వ సంస్థ కాబట్టి దీనిమీద సమగ్ర దర్యాప్తు కొరకు సిబిఐ ఎంక్వైరీ వేయాలి. ఎందుకంటే పత్రికల్లో కూడా అనేక రకాలుగా ఎనాలసిస్‌లు వచ్చాయి. The State Government, at any point of time, can recommend for enquiry by the Central Bureau of Investigation. ఈ కొనుగోళ్లలో కోట్లాది రూపాయల స్కాం జరిగింది. రైతాంగం అంతా కూడా దోపిడీకి గురి కాబడ్డారు. కాబట్టి, ప్రభుత్వం తరపున ఈ హౌజ్ ద్వారా స్పష్టమైన హామీ ఇస్తారని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, కాటన్ కొనుగోలు అంతా కూడా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా జరుగుతోంది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా మధ్య దళారులను తొలగించాలనే ఉద్దేశ్యంతో ఈ సంవత్సరం పత్తి పండించే ప్రతి రైతుకు కూడా జిల్లా కలెక్టర్ల ద్వారా పత్తి గుర్తింపు కార్డులను ఇవ్వడం జరిగింది. తద్వారా మొన్న జరిగినటువంటి జౌళీ శాఖ సమావేశంలో సిసిఐ విషయంలో తెలంగాణ ప్రభుత్వం బాగా పని చేసిందని, మిగతా రాష్ట్రాలు కూడా ఇదేవిధంగా పత్తి గుర్తింపు కార్డులు రైతులకు ఇవ్వడం ద్వారా రైతులు నష్టపోకుండా మధ్య దళారులను తొలగించడానికి అవకాశం ఉంటుందని మన రాష్ట్రప్రభుత్వం తీసుకున్నటువంటి చొరవను కేంద్ర ప్రభుత్వం వారు ప్రశంసించడం జరిగింది.

ఈ సంవత్సరం ఇప్పటిదాకా దాదాపు 158 క్వింటాళ్ల పత్తిని రైతులు మార్కెట్‌కి తీసుకువచ్చే క్రమంలో 31.47 లక్షల క్వింటాళ్లు సిసిఐ ద్వారా, 126 లక్షల క్వింటాళ్ల పత్తి ప్రైవేటు వ్యాపారస్తుల ద్వారా మార్కెట్ యార్డులో క్రయ, విక్రయాలు జరిగాయి. ఈ సంవత్సరం రైతులకి ఎక్కువ ధర రావడానికి గౌరవ శాసనసభ్యులు చెప్పినదాని ప్రకారంగా మధ్య దళారీలను తగ్గించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. అందులో భాగంగా రైతులకి గుర్తింపు కార్డులు ఇవ్వడం, ఆన్‌లైన్‌లో పేమెంట్ చేయడం జరిగింది. రైతుల ఖాతాలోకి నేరుగా డబ్బులు పోతే ఈ మధ్య దళారీ వ్యవస్థను నిరోధించడానికి మొదటిసారి పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేయడం జరిగింది.

సిసిఐ వారు కొనుగోలు చేసినప్పుడు వారికి తెలుగు రాకపోవడం వల్ల హిందీలో మాట్లాడుతారు కాబట్టి, వారికి మన రైతులపట్ల కొంత కన్‌సర్న్ ఉండదేమోనని ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద మన మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులకి సహాయ, సహకారాలు అందించడానికి ముగ్గురు అధికారులను నియమించడం జరిగింది. అదేవిధంగా పత్తి తేమ విషయంలో రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పి, మార్కెటింగ్ శాఖ ద్వారా తేమ పరీక్ష చేసే యంత్రాలను కొనుగోలు చేసి మండల స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఎందుకంటే, గతంలో మార్కెట్‌కి పత్తి తెచ్చిన తరువాత తేమ ఎక్కువ ఉందని కొనుగోలు చేయకపోవడం, ధర తగ్గించడం జరిగింది. రైతులకి గ్రామ స్థాయిలో పత్తిలో ఎంత తేమ ఉందనే విషయం తెలియకపోవడం. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం మండల, గ్రామ స్థాయిలలో తేమ పరీక్ష చేసే యంత్రాలను మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులకి అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.

గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు చెప్పినట్లుగా, దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా మన రాష్ట్రంలో అత్యధికంగా 44 సెంటర్లను జాతీయ వ్యవసాయ మార్కెట్‌తో లింకు చేసే కార్యక్రమం జరుగుతున్నది. దీనికి మనం కేంద్ర ప్రభుత్వం నుండి కొన్ని నిధులు తెచ్చుకున్నాము. దేశంలోని అన్ని మార్కెట్ యార్డులతో మన మార్కెట్ యార్డులను అనుసంధానం చేయడం ద్వారా దేశంలో ఎవరైనా ఇక్కడ కొనే అవకాశం ఉంటుంది. మన దగ్గర ధర తక్కువగా

ఉండి, ఇతర రాష్ట్రాలలో ధర ఎక్కువగా ఉన్నప్పుడు వారిని మనం అట్రాక్ట్‌చేసే పోటీ తత్వాన్ని పెంచి మనరైతులకి ఎక్కువ ధర ఇచ్చేటువంటి అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని 44 మార్కెట్‌యార్డులను న్యామ్ ద్వారా అనుసంధానం చేయడం జరుగుతుంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, వరంగల్‌లో ఒక సిసిఐ అధికారి మీద సిబిఐ రెయిడ్ చేస్తే అతని దగ్గర కోట్ల రూపాయలు దొరికాయి. ఇదంతా మన రైతాంగాన్ని లూటీ చేసి సంపాదించిన డబ్బులే. అందుకని, మనం ప్రేక్షక పాత్ర వహిస్తూ, కేంద్ర ప్రభుత్వంపై తోసేదానికంటే, The State Government can, at any point of time, recommend for CBI enquiry on purchases made by the Cotton Corporation of India. 7, 8శాతం తేమ శాతం ఉందని సిసిఐ వారు లూటీ చేస్తున్నారు.

తేమ ఉందనే పేరు చెప్పి ఎవరైతే ప్రైవేటు వ్యాపారి రైతు అవతారం ఎత్తి పత్తిని కొన్నారో, వారే సాయంత్రానికి కనీస మద్దతు ధరను పెంచి రైతులకి రావాల్సిన ఏడు, ఎనిమిది వందల మార్జిన్ మనీని ప్రైవేటు వ్యాపారస్తులు, మధ్య దళారులుగా కొల్లగొడుతున్నారు.

సిబిఐ ఎంక్వైరీ వేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాల్సిన కేసు ఇది. కోట్లాది రూపాయల్లో మాల్ ప్రాక్టీస్ జరిగింది. మన రైతాంగం యొక్క సొమ్ము లూటీ అయింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తు సమాచారం కొరకు ఒక పర్మనెంట్ మెకానిజంతో, టాస్క్‌ఫోర్స్‌తో, విజిలెన్స్‌తో 15రోజులకు ఒకసారి రెవ్యూ చేయాల్సిన అవసరం ఉంది. ఎవరైతే కుమ్మక్కై దోపిడీలకు పాల్పడ్డారో వారిపై చర్యలు చేపట్టాలి. గతంలో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్‌ని బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఈ బడ్జెట్‌లో అది కూడా పెట్టలేదు. కాబట్టి వీటన్నింటి మీద ప్రభుత్వం సరైన సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : అధ్యక్షా, పత్తికి కేంద్ర ప్రభుత్వం కనీస మద్ధతు ధర రూ.4,100/- నుండి రూ.5,000/- ఉందని అంటున్నారు. కానీ, అన్ని చోట్ల ఆ కనీస మద్దతు ధర చెల్లించడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. ఆదిలాబాద్‌లో రాజకీయ పార్టీల మీద చాలా కేసులు బుక్ అయ్యాయి. పార్టీలకు అతీతంగా రైతులే రోడ్ల మీదకు వచ్చి వరంగల్‌లో గానీ, కరీంనగర్‌లో గానీ, నిజామాబాద్‌లో గానీ, ఖమ్మంలో గానీ ఇలాగా చాలా చోట్ల ఆందోళనలు చేయడం జరిగింది. ఏదో ఒకచోట జరిగితే కావాలని ఆందోళన చేస్తున్నారని మనం అనుకోవచ్చు. వరుసగా పత్తి ఉత్పత్తి అయ్యేటువంటి అన్ని జిల్లాల్లో కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ మార్కెట్ అధికారులు కలిసి కుమ్మక్కై రైతులకి అన్యాయం చేస్తున్నారు. ఇటువంటి సమస్యలు ఎందుకు వస్తున్నాయి? రైతులు ఎందుకు ఆందోళన చెందుతున్నారు? రైతులు ఆందోళన చెందవద్దు, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని రాష్ట్ర ప్రభుత్వం కూడా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఒకవేళ అవసరం అనుకుంటే ప్రతిపక్షాలు కూడా మీతో కలిసి వస్తాయని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతామని శాసనసభలో చెప్పడం జరిగింది. శాసన పరిషత్తులో కూడా తెలియజేస్తున్నాము. ఇండియాలో మంచి క్వాలిటీతో కూడిన పత్తి మన రాష్ట్రంలోనే పండుతుంది. రాజకీయాలను ప్రక్కకు పెట్టి రైతులకి అన్యాయం జరగకుండా చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం-మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్) : అధ్యక్షా, తెలంగాణ ప్రాంతంలో ప్రధానమైన పంట పత్తి. పత్తి పండించాలంటే, రైతుకు ఎంత పెట్టుబడి పెట్టవలసి వస్తుందో గుమనించాలి. విత్తనాలకు, ఎరువులకి, క్రిమి సంహారక మందులకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. పెట్టుబడి ఎక్కువ అవుతోంది, రాబడి తక్కువ అవుతోంది. రాబడి రావడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది? అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర పెంచేట్లుగా మన రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా ప్రయత్నాలు చేసిందా? కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర పెంచేందుకు

గానూ, రాష్ట్రప్రభుత్వం వద్ద ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా? ఇటువంటి అంశాల మీద గౌరవ మంత్రివర్యులు వివరంగా తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్ర రావు(పట్టభద్రుల నియోజకవర్గం-మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్) : అధ్యక్షా, గతంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులతో మరియు కేంద్ర మంత్రి వర్యులతో మాట్లాడడం జరిగింది. కనీస మద్దతు ధరను నిర్ణయించే అధికారం కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్నప్పటికీ కూడా, కర్ణాటక లాంటి ఇతర కొన్ని రాష్ట్రాలు ఆయా రాష్ట్రాల రైతులకి కొంత బోనస్ ఇస్తున్నాయి. అటువంటి ప్రతిపాదనలు మన రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఏమైనా ఉన్నాయా?

అదేవిధంగా పత్తిలో తేమ శాతం ఎక్కువగా ఉందనే సాకుతో పత్తిని ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద మధ్య దళారులకి అమ్మే విధంగా చేస్తున్నారు. ఇటువంటి వాటిమీద చర్యలు ఏమైనా చేపడుతున్నారా? అనేటువంటి విషయాన్ని తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దానిని ప్రభుత్వం గ్రహించింది. ఈ సంవత్సరం ఇటువంటి ఇబ్బందులు రాకుండా ఉండడానికి ముందస్తుగానే తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు చేపట్టింది. సాధారణంగా ఎప్పుడైనా చేతులు కాలాక ఆకులు పట్టుకునే ప్రక్రియ గత ప్రభుత్వాల్లో జరిగేది. అక్టోబరులో పత్తి వస్తుందన్న విషయాన్ని గ్రహించి ఎప్పుడైనా ధర పడిపోయిన తరువాత, రైతులు రోడ్డు ఎక్కిన తరువాత, ధర్నాలు చేసిన తరువాత, సగం పత్తి దళారుల చేతిలోకి పోయిన తరువాత గతంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యేటివి. అలా కాకుండా ఈ ప్రభుత్వం జూలై మాసంలోనే సిసిఐ ఛైర్మన్‌ని హైదరాబాద్‌కి పిలిపించి, సమావేశం పెట్టి, 84 సెంటర్లు కూడా వెంటనే సకాలంలో ప్రారంభం చేసి రైతులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతు గుర్తింపు కార్డులు ఇచ్చి అన్ని రకాలుగా చర్యలు తీసుకుంది.

అధ్యక్షా, అందువల్ల మీరొకసారి గమనిస్తే, అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా ధరలు పెరగడం వల్ల రైతుకి కనీస మద్దతుధర రూ.4,236/-లు లభించింది. కనీస మద్దతు ధర రూ.4,100/-లు. కానీ, ఫిబ్రవరిలో రూ.4,236/-, జనవరిలో రూ.4,300/-, డిసెంబరులో రూ.4,038/-, నవంబరులో రూ.3,879/-. గతంలో ఎప్పుడూ కూడా ఈ ధర వచ్చేది కాదు. ఇది యావరేజ్ రేటు. కొంత తేమ శాతం ఎక్కువ ఉన్నప్పుడు రూ.3,879/- వస్తుంది. గత ఐదారు సంవత్సరాలుగా ఎప్పుడూ కూడా రైతులకి ఈ ధర లభించలేదు. మార్కెట్ బాగుండడం వల్ల, ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల మొట్టమొదటగా, ఈసారి రైతులకి మంచి ధర ఇవ్వగలిగాము.

గతంలో ఇచ్చినటువంటి ధరలతో ఒక్కసారి మనం పోల్చుకొని చూసుకుంటే, ఆదిలాబాద్‌లో రాజకీయ కారణాలతో జరిగిన చిన్న సంఘటన తప్ప, అసలు పత్తి కొనుగోలు విషయంలో ఈసారి ఎక్కడా కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంది. అదేవిధంగా కనీస మద్దతు ధర పెంచే విషయంలో మాట్లాడేందుకు తేదీ: 14 నవంబర్, 2015న ఒకసారి, తేదీ: 26 నవంబర్, 2015న మరొక్కసారి ఢిల్లీకి వెళ్లి తేమ శాతాన్ని సడలించి పత్తిని కొనాలనే విషయంలో గానీ, రూ.4,100/- నుండి రూ.5,000/-లుగా పెంచాలని స్వయంగా కేంద్ర మంత్రివర్యులను, కేంద్ర కార్యదర్శి గారిని కలిసి కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం జరిగింది. మన రాష్ట్రానికి చెందిన పార్లమెంటు సభ్యులు కూడా పార్లమెంటులో పత్తి మద్దతు ధర పెంచాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావడం జరిగింది.

అలాగే కనీసం వచ్చే సంవత్సరానికైనా పత్తి మద్దతు ధర పెంచాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తున్నాము. అదేవిధంగా ఎక్కడో కర్ణాటక రాష్ట్రాల్లాంటివి కొన్ని బోనస్ ధరలు ఇస్తున్నాయని అంటున్నారు. ఇలాంటివి గతంలో కూడా దుష్ప్రచారం చేశారు. ఏ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బోనస్ ఇచ్చినటువంటి సందర్భాలు లేవు. గతంలో ఒక్కసారి

గుజరాత్ రాష్ట్రంలో ఇచ్చారు తప్ప, ఈ సంవత్సరం కర్ణాటక, మహారాష్ట్ర ఏ రాష్ట్రం కూడా బోనస్ ఇచ్చినటువంటి పరిస్థితులు లేవు. పెట్టుబడి ధరలు పెరిగినందుకు, ఆదాయం కూడా రైతుకి గిట్టుబాటు కావాలి గనుక, ధర పెంచాల్సిన అవసరాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించింది. తప్పకుండా రాబోయే రోజులలో కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి, ధర పెంచడానికి ప్రయత్నం చేస్తాము.

10.20 ఉ. శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఈ విషయంలో కంటిన్యూయస్ మానిటరింగ్ ఉండాలి. ఎనభై సెంటర్స్‌లో కేవలం ముప్పై సెంటర్స్‌లో మాత్రమే మానిటరింగ్ వ్యవస్థ పనిచేస్తున్నది. నేను ఏమంటున్నానంటే దళారీల దోపిడీ ఎక్కువగా ఉంది. స్వయంగా రైతులే ఆ విషయం పత్రికాముఖంగా చెప్పారు. వారు ఓపెన్‌గా చెబుతున్నారు. మీ దగ్గర ఎలాంటి సమాచారం ఉందో నాకు తెలీదుగాని, ఇప్పుడు జరిపిన కొనుగోళ్ల మీద సమగ్ర దర్యాప్తు జరిపించండి. గతంలో ఏం జరిగిందో వదిలేయండి. మీరు అక్కడున్నారు, మేము ఇక్కడున్నాము. ఇప్పుడు సిబిఐ అఫీషియల్స్‌తో ఎంక్వైరీ చేయించండి. సి.సి.ఐ. అధికారుల అక్రమ ఆస్తులు వెలుగులోకి వచ్చినయ్. CCI nexus is there between Agriculture Officers and the ginning millers. ఒక వేళ అది వాస్తవం కాకపోతే we will withdraw our statement and we will appreciate the Governement stand.

శ్రీ టి. హరీష్ రావు: అధ్యక్షా, గౌరవనీయులు సుధాకర్‌రెడ్డిగారు ప్రభుత్వం యొక్క మంచి పనిని వారు అభినందించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే ఈ సిసిఐ సంస్థ కేంద్ర పరిధిలో ఉన్నది కనుక, ఏమైనా అవకతవకలు జరిగినట్లయితే వాటిని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, విచారణ జరపమని మన రాష్ట్ర ప్రభుత్వం కోరడం జరిగింది. సభ్యులు చెప్పినట్లు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా స్పెసిఫిక్ ఇన్సిడెంటు ఉంటే, ఇక్కడి అధికారులకు సంబంధించి ఉన్నట్లయితే, మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే, తప్పకుండా చర్య తీసుకుంటాము. తప్పు ఎవరు చేసినా, కఠినంగా శిక్షిస్తాము.

## కల్వకుర్తి ఎత్తిపోతల పథకం సాగునీటి సామర్థ్యం పెంపుదల

ప్రశ్న నెం.1003(32)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి,ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన సాగునీటి సామర్థ్యం ఎంత; పూర్తి చేయడానికి అవసరమైన నిధులు ఎంత;

బి) ఎప్పటిలోగా ప్రాజెక్టును పూర్తిచేయడమువుతుంది;

సి) అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

గౌరవ సాగునీటి శాఖ మంత్రి (శ్రీ టి.హరీష్ రావు):- ఎ) కల్వకుర్తి ఎత్తిపోతల సాగునీటి పథకం సుమారు 3.65 లక్షల ఎకరాలకు నీరు అందిస్తుందని అంచనా వేయడమయింది. ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.1295 కోట్ల నిధులు అవసరమవుతాయి.

బి) 2017, డిసెంబరు నాటికి ప్రాజెక్టు పూర్తవుతుందని అంచనా వేయడమయింది.

సి) లేదండీ.

డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, పాలమూరు అంటేనే కరువు జిల్లా. ఎటువంటి నీటిపారుదల సౌకర్యం లేని ప్రాంతానికి "కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని" చాలా కాలం క్రిందటే ప్రారంభించినప్పటికీ, ఇంకా పూర్తి కాలేదు. ప్రజలు ఇప్పటికీ వలసలు పోతున్నారు. ఇవ్వాళ మా మంత్రిగారు ఈ ప్రాజెక్టును డిసెంబర్, 2017 నాటికి పూర్తిచేసి, 3,65,000ల ఎకరాలకు నీరు అందిస్తామని చెప్పినందుకు చాలా సంతృప్తిగా ఉంది. ఆ గడువులోగా పూర్తి చేసినట్లయితే, న భూతో, న భవిష్యత్.. అన్నట్లుగా, ఎత్తు ప్రాంతంలో ఉండేటటువంటి ఐదు నియోజకవర్గాల ప్రజలకు నీళ్లందిస్తే, కృష్ణానదీ జలాలు మన ప్రాంతానికి తరలివచ్చే అవకాశం ఉంటుంది.

కాబట్టి మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి ఎటువంటి ఆర్థిక ఇబ్బంది ఉండదు అని నిర్దిష్టంగా చెబుతూ, అలాగే ఎన్ని నియోజక వర్గాల్లో ఎన్ని ఎకరాల్లో నీరు పారేందుకు అవకాశం ఉంటుందో చెబుతూ, ఆ మండలాల యొక్క వివరాలు ఇస్తే ఆ ప్రజలు హర్షాతిరేకంతో ఉంటారని మనవి చేస్తున్నాను. మండలాల వివరాలు చెప్పడానికి మంత్రిగారి వద్ద తగు సమాచారం లేనట్లయితే, మొత్తం ఎంత విస్తీర్ణంలో నీరు పారడానికి అవకాశం ఉంటుందో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి.హరీష్ రావు: అధ్యక్షా, ఈ ప్రశ్న మీద మొన్న కూడా మనం సభలో మాట్లాడుకోవడం జరిగింది. అయితే గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డిగారు అడిగినట్లు కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి, జడ్చర్ల మరియు కల్వకుర్తి ఈ ఆరు నియోజకవర్గాల్లో 3,65,000ల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది. అయితే ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో తయారుచేయడానికి ఇంకా రూ.800 నుండి రూ.900 కోట్లను వెచ్చించవలసి ఉంటుంది. అన్ని పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయడానికి ప్రభుత్వం ఒక స్థిర నిర్ణయం తీసుకున్నది. వీటి కొరకు అవసరమైన నిధులను ఈ బడ్జెట్‌లో పూర్తి స్థాయిలో అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ విషయంలో ఇరిగేషన్ శాఖకు పూర్తి అధికారాలు అప్పగిస్తూ, ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ ప్రాజెక్టుకి మరో మూడు వేల ఎకరాల భూసేకరణ కూడా అవసరముంది. ఎందుకంటే పంట పొలాలకు నీరు ఇవ్వడానికి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ఏర్పాటు చేయవలసి ఉంది. ఈ పనిని వేగవంతం చేయడానికి ఉత్తర్వు నెంబర్ 123 క్రింద జిల్లా కలెక్టరుకే పూర్తిస్థాయి అధికారాలు ఇస్తూ, రైతులతో నెగోషియేట్ చేసి, ఈ డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ పనిని వారం, వారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రభుత్వం పర్యవేక్షిస్తున్నది. ప్రతి సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు మా ప్రిన్సిపల్ సెక్రటరీ జోషిగారు స్వయంగా మహబూబ్ నగర్‌కు వెళ్లి, జిల్లా కలెక్టరుతో పాటు కూర్చుని ఈ కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను వీక్లీ బేసిస్ మీద మానిటర్ చేయడం జరుగుతున్నది.

ఇప్పటికే గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన చాలా ఆలస్యం జరిగింది. కాబట్టి, ఇప్పుడు బడ్జెటు పూర్తి స్థాయిలో కేటాయించడమే కాకుండా, ప్రత్యేకమైన దృష్టిని పెట్టి, వీక్లీ బేసిస్ మీద మానిటర్ చేసి, ఈ జూలై లోనే మెజారిటీ ప్రాంతాలకు సాగునీటి సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. కల్వకుర్తికి సంబంధించి రెండు మరియు మూడు ఎత్తిపోతల పథకాల పనులు యుద్ధ ప్రాతిపదికపై జరుగుతున్నాయి. అందువల్ల గౌరవ సుధాకర్ రెడ్డిగారికి, వారి ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు మేము మనవి చేసేది ఏమిటంటే ఈ నాలుగు ప్రాజెక్టులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు కేటాయించింది. నిధుల కొరత ఉన్నదనో, నిధులు ఇవ్వలేదనో ఎటువంటి అనుమానం అవసరం లేదు. మేము పూర్తి స్థాయిలో బడ్జెటు కేటాయించడమే కాకుండా, ప్రతి వారం రెవ్యూ చేసి, ఖచ్చితంగా ఈ నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములలో మెజారిటీ ఆయకట్టుకు వచ్చే జూలై అంటే ఖరీఫ్ నాటికి నీరు అందించడమే కాకుండా, వచ్చే ఒక సంవత్సరంలోగా ఈ ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో జాతికి, మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు అందించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

### వక్ఫ్ ఆస్తులపై సభా సంఘం సిఫార్సులు

ప్రశ్న నెం.1172(33)

శ్రీ ఫారూక్ హుస్సేన్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) వక్ఫ్ ఆస్తులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ శాసనసభా సంఘం 1977, 1999 సంవత్సరాలలో తన నివేదికలను సమర్పించిన విషయం వాస్తవమేనా ;

బి) అయితే, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు అమలు చేసిన, ఇంకా అమలు చేయవలసి ఉన్న సిఫారసుల వివరాలు ఏమిటి ;

సి) సిఫారసుల ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ ఆస్తుల సంరక్షణ, రికవరీల కోసం తీసుకున్న చర్యలు ఏమిటి?

ముఖ్యమంత్రిగారి తరుపున ఉప ముఖ్యమంత్రి(రెవెన్యూ) (శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ):- ఎ) అవునండీ.

బి) పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

సి) 19-02-2016వ తేదీ గల మైనారిటీల సంక్షేమ(సిబ్బంది-I)శాఖ, జి.ఓ.ఎం.ఎస్. నెం.3 ద్వారా జిల్లా వక్ఫ్ సంరక్షణ, సమన్వయ కమిటీని ఏర్పాటు చేస్తూ, ఉత్తర్వులను జారీ చేయడమయింది.

جناب محمد محمود علی (Janab Md.Mahmood Ali): صاحب! (a) جی ہاں جناب۔ (b) اسٹیٹمنٹ کو ایوان میں پیش کر دیا گیا۔ (c) محکمہ اقلیتی بہبود کی جانب سے ضلع واری کمیٹی تشکیل دی جا رہی ہے اور کچھ دی گئی ہے۔ جو وقف جائیدادوں کا تحفظ کریں گے۔ حکومت کی جانب سے اوقافی جائیدادوں کے لئے ہاؤز کمیٹی تشکیل دی گئی، جس کے چیرمین رکن اسمبلی جناب باجی ریڈی گوردھن ریڈی صاحب ہیں۔ اس سے پہلے جتنی بھی کمیٹیوں کی رپورٹ آئی تھی اس کمیٹی میں رکھتے ہوئے غور کرتے ہوئے اوقافی جائیدادوں کی حفاظت کی جائے گی۔

శ్రీ ఫారూక్ హుస్సేన్(నామినేటెడ్) : అధ్యక్షా, గౌరవ ఉపముఖ్యమంత్రిగారు 1997-99 మధ్య కాలంలో హౌజ్ కమిటీ మొత్తం ఇరవై రికమండేషన్స్ చేసిందని చెప్పారు. వాటికి సంబంధించి నా వద్ద రెండు పుస్తకాలు ఉన్నాయి(వాటిని సభకు చూపించారు). కానీ ఇప్పటివరకు ఏదీ అమలు కాలేదు. చాలా మంది వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసారు. అక్రమంగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. తద్వారా వక్ఫ్ బోర్డుకు రావలసిన ఆదాయం తగ్గింది. వందల కోట్ల విలువ చేసే ఆస్తులు వారి స్వాధీనంలో ఉన్నాయి. కనీసం వారు వాటికి కిరాయిలు కూడా చెల్లించడం లేదు. అటువంటి వారి మీద కేసులు కూడా బుక్ అయినాయి. ఆ కేసుల వివరాలు కూడా ఉపముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుంది.

ప్రభుత్వం నుండి కూడా వక్ఫ్‌బోర్డుకి పెద్ద మొత్తాలలో కిరాయిలు బాకీ పడింది. ఇది దాదాపు రూ.140 కోట్ల వరకు ఉంటుంది. ఇప్పటివరకూ ఎవరూ కట్టడం లేదు. అటువంటి వారి మీద ఏమి చర్యలు తీసుకున్నారు. ఆ నాటి కమిటీ అడ్మినిస్ట్రేషన్, వెల్ఫేర్ గురించి ఎన్నో మంచి రికమండేషన్స్ చేసింది. కాని వాటి ఇంప్లిమెంటేషన్ జరగడం లేదు. శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్ నేతృత్వంలో ఒక హౌజ్ కమిటీ వేసారు. దాదాపు ఏడు నెలల నుండి కమిటీ సమావేశం జరగడం లేదు. ఛైర్మన్‌గారి ఆరోగ్యం బాగోలేదని అధికారులు చెప్పారు. అందులో నేను కూడా ఒక సభ్యుడినే. దురదృష్టం ఏమిటంటే మీటింగ్ అంటూ జరిగితే, కొంత పురోగతి ఉంటుంది. సిఫారసు చేసిన అంశాల గురించి స్టడీ కూడా చేయడానికి అవకాశం ఉంటుంది.

ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా, వక్ఫ్ ప్రాపర్టీని కాపాడమని కోరుతున్నాను. మైనారిటీలకు లాభం జరుగుతుంది. స్కాలర్ షిప్స్‌గాని, బీదవాళ్ళకు పెళ్ళిళ్లుగాని, వారికి ఆర్థిక సహాయం గాని అందించడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అటువంటి చర్యలు తీసుకునే ఆలోచన ఉన్నదా అని మీ ద్వారా ఉపముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): شکریہ چیرمین صاحب! اوقافی جائیدادوں کے تحفظ کے لئے جس طرح ابھی ہمارے فاروق صاحب نے کہا کہ تحفظ کے معاملہ میں جس طریقہ سے already encroach ہو چکے ہیں، اور اب فی الحال ہو رہے ہیں۔ آپ ابھی بھی دیکھیں گے۔۔۔۔

جناب محمد محمود علی (Janab Md.Mahmood Ali): صاحب! جو بھی ہوا وہ پہلے ہوا تھا، ہماری ریاست تلنگانہ بننے کے بعد کسی بھی اوقافی جائیداد کو نہ کرایہ پر دیا گیا، نہ کوئی اس پر قبضہ کیا۔ ضرور آپ بول رہے ہیں، بہت سی چیزوں پر قبضہ ہو گیا ہے لیکن اس کو بچایا جائے گا۔

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): صاحب! اگر ہم آنکھ بند کر کے بیٹھنا چاہیں تو بیٹھ سکتے۔ میں اس پر نہیں بولوں گا۔ میں چاہتا ہوں کہ یہ حکومت پچھلی حکومتوں کی طرح صرف غلط information کی بنیاد پر اگر چلتی رہے، پھر وہی حالت ہوگی جو پہلے حکومتوں کی ہوئی تھی۔ تو میں ایک healthy opposition کی طرح آپ کو آگاہ کرنا چاہتا ہوں کہ ابھی بھی اوقافی جائیدادوں پر قبضے ہو رہے ہیں۔ ایسی بات نہیں ہے۔ کئی جگہوں پر unauthorized constructions ہو رہے ہیں۔ کئی جگہوں پر کھلی اراضیوں پر قبضہ کیا جا رہا ہے۔ یہ تمام چیزیں ہو سکتا ہے کہ آپ کے علم میں نہ ہوں۔ وقف بورڈ کے اندر جو عہدیدار بیٹھے ہوئے ہیں، انہیں سب کچھ پتہ ہے۔ ہم بار بار representations دے رہے ہیں۔ صاحب! میں آپ کو مختصر ابھی بولوں گا کیونکہ یہ Question Hour ہے۔ ہم اس پر detailed discussion کریں گے جب Minorities Welfare پر discussion ہوگا۔ میں آپ سے یہی کہنا چاہ رہا ہوں کہ آپ Wakf Protection Cell کو مضبوط کیجئے۔ آپ میدک میں میری بات سے اتفاق کریں گے۔ فاروق صاحب میری بات کو نہیں مانیں گے، 99% اوقافی جائیدادوں پر قبضے ہیں۔ میدک میں تقریباً 23,000 acres of land has been encroached alone. آپ اس alarming situation کو دیکھئے۔ وقف محکمہ کو مستحکم کرنے کا کوئی کام کیجئے تاکہ اوقافی جائیدادوں کو recover کیا جائے۔ پچھلے دو سال میں یہاں پر آفیسرس موجود ہیں، کہیں پر بھی آپ ایک انچ جائیداد recover کئے کیا بتائیے یہاں پر آفیسرس موجود ہیں۔ یہ ایوان جاننا چاہتا ہے کہ اوقافی جائیدادوں کے تعلق سے کیا ہو رہا ہے۔ آپ کو میں آخر میں یہی کہوں گا کہ development کے تعلق سے آج وقف بورڈ بہت ہی مشکل دور سے گزر رہا ہے کیونکہ وقف بورڈ کو bifurcate کیا گیا ہے، اس کی financial حالت اچھی نہیں ہے۔ تو حکومت کی جانب سے قریب 400 کروڑ land acquisition کے تحت، road widening کے تحت جو زمین جا چکی ہے اس کے compensation آتا ہے۔ اگر اس کے compensation وقف بورڈ کو آ جائیں گے تو وقف بورڈ مستحکم ہوگا، اس کے تعلق سے اس کے لئے کیا کر رہے ہیں، میں ڈپٹی سی ایم صاحب سے جاننا چاہتا ہوں۔

جناب محمد سلیم (Janab Md.Saleem): چیرمین صاحب! ہمارے الطاف حیدر رضوی صاحب نے جو بتایا، فاروق صاحب نے جو بتایا، ٹھیک ہے، مگر ہمارے سی ایم صاحب حلف لینے کے بعد، چیف منسٹر بننے کے بعد ایک اوقافی زمین بھی قبضہ ہوئی تو بتائیے، ہم اس کو فوری Revenue Officers ہوں یا وقف بورڈ کے آفیسرس ہوں گ، سب کا support لے کر، پولیس ڈپارٹمنٹ کا support لے کر فوری سی ایم صاحب کے علم میں آئے تو رات ہی رات ہم اس کو خالی کروانے کی پوری کوشش کریں گے مگر یہ پہلے پچاس سال سے چلتے ہوئے آرہا ہے اور main چیز یہ ہے کہ وقف بورڈ میں اسٹاف صحیح نہیں ہے، اسٹاف کو صحیح کرنا ہے، کیونکہ main تین چار بڑے آفیسرس رہنے سے کچھ نہیں ہوتا، جو بھی information آئے، سی ایم صاحب کے علم میں اس کو strictly لے جائیں گے مگر ٹی آر ایس حکومت بننے کے بعد ایک بھی وقف جائیداد کہیں قبضہ ہوئی تو بتائیے آپ، برابر ہم خود بھی جا کر اس کو واپس حاصل کریں گے مگر آج کی تاریخ میں حکومت جو کام کر رہی ہے، اوقافی جائیدادوں کو بچانے کے لئے اچھا کام کر رہی ہے۔

శ్రీ సబావత్ రాములునాయక్(నామినేటెడ్): అధ్యక్షా, వక్ఫ్ భూములు, వక్ఫ్ ఆస్తులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ శాసన సభా సంఘం 1977, 1999లో ఒక నివేదికను సమర్పించడం జరిగింది. వక్ఫ్ భూములు ఇప్పటికీ అన్యాక్రాంతమవుతున్నాయి. ఉదాహరణకు నా నియోజక వర్గమైన మెదక్ జిల్లా నారాయణ్ ఖేడ్‌లో, సర్వే నెం.114లో, దర్గాకి సంబంధించిన భూమి ఆక్రమణకు గురైంది. అలాగే మజీద్‌కు సంబంధించి 120 ఎకరాల భూములున్నాయి. అందులోంచి దాదాపు 39 ఎకరాలు కబ్జాకు గురైంది. అలా ఆక్రమణకు గురైన స్థలంలో 320 దుకాణాలను ఏర్పాటుచేయడం జరిగింది. బినామీ పేర్ల మీద పెద్దమొత్తంలో కిరాయిలు వసూలు చేసుకుంటున్నారు. ఈ విషయం నేను అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. నెలకు పది లక్షల రూపాయల కిరాయిలు వారి జేబుల్లోకి పోతున్నాయి. ఆ విధంగా వక్ఫ్ బోర్డు ఎంతో ఆదాయాన్ని కోల్పోతున్నది.

కాబట్టి ఆ విధంగా వక్ఫ్ భూములను కబ్జా చేసిన వారికి ముందు నోటీసులు ఇవ్వండి, రెండవ సారి వారి మీద రౌడీ షీట్ ఓపెన్ చెయ్యండి, అప్పటికీ వారు వినకపోతే పి.డి. యాక్ట్ ప్రయోగించండి. కఠిన చర్యలు చేపట్టి, వక్ఫ్ భూములను కాపాడవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! میں آپ کے ذریعہ ڈپٹی چیف منسٹر صاحب سے کہوں گا کہ ہمارے فاروق حسین صاحب اور الطاف حسین رضوی صاحب کافی چیزیں پوچھ چکے ہیں، میں بھی پوچھنا چاہ رہا ہوں کہ تلنگانہ کی نئی ریاست بن گئی، وقف بورڈ 1997 اور 1999 کی جو ہاؤز کمیٹی ہے وہ متحدہ ریاست کی تھیں، اب نئی ہاؤز کمیٹی بنا چکے ہیں لیکن ہاؤز کمیٹی چھ مہینے میں ایک دفعہ بھی نہیں بیٹھی تھی، میں چیرمین صاحب کو یاد دلاتا ہوں کہ ہاؤز کمیٹی کو request کئے تھے وہ جلدی جلدی میٹنگ بٹھائے، چھ سات مہینے ہو گئے، اب تک ایک میٹنگ بھی نہیں ہوئی۔ یہ نمبر ایک ہے۔ نمبر دو میں یہ پوچھنا چاہ رہا ہوں ڈپٹی سی ایم صاحب سے کہ United Andhra Pradesh تھا تب تلنگانہ property میں جو آفیسر شیخ محمد اقبال نے کتنے متولیوں اور کتنے land grabbers پر اوقافی جائیدادیں قبضہ کرنے والوں پر کتنے کیسس بک کئے تھے؟ اس میں تلنگانہ کی حد تک آندھرا پردیش میں بھی کے ہم کو ضرورت نہیں ہے، اس کے ساتھ ساتھ اہم ہے اکبر ایک honest Officer ہیں، انہوں نے کتنے متولیوں کے خلاف کاروائی کی؟ آج ایک قبر کی جگہ ایک لاکھ سے دو لاکھ روپے میں بیچی جا رہی ہے۔ اخبار میں آیا کہ کئی وقف کمیٹیز بیٹھے لیکن اس کے بارے میں بھی کیا ایکشن لیا گیا؟ وہ نہیں بتایا گیا ہے۔

**10.40**
**ఉ.**

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్:(శాసనసభ నియోజకవర్గం)

ابھی سلیم صاحب نے کہا کہ کوئی ایک مثال بتادو۔ اوقاف میں اچھے آفیسرس کی ضرورت ہے بولے۔ اچھے آفیسرس اہم ہے اکبر جو آئی اے ایس آفیسر تھا، اس کو کوئی وجہ بتائے بغیر اس کا ٹرانسفر کر دے، ٹھیک ہے، حکومت کی مرضی، آپ جس کو چاہے لائیں، جس کو چاہیں ہٹائیں، مگر آپ ایک اچھے آفیسر کو ٹرانسفر کر دے۔ مجھے اس میں دو چیزوں کی ضرورت ہے۔ آپ نے election manifesto میں کہا تھا، اوقافی جائیدادیں جتنی بھی ہوں گی، ہم فوری حسین شاہ ولی کی درگاہ including Lanco سے لے کر تمام جائیدادیں فوری ایک ایک انچ سے لے کر واپس کر دیا جائے گا۔ وہ خوشی کا دن وہ خوشی کا مہینہ کب آئے گا؟ آپ کے 21 مہینے تو ہو گئے۔ تیسری چیز، آپ کے manifesto میں آپ نے کہا تھا کہ فوری اس کے لئے judicial powers دیں گے تو آپ یہ judicial powers کب دینے والے ہیں؟ Election manifesto میں آپ نے جو کہا تھا وہ کب دینے والے ہیں، یہ بتائیے۔ چوتھا سوال یہ ہے کہ کیا فی الحال آپ 1652 درگاہ حسین شاہ ولی میں 725 ایکڑ جو موجود ہے وہ فوری hand over کر رہے ہیں یا؟ اگر کر رہے ہیں تو کب کر رہے ہیں؟ آخری سوال، تلنگانہ سرکار آنے کے بعد ایک بھی ایسا کیس نہ ہو تو بتائیے، میں چیرمین صاحب کے ذریعہ ہمارے ڈپٹی سی ایم صاحب کو بتانا چاہ رہا ہوں کہ آپ کی بستی میں، آپ ہی کی گلی میں چھوٹی شاہ ولی کی مسجد کو وہاں پر پیٹرول بنک دے دیا گیا، اس مسجد کے آپ مصلی بھی ہیں، اس کے بعد آپ نے cancel بھی کیا۔ کلکٹر کا بھی آیا لیکن وہ لوگ ابھی تک کرایہ ادا نہیں کئے۔ کیا آپ ڈپٹی سی ایم بننے سے پہلے وہ مسجد کے مصلی نہیں ہیں؟ کیا آپ کو نہیں معلوم کہ وہ چھوٹی شاہ ولی کی مسجد ہے؟

جناب محمد محمود علی (Janab Md.Mahmood Ali): ابھی فاروق حسین صاحب نے بتایا، یقیناً یہ ریٹ بہت کم ہے۔ بہت جگہ کرایہ دار بھی رکھے گئے۔ وقف بورڈ میں عملہ بہت کم ہے۔ ابھی سی ایم صاحب 80-100 لوگوں کا اسٹاف بڑھانے کے لئے G.O. جاری کئے۔ ان شاء اللہ اسٹاف بڑھنے کے بعد حالات بہتر ہوں گے۔ ریٹائرڈ ملازمین کو مجبوری میں لایا گیا۔ ضرور لایا گیا تھا اکبر صاحب کے دور میں، اور وہ لوگ کام کر رہے ہیں، ایسی بات نہیں ہے۔

جناب الطاف حیدر رضوی (Janab Altaf Hyder Razvi): ڈپٹی سی ایم صاحب، انکوائری ڈالئے۔ کوئی ایسا ملازم نہیں ہے جس کو آج تک assign نہیں کئے۔ لاکھوں روپے ان لوگوں کے پاس confirm ہیں۔ وہ بہت بڑا اسکام ہے، اس کی انکوائری کروائیے۔ ایم جے ای صاحب کی تنخواہ سے وہ پیسے recover کیجئے۔

جناب محمد محمود علی(Janab Md.Mahmood Ali): الطاحیدررضوی صاحب جوبات بتارہے ہیں، کسی وجہ سے اس میں خامیاں ہیں تو ضرور دور کیا جائے گا اور اس پر ایکشن بھی لیا جائے گا۔ یقیناً یہ جو رینٹ ہے، کم ہے صاحب، اور جو ہماری کمیٹی کے جو ممبرس ہیں، وہ بھی جا کر کرایہ داروں سے بات کئے۔ پرانے شہر میں جا کر ہمارے اکبر صاحب بھی جو مجلس کے فلور لیڈر ہیں، وہاں جا کر personally کرایہ داروں سے بات کی تھی کہ کرایہ بہت کم ہے، اس لئے کرایہ بڑھایا جائے۔ چونکہ ہمارے حکومت ضرور بالکل نئی ہے، 18-20 مہینہ ہوا، آپ ایک بات بتانا صاحب۔ یہ کمیٹی کب کی ہے؟ 1997؟ ٹھیک ہے صاحب، سب چلتا، ایک بار ہم بھی اپوزیشن میں تھے، آج بھی اپوزیشن کو ایک دوسرے سے سوال کرنا چاہئے، ہم سب کو مل کر اس میں سدھارلانا ضروری ہے۔ اس کمیٹی کی رپورٹ 1997-98 کی ہے، اس کا ایک بہت بڑا period گزر چکا ہے۔ اب جو کمیٹی بنی، ایک سال چھ مہینہ، آپ نے جیسا بتایا، اس کے میٹنگس کم ہوئے۔ ہمارے چیرمین صاحب طبیعت ٹھیک نہیں ہے، باجی ریڈی گووردھن ریڈی صاحب، اس کے بعد میٹنگ لیں گے، فاروق صاحب بھی ہیں، الطاف حیدر رضوی صاحب بھی ہیں، ضرور اس میں recommendation جو فاروق صاحب نے بتایا، جو سابقہ کمیٹی تھی، وہ 84 سفارشات پر مشتمل تھی، 84 میں سے 34 پر عمل آوری ہوئی، مگر وقف میں بہت کچھ کام ہونا ہے، اس میں کچھ شک نہیں ہے۔ وہاں وقف کا کام جس طریقہ سے ہونا چاہئے، بہت زمانہ سے میں بات آپ چاروں ہمارے سے معزز حکم بولے، یہ 100% حقیقت ہے۔ وقف بورڈ کو سدھارنا ہے، وقف کی زمین کو سب ایسا سمجھتے کہ اپنی زمین سمجھتے، اس پر قابض ہو کر بیٹھ جاتے، کرایہ نہیں دیتے۔ اور خود وقف بورڈ والے گئے تو سختی سے برتاؤ کرتے، اس کے لئے سی ایم صاحب بھی جو کمیٹی ہے، باجی ریڈی گوردھن ریڈی کمیٹی ہے، ان کے تمام اراکین فاروق صاحب ہیں، الطاف صاحب بھی ہیں اور ہمارے سلیم صاحب بھی ہیں۔ 1997 اور 1999 کے جو recommendations ہیں، اس میں رکھ کر ایک نئے طریقہ سے implement کیجئے، وقف جائیداد کو بھی سرکاری جائیداد treat کرنے کے لئے قانون سازی کرنا ضروری ہے۔ کیونکہ ڈر کسی کے پاس نہیں ہے، جو جاتا، قبضہ کرتا، بیٹھ جاتا۔ اس میں شک نہیں کہ ابھی بھی کئی جگہوں پر اس پر construction چل رہا ہے۔ شبیر بھائی نے جو بات بتائی، وہ بھی صحیح ہے، اس کو ہم ضرور روکیں گے۔ وقف بورڈ کا اضافہ کرتے ہوئے اچھے اسٹاف کو رکھتے ہوئے اس میں جو نااہل لوگ ہیں، ان کو ضرور ہٹایا جائے گا۔ اور شبیر صاحب جو بات بتائے اعظم پورہ چیونٹی شاہ صاحب کے جو پٹے ہے، میں آج کل بنجارہ ہلز میں رہنے کی وجہ سے کچھ پٹے غلطی ضرور ہوئے تھے۔ جب میرے علم میں بات آئی، جب میں جمعہ کی نماز پڑھنے گیا تو مجھے پتہ چلا کہ پیچھے کوئی پٹے دے دئے گئے۔ میں فوری کلکٹر صاحب کو inform کر کے اور RDO کو بلوا کر، ہمارے بلعلہ صاحب بھی وہاں پر تھے، پورے مل کر پٹوں کو cancel کر دیا گیا۔ ان لوگوں کو دوسری جگہ G.O.No.58 کے تحت الاٹ کر کے جگہ خالی کر کے مسجد کے حوالے کر دیں گے، اس لئے ان کو ابھی کرایہ دار بھی نہیں بنایا گیا۔ کیونکہ پٹہ دینے کے بعد جگہ دو بول کر وہ لڑ رہے ہیں۔ ضرور، جہاں بھی وقف کی زمین ہے، ہم سب مل کر کام کریں گے، اور ضرور جب تک آنکھ نہیں کھولیں گے، ہم ضرور ایک دوسرے سے discuss نہیں کریں گے تو عمل نہیں ہو سکتا۔ میں آپ تمام لوگوں کی قدر کرتا ہوں چاہے شبیر صاحب ہوں، فاروق صاحب ہوں یا الطاف حیدر رضوی صاحب ہوں، اس گوردھن ریڈی کمیٹی میں ان چیزوں کو رکھ کر غور کیا جائے گا تو میں سمجھتا ہوں کہ اس پر عمل آوری فوری ہوگی، وہ پٹے فوری اسی دن جس دن میں جمعہ کو گیا تھا، اگلے دن یعنی ہفتہ ہو cancel کر دئے گئے۔ نہیں نہیں، شبیر بھائی! پہلے سے وہ لوگ 10-15 سال سے وہیں ہیں۔ آج ہے بول کر نہیں ہیں، ایسی بات نہیں ہے، پٹہ دینے کے بعد نہیں آئے، 10-15 سال سے وہیں ہیں۔ 15-20 سال سے وہ وہیں رہتے، غلط فہمی کیا ہوئی؟ وقف بورڈ کے Inspector کو بھی بلائے تھے، boundary dispute ہونی کی وجہ سے ان کو بھی پٹے دے دئے گئے۔ جب ہی ان کو cancel کر دیا گیا، اس کے علاوہ بھی جہاں جہاں بھی وقف کی جائیدادیں ہیں، ضرور ان کو سی ایم صاحب بچانے کیلئے، اس کی آمدنی ایک دو ہزار نہیں، 77,000 ہے، 1997-98 کی جو رپورٹ ہے، اس میں 77,000 زمین کا حوالہ دیا گیا۔ ضرور جو گریٹر حیدرآباد مونسپل کارپوریشن ہے، وہ ضرور اس کمیٹی میں رکھتے ہوئے بات کریں گے کیونکہ ہمارے ٹی سی آر صاحب اس کے منسٹر بنے۔ ضرور GHMC کمیشنر سے بات کرتے ہوئے road widening کے اندر ہمارے جو بھی properties گئے، ضرور ہم 100% ان کا بقایا حاصل کریں گے اور اس کو wakf development میں ضرور لگائیں گے۔

(అంతరాయం)

## కారాగారాల నుండి ఖైదీల విడుదల

ప్రశ్న నెం.1333(34 )

సర్వశ్రీ డా.ఆర్. భూపతిరెడ్డి, కర్నె ప్రభాకర్, నారదాసు లక్ష్మణరావు, ఎం. ఎల్.సి.లు:– గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో వివిధ జైళ్ల నుండి క్రమశిక్షణ, మంచి సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేయుడానికి ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, విడుదలకు అర్హులైన ఖైదీలను ప్రభుత్వం గుర్తించిందా?

ఇ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన హోంశాఖ మంత్రి (శ్రీ నాయిని నరసింహారెడ్డి):– అ) అవునండీ.

ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(అంతరాయం)

శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ : అన్యాక్రాంతమైన వక్ఫ్‌భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటుంది. వక్ఫ్ బోర్డులో జ్యుడిషియల్ అధికారం కల్పిస్తాము. అలాగే

جناب محمد محمود علی (Janab Md.Mahmood Ali): میں الطاف حیدر رضوی صاحب کی بات سے متفق ہوں۔ وقف بورڈ کے ساتھ بے شک 57 سال سے نا انصافی ہوئی۔ جیسا ہمارے فاروق حسین صاحب اور ہمارے شبیر علی صاحب نے کہا کہ ان لوگوں کو واک آؤٹ کرنے کی کوئی ضرورت ہی نہیں ہے۔ ان لوگوں کی جو کمیٹی ہے، 98-1997 کی کمیٹی ہے، یہ لوگ 16 سال کچھ کام نہیں کئے، آج پوچھتے ہیں۔ انہوں نے جو بتایا، اب تک جو بھی پوسٹ ہوتے تھے، وہ additional posts ہوتے تھے، چاہے سکریٹری ہو، چاہے وقف بورڈ CEO ہو، پہلی مرتبہ direct appoint کیا گیا، اور ضرور وقف بورڈ کے CEO صاحب کو ایک رپورٹ تیار کرنے کے لئے کہا گیا ہے judicial powers دینے کے لئے۔ وہ رپورٹ تیار ہونے کے بعد ضرور judicial powers دئے جائیں گے۔ Thank you.

శ్రీ ఈటల రాజేందర్‌: షబ్బీర్ ఆలి గారు వాకౌట్ చేయడం జరిగింది. ఈ దేశంలో 69 సంవత్సరాల కాలంలో 50 సంవత్సరాలు పాలించింది కాంగ్రెస్ పార్టీ. కేవలం మైనారిటీలను ఓట్ల కోసం వాడుకున్నారు తప్ప, వాళ్లకు సమస్యలు ఉంటాయని, వాళ్లు మనుషులని, ఆ సమస్యల పరిష్కారం ప్రభుత్వాలదేనని మరచిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ. వాళ్ల తాత జాగిర్‌లాగా హైదరాబాద్ చుట్టుప్రక్కలా ఉన్న భూములను మధ్యవర్తులకు, దళారులకు ఇచ్చినది ఎవరు? ఇప్పటికైనా మారకపోతే కాలగర్భంలో కలిసిపోతారు. సచార్ కమిటీ వేసి, దేశంలో ముస్లీముల పరిస్థితి ఇలా ఉంది, ఇది మారాలని రిపోర్ట్ ఇచ్చినప్పుడు, రిపోర్ట్ అమలు చేయకుండా చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.

ఈనాడు ఈ దేశంలో ఇరానీ టీ సెంటర్స్‌లో, పంక్చర్ దుఖాణాలలో కూడా ఉన్న పిల్లలు మా మైనారిటీ వారు. నవాబులకు వారసులు, కానీ తినడానికి కూడా తిండి లేక, అభాగ్యులుగా బ్రతుకుతున్నారు. ఈనాడు ఓల్డ్ సిటీలో అనేకులు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వాళ్లని ఈ సమాజంలో భాగం చెయ్యాలని, అసమానతలను తగ్గించాలని, వాళ్ల కష్టాలకు పరిష్కారమార్గం చూపాలని మొదటి బడ్జెట్‌లో రూ.1000 కోట్లు, రెండవ బడ్జెట్‌లో రూ.1100 కోట్లు, నేటి బడ్జెట్‌లో రూ.1204 కోట్లు కేటాయించారు. ఏనాడైనా మీరు పాఠశాలలు, వసతి గృహాలు ఏర్పాటుచెయ్యలేదు. కానీ, బాలికల హాస్టల్‌ను, బాలల

درگاہ حضرت حسین شاہ ولی کے بارے میں آپ نے کچھ نہیں کہا، آپ کب judicial powers دے رہے ہیں اور یہ زمینات کب واپس لے کر دے رہے ہیں؟

శ్రీ మహ్మద్ మహమూద్ అలీః అధ్యక్షా, మ్యానిఫెస్టోలో ఏం రాసారో దానిని తప్పకుండా పాటిస్తాము. గోవర్ధన్ కమిటీలో పెట్టిన తరువాత జుడిషియల్ అధికారం తప్పకుండా ఇస్తాము.

(అంతరాయం)

శ్రీ సబావత్ రాములునాయక్‌: మా జిల్లా మంత్రి హరీష్ రావు గారికి తెలుసు. 320 షాపులు ....

(అంతరాయం)

جناب محمد علی شبیر (Janab Md.Ali Shabbir): چیرمین صاحب! ہم نے ڈپٹی سی ایم صاحب سے جو جو سوالات کئے، ہم پیار کر دیں گے، ہم دیکھ لیں گے، ہم جائیں گے، ہم سوچ رہے ہیں، ہم ہاؤز کمیٹی کو بول دیں گے، ایسے سوالات کا نہیں ہو سکتا۔ یہ ہاؤز responsible ہے، عوام کو جواب دینے والا ہے۔ ان کے answer سے ہم مطمئن نہیں ہیں، یہ answer مکمل نہیں ہے۔ آپ سے گزارش کرتے ہیں کہ یہ full fledged Minorities discussion میں اس کو allow کرتے ہوئے ہم اس میں جو جو سوالات کئے، اس کے details دینے کے لئے کتنے کیسس pending ہیں، متولیوں کے کتنے کیسس بک ہیں، اس کا بھی جواب پورا نہیں آیا، اسی لئے کہ یہ سوالات کے جواب صحیح نہیں دئے، کانگریس پارٹی کے فاروق حسین کے سوالات کے بھی جوابات نہیں دئے، اس لئے ہم اس سوال پر walk out کر رہے ہیں۔

جناب چیرمین (Mr.Chairman): ہم لوگ کل کی بات کرنے کے وقت کا خیال کرو۔

(గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేయడం జరిగింది)

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): صاحب، آپ Minorities پر بالکل short discussion دے رہے ہو، تو میں بیٹھ گیا، ٹھیک ہے صاحب، Minorities discussion ہوا، ہم جو جو چیزیں پوچھے، حکومت specifically جو answer دے، no problem، میں آپ کے ذریعہ ڈپٹی سی ایم صاحب کو بولوں گا جب Minorities discussion ہوگا، وقف جائیدادوں کے تحت کانگریس کے تحت ہو یا تلگودیشم کے تحت ہو، جتنی بدعنوانیاں ہوئیں، ابھی بتا رہے تھے، Lanco کا مسئلہ، ان کے اندر کس قدر illegal allotments دئے گئے، یہ بتا رہے تھے Leader of the Opposition، کس طریقے سے حکومت کی جانب سے بڑے بڑے کمپنیوں کو land allotment کس طریقے سے ہوا، کس طریقے سے چاہے وہ منسٹری اور وقف منسٹری دونوں کی طرف سے فائدہ کرواتے ہوئے ان کو اور وارث کے اندر موجود جائیداد کو property جو پرائیویٹ کے لئے دی گئی، یہ تمام جو تباہی ہوئی ہے، اس کے اوپر detailed report ہاؤز کے اندر دینی چاہئے کہ آج تک کیا کیا ہوا، میں آپ سے کہوں گا کہ تلنگانہ حکومت آج جس طریقے سے کام کرنے کی بات کر رہی ہے، ان تمام چیزوں پر انکوائری کیجئے، ان تمام چیزوں پر بدعنوانی ہوئی ہے صاحب، چاہے وہ کانگریس کا دور ہو یا ٹی ڈی پی کا دور ہو، آپ اس پر انکوائری کرتے ہوئے ایک comprehensive report بنائیے، آپ کے آفیسرس کو ان چیزوں کو پبلک کے سامنے اور Legislators کے سامنے آنی چاہئیں، اور جب discussion میں یہ detailed discussion ہوگا، ان تمام چیزوں میں ان کے answers چاہئے صاحب۔

హాస్టల్స్‌ను ఏర్పాటు చేసిన ఘనత మా ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్‌రావు గారిది. దాదాపుగా 70 స్కూల్స్‌ను ఏర్పాటు చేసి, వాటిలో 560 నుండి 650 మంది పేద పిల్లలకి చదివించ డానికి ఏర్పాట్లు చేసినారు. ఇది ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో గాని లేదు. మన రాష్ట్రంలోనే ఉంది.

వాకౌట్ చేసేముందు కనీసం రాజకీయ పార్టీలకు తెలి యజేయాలి. ప్రతిపక్షం అనేవారు దేనిని పడితే దానిని విమ ర్శించకూడదు. మంచిని మంచి అని తెలపాలి. చెడును ఎండగట్టేందుకు, ఎండాడే అధికారం వాళ్లకు ఇచ్చారు కాని దానిని వారు దుర్వినియోగం చేసుకోవద్దని మనవి. గతంలో ఎలాంటి అక్ర మాలు అయితే జరిగాయో, వాటి గురించి, సమస్యల గురించి విచారించి అట్లాంటివాటి మీద ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది. తెలంగాణ ప్రభుత్వం ధర్మానికి, న్యాయా నికి, చట్టానికి కట్టుబడి ఉండి, అక్రమాలు జరిగే వాళ్ల మీద చర్యలు తీసుకుంటుంది.

(గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ తమ స్థానాలను చేరుకున్నారు)

11.00 ఉ. శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్: మీరు ఆ విషయం మీద ఆల్‌రెడీ వాకౌట్ చేసి వెళ్లారు కదా, మళ్లీ మాట్లాడడానికి ఎలా అవకాశం వస్తుంది?

మిస్టర్ ఛైర్మన్: దయచేసి అందరూ కూర్చోండి. మీరు ఇంతకు ముందు క్వశ్చన్‌కి సంబంధించి వాకౌట్ చేసి బయటకి వెళ్లిన తర్వాత వేరే క్వశ్చన్ టేకప్ చేశాం. మధ్యలో ఈవిధంగా interfere కావడం మర్యాద కాదు. వేరే సందర్భంలో మీరు మాట్లాడండి. మీరు వాకౌట్ చేసింది, తర్వాత మంత్రిగారు చెప్పింది రికార్డులోకి వెళ్లింది. అది వేరే విషయం. వేరే సందర్భంలో మాట్లాడండి. మీరు చెప్పిన ప్రతి మాటా విన్నాను, మీకు ఎక్కడైనా అవకాశం ఇవ్వలేదా? సుధాకర్‌రెడ్డి గారూ ఈ ప్రశ్న పూర్తి కానివ్వండి.

శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్) : అధ్యక్షా, చాలా కాలంగా జైళ్లలో మగ్గుతున్న ఖైదీలు చాలామంది ఉన్నారు. వివిధ కారణాల చేత జైళ్లకి పోయిన వాళ్లున్నారు. ఇందులో ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేసి జైలుకు పోయిన వాళ్లుంటారు, లేదా అకారణంగా కొన్ని పరిస్థితుల్లో జైలుకు పోయిన వాళ్లూ ఉంటారు. ఈసందర్భంగా నేను ఒక విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఇక్కడున్న మంత్రులలో మా రాజేందర్‌గారు, మా హరీష్‌గారు ఉద్యమ సమయంలో చాలా ఇబ్బందులు పడ్డారు. ఈప్రశ్నకి సమాధానం చెబుతున్న హోంమంత్రి గారు 1969లో దాదాపు ఒకటిన్నర సంవత్సరం జైలులో ఉన్నారు. ఉద్యమ సమయంలో మా నాయకుడు కెసిఆర్ గారు కూడా జైలుకు వెళ్లారు. ఆఖరికి మాలాంటి వాళ్లం కూడా ఉద్యమ సమయంలో 20రోజులు జైలుకు వెళ్లాం. జైలుకు వెళ్లి చాలా బాధలు పడ్డవాళ్లం కాబట్టి ఈమాట చెబుతున్నాను. జైళ్లలో ఉన్న వాళ్లతో ఇంటరాక్ట్ అయ్యాం కాబట్టి ఆ బాధలు మాకు తెలుసు. చిన్న చిన్న కారణాలతో జైలుకెళ్లి పెద్ద శిక్షలు అనుభవిస్తున్న వారిని, ఐపిసి-498 క్రింద జైళ్లలో మగ్గుతున్న వాళ్లను చూశాం. కుటుంబంలో ఎవరో ఒకరు తప్పు చేస్తే మిగతా వాళ్లను కూడా అందులో చేర్చడం వల్ల వాళ్లంతా జైళ్లలో ఉండి బాధలు పడుతున్నారు. ఈసందర్భంగా హోం మంత్రిగారికి నా రిక్వెస్ట్ ఏమంటే - సత్ప్రవర్తన కలిగిన ఖైదీల ట్రాక్ రికార్డు తెప్పించండి. సాధారణంగా విడుదల చేసే సమయంలో సదరు ఖైదీలు అక్కడ ఉన్న అధికారుల పట్ల ఎటువంటి వైఖరితో ఉన్నారో చూసి చేస్తారు కానీ habitual offenders కాకుండా అకారణంగా జైలులో ఉంటే వారిని విడుదల చేసే విషయంలో ఇంకా కొంచెం లోతుగా వెళ్లి చూడండి. దాదాపు మూడు వందల మందిని విడుదల చేస్తున్నట్లుగా పేపర్లలో చూశాం, మంత్రిగారు సమాధానం చెప్పేటపుడు విన్నాం. గత ప్రభుత్వం పది, పదిహేను సంవత్సరాలుగా ఖైదీలను విస్మరించింది. వాళ్ల కుటుంబాలు ఈరోజు రోడ్డు మీద పడి వాళ్లు కూడా ఈదేశానికి మరొక రకంగా నష్టం చేసే వాళ్లుగా తయారవుతారు కాబట్టి వాళ్ల శిక్షను కొంచెం తగ్గించి విడుదల చేయాలని హోంశాఖామంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ యన్. రామచంద్రరావు: అధ్యక్షా, గుడ్ బిహేవియర్ మీద ఎవరిని విడుదల చేయాలో గతంలో సుప్రీంకోర్టు కొన్ని

గైడ్‌లైన్స్ జారీ చేసింది. దేశ వ్యతిరేక చర్యలకు లేదా ఇతర సామాజిక వ్యతిరేక చర్యలకు ఎవరైతే పాల్పడి ఉంటారో వారిని మాత్రం కన్సిడర్ చేయకూడదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ ఖైదీలను విడుదల చేయడానికి గైడ్‌లైన్స్‌ని ఫ్రేమ్ చేశారు. ఆ గైడ్‌లైన్స్‌ని సభ్యులకు అందజేస్తే వాటిని చదివి అవసరమైన సూచనలు చేయడానికి అవకాశం ఉంటుంది. విడుదల చేసే వారి విషయంలో గుడ్ బిహేవియర్‌తోబాటు వారి antecedents కూడా చూడాలి, అంటే వారికి ఎవరితో సంబంధాలున్నాయి, వాళ్లేమైనా habitual offenders అవునా కాదా అన్న విషయం చూడవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్రేమ్ చేసిన గైడ్‌లైన్స్‌ని సభ్యులకు అందజేస్తే బాగుంటుందని నా రిక్వెస్ట్.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అధ్యక్షా, ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాగానే సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేయాలనే ఆలోచన చేశాం. కానీ సుప్రీంకోర్టులో స్టే వచ్చింది. రాజీవ్‌గాంధీ హత్య కేసుకి సంబంధించిన కొంతమందిని తమిళనాడు ప్రభుత్వం విడుదల చేసిందని ఎవరో సుప్రీంకోర్టులో కేసు వేస్తే వాళ్ల విడుదల మీద స్టే ఇచ్చింది. ఈ మధ్యే ఆ స్టే వెకేట్ అయింది కాబట్టి మా జైళ్ల డిజిపి గారి ప్రతిపాదనలపై ప్రభుత్వం జీఓ ఇచ్చింది. జీవితఖైదు పడిన వాళ్లకు స్పెషల్ రెమిషన్ ఇచ్చి విడుదల చేయడానికి జీ.ఓ.నెం.16, తేదీ:17.2.16 ని జారీ చేస్తూ మార్గదర్శకాలు ఇచ్చింది. ఈ విడుదలకు 26.1.2016ని కట్ ఆఫ్ డేట్‌గా తీసుకోవడం జరిగింది. ఈ మార్గదర్శకాల ప్రకారం అర్హత గల ఖైదీల కేసులను సమీక్షించి విడుదలకు సిఫారసు చేస్తూ ఇదే జీఓ.లో క్రింది వారితో స్టాండింగు కమిటీ వేయడం జరిగింది. ఈకమిటీకి హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఛైర్మన్‌గా ఉంటారు. లా సెక్రటరీ, తెలంగాణ డిజిపి లేకపోతే ఆయన ఎవరినైనా నామినేట్ చేస్తే ఆయన మెంబర్‌గా ఉంటారు. చీఫ్ లీగల్ అడ్వయిజర్ ఒక జడ్జి స్థాయి అధికారిని మెంబర్‌గా వేస్తారు. ఇంటెలిజెన్స్ ఐజి మెంబర్‌గా ఉంటారు. జైళ్ల డిజి కన్వీనర్‌గా ఉంటారు. ఈకమిటీ పరిశీలన చేసి వాళ్ల ప్రవర్తన మీద ఆలోచించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఖైదీల విడుదల ఈక్రింది మూడు షరతులతో కూడి ఉంటుంది.

1. విడుదలయ్యే ఖైదీ రూ.50,000 బాండ్ ఎగ్జిక్యూట్ చేయవలసి ఉంటుంది.

2. విడుదలైన తర్వాత రెండు సంవత్సరాల వరకు ఆరు నెలలకు ఒకసారి ప్రొబేషనరీ అధికారి ముందు మరియు పోలీసు స్టేషన్లో హాజరు కావాలి.

3. విడుదలైన తర్వాత అట్టి వ్యక్తి మళ్లీ ఏదైనా నేరం చేస్తే జీ.ఓ. లో ఇచ్చిన స్పెషల్ రెమిషన్ క్యాన్సిల్ చేసి తిరిగి అరెస్టు చేయవలసి ఉంటుంది.

ఫైలుకి గౌరవ ముఖ్యమంత్రిగారు ఆమోదం తెలిపారు. క్యాబినెట్ కూడా ఆమోదం తెలియజేయడం జరిగింది. ఈఫైలు గవర్నర్‌గారికి సర్క్యులేషన్ నిమిత్తం ప్రాసెస్‌లో ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 161 ప్రకారం వీళ్లని విడుదల చేయడానికి గవర్నర్‌గారికే ఫైనల్ అధికారం ఉంది. ప్రభుత్వం ఏమి సిఫారసు చేసినా ఫైనల్‌గా వారే నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. గవర్నర్‌గారి దగ్గరికి ఫైలు పోవలసి ఉంది. వారు అప్రూవ్ చేసిన తర్వాత తప్పకుండా ఖైదీలను విడుదల చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. ముఖ్యమంత్రిగారు సుముఖంగా ఉన్నారు. మంచి ఆలోచనతో కొంతమందిని త్వరలోనే విడుదల చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: ఈ ఇష్యూలో record straight చేయాలనే ఉద్దేశ్యంతో ఇంటర్‌వీన్ అవుతున్నాను. నేను రాజీవ్ గాంధీ సద్భావనా కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్‌ని. రాజీవ్‌గాంధీ కేసు మెన్షన్ చేశారు. దానికి సంబంధించి సుప్రీంకోర్టులో ఉన్న స్టే వెకేట్ అయిందని చెప్పారు. నేను రికార్డు స్ట్రెయిట్ చేసేదేమంటే – రాష్ట్ర ప్రభుత్వం హోం మంత్రిత్వ శాఖకి రాసి పర్మిషన్ తీసుకొని చేయాలని సుప్రీంకోర్టు జడ్జిమెంటులో ఉంది. సహృదయంతో ఖైదీలను విడుదల చేయడమన్నది ఒకటి. దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో కనికరించకూడదు. సుప్రీంకోర్టు జడ్జిమెంటును మీ అఫీషియల్స్ చదవమని చెప్పండి. అది అన్ని రాష్ట్రాలకూ వర్తిస్తుంది. అలాంటి ఇష్యూలున్నపుడు కేంద్ర హోం మంత్రిత్వ శాఖకి లేఖ

రాయవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మీరు లేఖ రాశారా? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్సింహారెడ్డి: అవన్నీ కంప్లీట్ అయిన తర్వాతే ఖైదీలను విడుదల చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. లేకపోతే ఎవరైనా దీన్ని ప్రశ్నించే అవకాశం ఉంటుంది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను, వయసు పైబడిన ఖైదీలను, అనారోగ్యంతో బాధపడుతున్న ఖైదీలను, వృద్ధాప్యంలో ఉన్న మహిళా ఖైదీలను విడుదల చేసే విషయంలో కన్సిడరేషన్‌లోకి తీసుకోవడం జరిగింది. ఖైదీల విషయంలో మేము చాలా సానుభూతితో ఉంటాం, ఎందుకంటే జైలు బాధలేమిటో మాకు తెలుసు. ఇందిరాగాంధీ టైములో ఎమర్జన్సీ పెట్టినపుడు నేను 18నెలలు జైలులో ఉన్నాను కాబట్టి ఆ ఇబ్బందులేమిటో తెలుసు. మంచి ప్రవర్తన కలిగిన వారికి నెల రోజుల్లో పదిహేను రోజులు పెరోల్ ఇస్తున్నాం. ఆ పదిహేను రోజుల్లో కుటుంబ సభ్యులతో గడపడానికి అవకాశం ఇస్తున్నాం. ఖైదీలకు మంచి భోజనం ఏర్పాటు చేస్తున్నాం. జైలుకు వచ్చిన తర్వాత ఖైదీలను చదివిస్తున్నాం. సంతకం చేసి వివరాలు తెలుసుకునే విధంగా చదువు చెప్పిస్తున్నాం. జైలులో ఉన్న కాలంలో వాళ్లకి అనుభవం ఉన్న రంగంలో ప్రోత్సహిస్తూ, వాళ్లు ఉత్పత్తి చేసే వస్తువులు మార్కెటింగ్ చేసి ఆదాయం జనరేట్ చేసి ఇంటికి వెళ్లేటపుడు తీసుకొని పోయే విధంగా చర్యలు తీసుకుంటున్నాం. ఈరోజు జైళ్లలో చాలా సంస్కరణలు తీసుకొచ్చాం. గవర్నర్‌గారి అప్రూవల్ దొరికితే ఖైదీలను విడుదల చేయడం జరుగుతుంది.

## IMPLEMENTATION OF 15 POINT PROGRAMME FOR MINORIES

L.C.Q No.1289(35)

Sri Syed Altaf Hyder Razvi, Sri Syed Aminul Hasan Jafri, M.L.Cs.:- Will the Chief Minister (Minorities Welfare) be pleased to state:

a) Whether it is a fact that the Government is planning to issue Food Security Cards to the B.P.L. families in the State;

b) If so, the details of guidelines framed; and

c) The number of families likely to be benefited by this Scheme?

Deputy Chief Minister (Deputising the Chief Minister) (Sri Mohammed Mahmood Ali):- a) Yes, Sir.

b) Details placed on the Table of the House

c) 1. State Level Monitoring Committee is created to monitor the implementation, vide G.O.Ms.No.8, dated: 27.11.2014 for monitoring.

2. District Level Monitoring Committee constitution is under Process

3. Hon'ble M.Ps and M.L.As to be nominated to each district

MINORITIES WELFARE (ESTT.II) DEPARTMENT

DETAILS OF ALLOCATION AND RELEASES OF MULTI SECTORAL DEVELOPMENT PROGRAMME (MSDP) AND SCHOLARSHIPS TO THE L.C.Q.NO. 1289 (STARRED).

Rupees in Crores

| Sl.No. | Financial Year | MSDP | | Scholarships | |
|---|---|---|---|---|---|
| | | Allocation | Release | Allocation | Release |
| 1 | 2014-15 | 52.71 | 10.88 | Prematric ) Postmatric ) 58.32 Merit ) | 58.32 |
| 2 | 2015-16 | ---- | ---- | Prematric ) Postmatric ) Nil Merit ) | 95.00 |
| | | | | | |

మిస్టర్ ఛైర్మన్: రజ్వీగారు, జాఫ్రీ గారు అడిగిన ఈ ప్రశ్న ఎలాగూ షార్ట్ డిస్కషన్‌లో ఉంది కాబట్టి దీనికి సంబంధించి ఎక్కువ చర్చించకుండా సింగిల్ సప్లిమెంటరీతో ముగించడానికి సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

جناب چیرمین (Mr.Chairman): Short Discussion میں ہے، اس لئے آپ سب لوگوں سے request کر رہا ہوں کہ short discussion میں single answer دے کر close کیجئے۔

جناب سید الطاف حیدر رضوی (Janab Syed Altaf Hyder Razvi): دس مختلف اسکیمس ہیں، چار اسکیموں کو مرکزی حکومت نے ترقی پا کر آؤٹ کر دیا ہے۔ 15 Point Programme کے مطابق بجٹ رقم 2015-16 میں آتا ہے وہ 2,186 schemes میں آتا ہے اور اس کا 15% share ہم مانگ رہے تھے 327 کروڑ روپئے ہے۔ یہ 2015-16 میں 270 کروڑ 2016-17 میں 723 کروڑ روپئے Prime Minister's 15 Point Programme میں 1322 کروڑ آتا تھا، یہ نہیں آئے۔ اس میں کمیٹی تھی پچھلی حکومت کے وقت جس میں Legislators اور Members of Parliament تھے اور اس میں 15 Point Programme کو renew کرنا تھا۔ ریاست تشکیل دینے کے بعد کیا حکومت نے یہ اسکیم بنائی ہے؟ ہمارا ایک اور مطالبہ تھا کہ IAS کے through 15 Point Programme کی monitoring کے لئے ایک IAS Officer کو Nodal Agency کے تحت اس کی monitoring کرائیں۔ یہ دو چیزیں میں ڈپٹی سی ایم صاحب سے پوچھنا چاہ رہا ہوں۔

جناب محمد محمود علی (Janab Md.Mahmood Ali): صاحب ! یہ تلنگانہ بننے کے بعد مرکزی حکومت کا 15 Point Programme ہے صاحب۔ اس میں برابر بجٹ نہیں آسکا۔ پچھلی بار صرف 10 کروڑ بجٹ ہی آیا صاحب۔ میں خود بھی جاکر نجمہ ہبتہ اللہ سے جاکر مل کر آیا تھا جو مرکزی منسٹر ہیں۔ یہ 15 Point Programme میں ہم نے بہت چیزیں cover کی ہیں، وہاں سے صرف Pre Matric Scholarship آرہا ہے۔ پچھلے سال 60 کروڑ آیا تھا، اس سال 90 کروڑ آیا تاکہ Pre Matric اور کچھ Post Matric کو بھی دے رہے ہیں صاحب۔ 90 کروڑ روپے اس سال آئے اور 15 Point Programme میں اور کوئی بجٹ نہیں آیا۔ 15 Point Programme میں Integrated Child Development Scheme جو نمبر ون ہے، Women and Child جتنا بھی انکا خیال کرنا ہے، بچوں کو اور ان کی ماؤں کو، رکھ رہے ہیں۔ دوسری چیز ہے ان کو اسکول کی تعلیم دینا۔ اسکول بننے کے بعد ضرور جیسا ہمارے محترم سی ایم صاحب اقلیتوں کے لئے 70 residential schools کھولے، اور already جو اسکولس چل رہے ہیں، already وہاں پر improvement کیا گیا۔ جہاں ٹیچرس نہیں ہے اردو میڈیم کے اور جہاں دوسرے اسکولس کے facilities نہیں ہیں، وہاں provide کرنے کی پوری کوشش کی جارہی ہے۔ اردو ٹیچرس مولانا آزاد یونورسٹی سے بہت سے لوگ اردو میڈیم میں پڑھ کر آرہے ہیں۔ ان کو ملازمتیں دی جائیں گی۔ صلاحیت مند اقلیتی طلبہ کے لئے اسکالرسپس ہماری حکومت کے پاس سے بھی Post Matric Scholarships سبھی بچوں کو دیا جارہا ہے۔ Pre Matric مرکزی حکومت سے دیا جارہا ہے۔ ہمارے محترم سی ایم صاحب نے بچے ہوئے 80,000 بچوں کو جو کہ Pre Matric کے ہیں، انہیں بھی دینے کا وعدہ کئے۔ اور مرکزی حکومت سے پچھلے سال تلنگانہ بننے کے بعد 60 کروڑ آئے تھے اور اس بار 90 کروڑ آرہے ہیں، اور جو دوسرے اسکیمس ہیں غریبوں کے لئے خود روزگار اسکیم ہے، اس کے لئے بہت سے لوگ اسکیم کے لئے apply کئے، 8,000 کا target تھا مگر ڈیڑھ لاکھ applications آئے، ہم خود بیٹھ کر زیادہ سے زیادہ لوگوں کو کس طرح روزگار مل سکتا ہے دیکھیں گے۔ اور نمبر آٹھ میں اقلیتوں کو technical training کے ذریعہ ہنر مند بنانا، skill development کے لئے بھی 7 کروڑ بجٹ میں رکھے گئے۔ پرانے شہر میں بھی کئی ایسے ادارے قائم کئے گئے جہاں پر لوگوں کو Technical Education دیا جارہا ہے۔ اور تین چیزیں ہیں خاص طور پر، اقلیتی بستیوں میں سدھار لانا، فرقہ وارانہ وارداتوں کی روک تھام کرنا، فرقہ وارانہ جرائم کی چارہ گوئی کرنا، فرقہ وارانہ فسادات سے متاثر افراد کی بازآبادکاری کرنا، آج تلنگانہ بننے کے بعد crime کافی کم ہو چکا ہے 0% کے برابر ہو چکے ہیں اور یہ 15 Point Programme میں ضرور ہم ایک بار IAS Officer کی کمیٹی ڈالیں گے جیسا کہ الطاف صاحب نے کہا تاکہ اس پر عمل آوری ہو سکے۔

## ISSUANCE OF FOOD SECURITY CARDS

**L.C.Q No.1343 (36)**

Sri Kompally Yadava Reddy, MLC:- Will the Minister for Finance & Planning & Civil Supplies be pleased to state:

a) Whether it is a fact that the Government is planning to issue Food Security Cards to the B.P.L. families in the State;

b) If so, the details of guidelines framed; and

c) The number of families likely to be benefited by this Scheme?

Minister for Finance, Food & Civil Supplies (Sri Etala Rajender):- a) Yes, Sir.

b) Guidelines issued vide Memo.No.900/cs.I-CCS/2014, dated 28.11.2014 is placed on the table of the House.

c) About 89.48 lakh families are being benefited by this scheme.

GOVERNMENT OF TELANGANA

CONSUMER AFFAIRS, FOOD AND CIVIL SUPPLIES (CS.I-CCS) DEPARTMENT

Memo.No. 900/CS.I-CCS/2014 Dated : 28-11-2014

Sub: Civil Supplies- Issue of Food Security Cards - Income and land ceiling limits - Further instructions - Issued.

Ref: (1) Govt.Memo.No. 653/Mandals/A1/2014, dated 10-10-2014 of Panchayat Raj and Rural Development (RD.I) Department.

(2) D.O.Lr.No.IT 2/202/2014, dated 16-9-2014 of the Commissioner of Civil Supplies.

(3) Memo.No. IT 2/202/2014 dated 15-10-2014 from the Chief Secretary.

***

In continuation of the instructions issued int he reference cited and the discussions held in the video conference on 17-11-2014, the following further instructions are issued for verification and deciding the eligibility of the families/persons for issue of Food Security Cards.

(i) The annual family income ceiling for issue of Food Security Cards is Rs. 1.50 lakh and below in rural areas and Rs. 2 lakhs and below in urban areas. This decision has been taken keeping in view that though the Oemployees, low stratum of employees in the private sector etc. whose income is very low are not coming under the ambit of eligibility for Food Security Cards though they are deserving. Therefore to cover such deserving persons under the scheme, the income limit is increased.

(ii) The land ceiling limit is 3.50 acres and below for wet land and 7.5 acres and below for dry land.

The mere possession of land shall not alone be the criteria for deciding the eligibility for Food Security Cards. The Income on the land prescribed above shall also be taken into consideration. If the income from the land is less than the income ceiling prescribed above, the family shall be entitled for Food Security Card.

(iii) There may be more than one family at the address given or in the previous card and if there are applications for separate cards, such cases may be considered provided the Verification Officer is satisfied that the families are separate.

The policy of the Government is to issue rice on Food Security Cards to every person/unit without any upper ceiling and not based on card with a cap on maximum quantity of rice. Therefore, there shall be no objection to issue separate cards subject to condition that the names of same persons are not found palce in different cards. Care shaould be taken to ensure that such duplicates in names are not found in different cards, based on Aadhaar authentication.

(iv) The other instructions issued in the references cited shall mutatis mutandis apply. However, the instructions are indicative and not secrosanct. The District Collectors shall depending upon the local situation of the district and on their satisfaction, decide the eligibility in such a way that the deserving families get the cards.

(v) All eligible families shall be issued Food Security Cards.

(vi) The Verification Officer shall be held responsible for recommending to issue of cards to the ineligible families and also for denying the cards to the eligible families.

(vii) No eligible family should be deprived of the card.

(viii) Food Security Card is valid for drawing rice and other essential commodities only. During the verification,t he Verification Officers/ Field Officers shall emphasise this to the applicants and that for Aarogyasri, Pensions, Scholarships etc. separate mechanism is being evolved by the Government and therefore, all the deserving families/persons as per the income, land ceiling and other guidelines issued shall be given Food Security Cards.

(ix) As the original household verification form (SKS) and the Pension Verification form are kept under the safe custody of the Tahsildar, the house hold verification forms after verification with recommendation of the Verification Officer for issue of Food Security Card/Antyodaya Food Security Card/ineligible as the case may be shall also be collected for preserving in the safe custody in the Tahsil Officer. They shall be neatly bound habitation wise/Gram Panchayat wise/ Ward wise as the case may be in Rural/Urban areas respectively. The Tahsildars are accountable and responsible for each household verification format.

(x) All the applications that have been verified with the earlier income limit and earlier land holding, should again be got verified keeping in view the income and land ceiling limit indicated above.

(xi) All the applications for the Food Security Cards have to be accounted for. If an application is rejected, the reasons for rejections have to be mentioned as e-PDS will ask for reasons for rejections. The following reasons for rejections have to be mentioned- (i) ineligible (ii) bogus (iii) Other reasons to be mentioned.

(xii) Collectors shall personally bestow their attention - on this important item and review the progress of verification on daily basis.

(xiii) If there are any complaints or representations for non-inclusion though eligible, such instances shall be got verified by a superior authority and appropriate action taken.

(xiv) It is necessary to develop a Grievance Redressal Mechanism in the district and to notify the same through local media along witht he Help line/Toll free telephone Nos. for registering complaints. The Collectors shall also constitute teams with senior officers like RDOs/ Dy.Collectors/Senior Officers for random verification in the field and also for guiding the Verification Officers for proper verification.

(xv) Once the verification starts, the daily progress report shall be furnished to the Commissioner of Civil Supplies in the proforma to be communicated by him separately.

(xvi) Under AAY, each family shall be eligible for 35 kg. of rice per monthy at Re. 1 per kg.

Allocation district wise as per Govt. of India's allocation has been communicated. Guidelines for exclusion and inclusion have also been communicated so that the most deserving among the poorest of the poor like Landless people, houses headed by a widow or a single woman, households headed by a terminally ill person, HIV patients, leprosy patients, households headed by a person with disability; destitute households which are depaendent predominantly on aims for survival etc are covered by the AAY cards. Collectors shall evolve a system of allotting AAY cards within the District so that the deserving poorest of the poor are given the AAY cards.

(xvii) Other Card holders shall be eligible at 6 kg. per month per person at Re.1 per kg.

(xviii) There is no upper ceiling on the number of persons for drawal of rice in any family. The family shall be entitled @ 6 kg. per person based on the number of persons in the family.

(xix) The Verification Officers shall be instructed to inform to the eligible AAY families having more than 5 members in a family that under AAY they will be entitled for 35 kg. per family while under priority households they will be entitled at 6 kg. per person at Re. 1 per kg. For example, if in a AAY family, there are 7 members, they shall be entitled for 35 kg. only at Re. 1 per kg. while in respect of other Priority Households it will be 42 kg. at Re. 1 per kg. Hence, the proposed beneficiary may choose whether to come under the category of either AAY or other priority household as the rate i.e. Re. 1 per kg. is uniform to both these categories and accordingly cards may be issued.

2. The above Instructions shallbe followed diligently so that no eligible families are denied of the Food Security Card and no ineligible family gets the Food Security Card. If any clarificis required at any time, they may contact the Commissioner of Civil Supplies for suitable advice.

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి (శాసన సభ నియోజకవర్గం): అధ్యక్షా, మన ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలలో ఇది ముఖ్యమైన కార్యక్రమం. పేద ప్రజలందరూ, ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్న వాళ్లంతా కూడా తప్పకుండా ఈ ప్రభుత్వాన్ని దీవిస్తారని చెబుతున్నాను. 'ఎ' మరియు 'బి' ప్రశ్నలకు సమాధానం పూర్తిగా అర్థవంతంగా ఉంది. కానీ 'సి' ప్రశ్న వచ్చేసరికి ..89.48లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందని చెప్పారు. అసలు ఫ్యామిలీకి నిర్వచనం ఏమిటి? ముగ్గురు, నలుగురు, ఐదుమంది ఉంటే కూడా ఫ్యామిలీయేనా? కుటుంబానికి నిర్వచనం ప్రభుత్వం దగ్గర ఉంటుంది. ఫ్యామిలీలో కనీసం ముగ్గురైతే ఉంటారు. ముగ్గురున్నా గానీ మొత్తం ఇప్పుడు రెండు కోట్ల డెబ్బై లక్షల మందికి ఈస్కీము వర్తిస్తుందని అనుకుందాం.

11.20 ఉ. ఒకవేళ నాలుగవ సభ్యుడు ఉంటే మాత్రం 3.57కోట్ల మందికి తెల్ల రేషన్ కార్డుమీద బియ్యం ఇవ్వాల్సి వస్తుంది. అప్పుడు మన జనాభా కంటే పెరిగిపోతుంది. కాబట్టి దీనిలో ఎక్కడో లోపం ఉందని భావిస్తున్నాను. ఇటువంటి లోపాలు లేకుండా చూడడానికి మన ప్రభుత్వం సాధ్యమైనంతవరకు కట్టుబడి ఉందని భావిస్తున్నాను. ఎందుకంటే దీనిపైన ప్రభుత్వం చాలా పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుంది. తక్షణమే జాగ్రత్తలు తీసుకుంటే ఎన్నో నిధులు వృథా కాకుండా ఉంటాయి. నాకు తెలిసి దాదాపుగా రూ.89.40కోట్ల నిధులు అంటే ఇది చాలా పెద్ద సంఖ్య. అందుకని గౌరవ మంత్రివర్యులు ఫ్యామిలీ నిర్వచనాన్ని చెప్పి, అందులో ఎన్ని కుటుంబాలు లబ్ధిపొందుతాయనేది చెప్పాలి.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి 80లక్షల కుటుంబాలకి మనం ఈ కార్డులు ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత పేదలందరికీ కడుపునిండా అన్నం పెట్టాలనే గొప్ప ఉద్దేశ్యంతో అనేక రకాల సంస్కరణలని చేయడం జరిగింది. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో సంవత్సరానికి రూ.60,000 లోపు ఆదాయం ఉన్న వారికి మాత్రమే తెల్ల రేషన్ కార్డులు ఇచ్చే వారిమి. దానిని ఇప్పుడు సంవత్సరానికి రూ.1.50లక్షలకు పెంచడం జరిగింది. పట్టణ ప్రాంతాల్లో చూసుకుంటే

సంవత్సరానికి రూ.75,000 లోపు ఆదాయం ఉన్న వారికి మాత్రమే తెల్ల రేషన్ కార్డులు ఇచ్చే వారిమి. దానిని ఇప్పుడు సంవత్సర ఆదాయం రూ.2.00లక్షలకు పెంచడం జరిగింది.

అంగన్‌వాడీ టీచర్లు, హోంగార్డులు, ప్రైవేటు ఫ్యాక్టరీలల్లో పనిచేసేటువంటి వారు కూడా తెల్ల రేషన్ కార్డులు పొందేటువంటి ఆస్కారం కలిగింది. అంతేగాకుండా గ్రామీణ ప్రాంతాల్లో తరి పొలమైతే మూడున్నర ఎకరాలు, కుష్కీ పొలమైతే గతంలో ఐదెకరాలుంటే, ఇప్పుడది ఏడున్నర ఎకరాలకి చేయడం జరిగింది. దీంతో అనేకమందికి తెల్ల రేషన్ కార్డులు పొందేటువంటి అవకాశం కలిగింది. గౌరవ సభ్యులు శ్రీ కె.యాదవ రెడ్డి గారు చెప్పినట్లుగా కుటుంబానికి ముగ్గురా, నలుగురా, ఐదుగురా అనేది ఇక్కడ ముఖ్యమైన విషయం కాదు. ముఖ్యమైన విషయం ఏమిటంటే, మన రాష్ట్రంలో ఎన్ని కోట్ల మంది ప్రజలున్నారు? ఎన్ని కోట్లమందికి బియ్యం ఇస్తున్నామనేది చాలా ముఖ్యమైన విషయం.

ఈనాటికి మన రాష్ట్ర జనాభా దాదాపుగా 3.61కోట్లు అనుకుంటే, దాంట్లో 2.81కోట్ల మందికి ఇప్పటికే మనం తెల్ల రేషన్ కార్డుల పేరిట బియ్యం ఇస్తున్నాము. అసలైతే కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రతా చట్టం అమలు చేసే పేరిట వారు ఒక సర్వే రిపోర్టు తెప్పించుకున్నారు. ఆ సర్వేలో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ పది జిల్లాల వ్యాప్తంగా ఉన్నటువంటి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నటువంటి పేదల సంఖ్య 1.91కోట్లుగా కేంద్ర ప్రభుత్వం వారు నిర్ధారించుకున్నారు. గౌరవ సభ్యులకి, సభకి తెలియాల్సింది ఏమంటే, కేంద్ర ప్రభుత్వం పనికి ఆహార భద్రత క్రింద 1.91కోట్ల ప్రజలకి ఒక కిలోకి రూ.3/- చొప్పున ఒక్కొక్కరికి ఐదు కిలోలు ఇస్తున్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం అదనంగా 90లక్షల మందికి ఎక్కువ ప్రజలకి బియ్యం ఇస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం వారు కిలో రూ.3/- చొప్పున ఇస్తే, మనం ఒక్క రూపాయికే ఇస్తున్నాము. వారు ఒక్కొక్కరికి ఐదు కిలోల చొప్పున ఇస్తే, మనం ఆరు కిలోల చొప్పున ఇస్తున్నాము. అంతేకాకుండా ఇందులో బ్యూటీ ఏమిటంటే, గతంలో ఒక కుటుంబంలో 20 మంది ఉన్నా, 30 మంది ఉన్నా కూడా ఇరవై కిలోలు మాత్రమే అనే క్యాప్ ఉండేది. కానీ, ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ క్యాప్ ఎత్తివేసి ఎక్కడైనా కుటుంబంలో పది మంది గనుక ఉంటే, 10x6=60 కిలోల బియ్యం ఇస్తున్నాము. అందుకనే తెలంగాణ రాష్ట్రంలో చాలా గొప్పగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాము.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేయాలని, గతంలో ఉన్నటువంటి రుగ్మతలన్నీ కూడా తీసివేయాలనే సంకల్పంతో దీనిలో కొన్ని చర్యలు చేపడుతున్నాము. దానిలో భాగంగానే e-pass machines ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తున్నాము. GPS systemతో ట్రాన్స్‌పోర్టుని మానిటర్ చేసే ప్రయత్నం చేస్తున్నాను. అంతే కాకుండా ఆధార్ సీడింగ్ చేసి డూప్లికేట్ కార్డులను ఏరివేసే ప్రయత్నం చేస్తున్నాము. ఇదంతా ఒకే రోజుతో అయ్యే పని కాదు. దీనికి సమయం పడుతుంది. తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈరోజు ఉన్నటువంటి సాంకేతికతను అనుసంధానం చేసుకొని దీనిలో ఉండేటువంటి లీకేజీలను అరికట్టే ప్రయత్నం చేస్తాము.

ఇప్పటికే కొన్ని వేలమందిమీద కొన్ని వేల దాడులు చేశాం. ఎక్కడ కూడా ఎవరైతే అక్రమార్కులు ఉన్నారో, ఎవరైతే ఈ బియ్యం దొంగతనం చేసేవారు ఉన్నారో, బ్రోకర్లే కావచ్చు, రైసు మిల్లర్లే కావచ్చు, బియ్యం డీలర్లే కావచ్చు. ఎవరైనప్పటికీ పెద్ద ఎత్తున కేసులు పెట్టి, రూ.45కోట్ల మాల్‌ని సీజ్ చేసినటువంటి చరిత్ర కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది. చరిత్రలో మొట్టమొదటిసారి ఏడు మంది మీద పిడి యాక్టు పెట్టి జైలుకు పంపించిన చరిత్ర ఉన్నది. ఎక్కడైనా మీ దృష్టిలో అక్రమాలు, అన్యాయాలు గనుక జరిగినట్లు గౌరవ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే వారిమీద ఉక్కుపాదం పెట్టే ప్రయత్నం చేస్తాం. ఈ మంత్రిత్వ శాఖ గతంలో ఉన్నటువంటి లీకేజీలను, అక్రమాలను అరికట్టే దానిలో

ఆలోచన చేస్తుంది. ఎక్కడా కూడా అటువంటి వారికి అండగా ఉండేటువంటి ప్రయత్నం చేయదు. కాబట్టి, ఒక సంవత్సరం, సంవత్సరంన్నర కాలంలోపల దీనిని సరిదిద్దుతామనే విశ్వాసం మాత్రం మాకు ఉంది.

**కళాశాలల మరియు విశ్వవిద్యాలయాల వసతి గృహాలకు సన్న బియ్యం సరఫరా**

ప్రశ్న నెం.1200(37)

సర్వశ్రీ కర్నె ప్రభాకర్, డి. రాజేశ్వర రావు, సబావత్ రాములు నాయక్, ఎం.ఎల్.సి.లు:-గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

అ) రాబోయే విద్యా సంవత్సరం నుండి కళాశాలల, విశ్వవిద్యాలయాల హాస్టళ్ల విద్యార్థులకు సన్నబియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి సదరు ప్రయోజనానికి అవసరమైన నిధుల మొత్తం ఎంత ?

గౌరవనీయులైన ఆర్థిక, ప్రణాళిక, చిన్న మొత్తాల పొదుపు, రాష్ట్రలాటరీలు, వినియోగదారు వ్యవహారాలు, లీగల్ మెట్రాలజీ, పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీ ఈటల రాజేందర్ ):- అ) అవునండీ

ఆ) వివరాలను రూపొందించడమవుతున్నది.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో అందించాలని చెప్పి ఆలోచన చేసినటువంటి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి మరియు దానిని ప్రతిపాదించి ఆ కళాశాలల కష్టాలేమిటో, అందులో చదివేటువంటి విద్యార్థుల బాధలు ఏమిటో సంపూర్ణంగా తెలిసి సంక్షేమ హాస్టళ్లల్లో చదువుకున్నటువంటి ఈ రాష్ట్రఆర్థిక శాఖ మంత్రి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ పథకాన్ని కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో ప్రవేశపెడుతున్నటువంటి విషయం చాలా కాలంగా పత్రికల్లో చూస్తున్నాము. దీనిని ఎప్పటినుండి కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో ప్రారంభిస్తారు. అదేవిధంగా మోడల్ పాఠశాలలకి గానీ, కస్తూర్బా పాఠశాలల్లో కావచ్చు వీటిలో ఇప్పటికే ఇస్తున్నారా? ఒకవేళ ఇవ్వనట్లుగా అయితే ఈ పథకాన్ని వారికి కూడా వర్తింపజేస్తారా అనేటువంటిది తెలియజేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు(నామినేటెడ్) : అధ్యక్షా, పాఠశాల విద్యార్థులకి ఎండాకాలం కూడా సన్న బియ్యం అందించడమనేది చాలా సంతోషకరమైన విషయం. ఇంత కరువు దినాలల్లో కూడా పిల్లల ఆరోగ్యం గురించి మంచి నిర్ణయం తీసుకున్నందుకు మీద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఈ సన్నబియ్యంతోపాటు మంచి కూరగాయలు, పాలు, గుడ్లు ఇస్తే పిల్లలు ఎక్కువగా ఆరోగ్యంగా ఉండేటువంటి అవకాశం ఉంటుంది. నేను, ఆర్థిక శాఖా మాత్యులు హాస్టళ్ల నుండి వచ్చాము కాబట్టి, పిల్లల కష్ట-సుఖాలు బాగా తెలుసు. ఇంతకుముందు హోంశాఖా మాత్యులు ఆ ప్రశ్న గురించి మాట్లాడుతూ, తాను 18 నెలలు జైలులో ఉన్నాను కాబట్టి వాటిని బాగుచేశానని అన్నారు. చాలు, చాలా సంతోషం. ఇటువంటివన్నీ ఇస్తున్నారు. కాబట్టి ఇంకా ఏవైతే విద్యార్థులకు అందనివైతే ఉన్నాయో వాటిని కూడా అందజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ సబావత్ రాములు నాయక్ : అధ్యక్షా, సన్న బియ్యం కార్యక్రమం చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ఎస్టీ హాస్టల్లో చదువుకున్నప్పుడు దొడ్డు బియ్యం పచ్చిపులుసుతో తినేవారిమి. దొడ్డుబియ్యం అన్నంలో పురుగులను తీసేసి అన్నం తినేవారిమి. అదేగనుక ఎక్కువ పురుగులు వస్తే, ఆ అన్నాన్ని మొత్తం పడేసి ఆకలితో అలమటించే వారిమి. పరిగి నియోజకవర్గంలోని కులచర్ల మండలంలో చాలామంది ట్రైబల్స్ ఉన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఒక సంక్షేమ హాస్టల్‌కి వెళితే అక్కడ గిరిజన విద్యార్థినులు 750మంది ఉన్నారు.

వారిని ఈ ఎండాకాలం ఏమి చేస్తారని అడిగిన సందర్భంలో వారంతా పూణె, బాంబేకు వెళ్తామని చెబుతూ ఒక్కోసారి అక్కడే ఉండిపోవడం జరుగుతుందని అన్నారు. అందుకని ఇటువంటి పాఠశాలలని గుర్తించి విద్యార్థులు డ్రాపవుట్ కాకుండా వారికి సన్నబియ్యం గనుక ఎండాకాలంలో పెడితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మీద్వారా మంత్రివర్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ డి. రాజేశ్వర రావు గారు మరియు శ్రీ సభావత్ రాములు నాయక్ గారు చెప్పింది వాస్తవం. ఒకనాడు సాంఘిక సంక్షేమ వసతి గృహాలల్లో కటోరతో అన్నం కొలిచి పెట్టేటువంటి పద్ధతి ఉండేది. మెతుకులు ఎన్ని ఉన్నాయో, అంతే సమానంగా రాళ్లు, తెల్లపురుగులు ఉన్నటువంటి అన్నం తినేటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఆరోజుల్లో ఉండేది.

వందమంది గనుక పిల్లలు పాఠశాలల్లో నిలబడితే అందులో హాస్టల్ పిల్లలు గనుక ఉంటే ఇగో వీడే హాస్టల్ పిల్లగాడు అని తీసుకువచ్చేటువంటి వాతావరణం ఉండేది. ఎందుకంటే వారికి 'బి'–కాంప్లెక్స్ లోపం గానీ, ఐరన్ లోపంతో గానీ ఉండి పెదవులన్నీ పగిలి పాలిపోయినటువంటి మొఖంతో ఉండేటువంటి వారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని ఉపన్యాసాలకే పరిమితమైంది తప్ప, గొప్పగా వారి జీవితాలను గానీ, వారి బ్రతుకుల బాగు కోసం పట్టించుకున్న పాపాన పోలేదు.

తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారితో పథకాల గురించి చర్చిస్తున్న సందర్భంలో హాస్టళ్లలో ఎవరైతే ఉన్నరో, వారు పేదల పిల్లలు వారిని నిజంగా బాగు చేయాల్సిన పరిస్థితి ఉన్నదని భావించాము. వారు ఎదగకుండా బంగారు తెలంగాణ సాధ్యం కాదనే చర్చ వచ్చినప్పుడు ఇది చాలా మంచి ఆలోచన అని తక్షణమే అన్ని పాఠశాలల్లో, అన్ని హాస్టళ్లలో సన్న బియ్యం కార్యక్రమం అమలు చేయమని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. దానిలో భాగంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాము. గౌరవ సభ్యులు గుర్తించాల్సిన భావన ఏమిటంటే, ఎంత అన్నం తింటే, అంత బియ్యం డ్రా చేయండి. ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో 150గ్రాములు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 175గ్రాములు అయినప్పటికీ కూడా పిల్లలు ఎంత తింటే అన్ని బియ్యం డ్రా చేయమని జీఓ ఇచ్చినటువంటి బ్యూటీ ఇందులో ఉన్నది. ఎక్కడా కూడా ఆంక్షలు గానీ, ఇన్ని గ్రాములకి ఇంతమంది అని చెప్పి ఇచ్చినటువంటి జీఓ కాదు. ఇది మానవత్వానికి ప్రతీకమైనటువంటి పథకం కాబట్టి, ఈరోజు పేద పిల్లలకు అన్నం పెట్టే పథకం కాబట్టి కడుపునిండా అన్నం పెట్టాలనే పద్ధతిలో ఉన్నాము.

గౌరవ సభ్యులు కర్నె ప్రభాకర్ గారు కోరినట్లుగా అది మాడల్ స్కూల్ కావచ్చు, అది కెజిబివి(కస్తూర్బా గాంధీ బాల విద్య) స్కూల్ కావచ్చు. అంతేకాదు, ఎవరైనా అనాథ పిల్లల ఆశ్రమాలు నడిపేటువంటి స్వచ్ఛంద సంస్థలు ఆ పిల్లల గురించి సన్న బియ్యం అడిగితే వారికి కూడా సన్న బియ్యం ఇవ్వాలని జీఓ ఇవ్వడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే ఎవరికి ఆకలి అవుతుందని కేక పెడుతున్నారో, ఎవరు అనాథలని చెప్పి ఆదుకోమంటున్నారో వారందరికీ బువ్వ పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆలోచన మేరకు ఈ సన్న బియ్యం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాము. వచ్చే అకాడమిక్ నుండి తప్పకుండా దీనిని కళాశాలలకి, విశ్వ విద్యాలయాలకి కూడా విస్తరించాలనే ఆలోచన ఉంది. ఆ విద్యార్థుల సంఖ్య ఎంత ఉంటుందనే ఆలోచన చేస్తున్నాము. తెలంగాణ రాష్ట్రంలో చదువుకునే ఏ పిల్లవాడు కూడా ఆకలితో అలమటించకూడదని వారికి సన్నబియ్యం తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇస్తున్నాము.

గౌరవ సభ్యులు శ్రీ సభావత్ రాములు నాయక్ గారు ఒక మంచి ప్రశ్నను లేవనెత్తారు. ఇక్కడ చదువుకునేటువంటి కొంతమంది పిల్లల తలిదండ్రులు బాంబే, సూరత్ వంటి ప్రాంతాల్లో పని చేస్తుంటారు. ఈ పిల్లలు బాంబే, సూరత్ వంటి ప్రాంతాల్లో చదువుకుంటే వారు అక్కడ నాన్ లోకల్ అవుతారు. అటువంటి పరిస్థితుల్లో ఆ పిల్లలు ఇక్కడ నానమ్మ దగ్గరనో, అమ్మమ్మ దగ్గరనో చదువుకునే ఆస్కారం ఉంటుంది.

కాబట్టి, అటువంటి పిల్లలను గనుక గుర్తించి ఇంతమంది ఉన్నారని చెబితే గనుక తప్పకుండా అటువంటి పిల్లలకి అన్నం పెట్టే జిమ్మేదారి మాదే అని మనవి చేస్తున్నాను. అంతే కాకుండా ఎస్సీ/ఎస్టీ/బిసి సంక్షేమ హాస్టళ్లలో ఉండేటువంటి కొంతమంది పిల్లలు ఎండాకాలంలో కూడా హాస్టళ్లలో ఉండాలనుకుంటున్నట్లు కొన్ని దరఖాస్తులు వచ్చాయి. అలాంటి పిల్లల గురించి సంక్షేమ హాస్టళ్లు నడపడానికి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు అంగీకరించారు.

అధ్యక్షా, అక్కడక్కడా దొడ్డు బియ్యాన్నే సన్నగా మార్చి సరఫరా చేస్తున్నట్లుగా మామీద కొన్ని ఆరోపణలున్నాయి. కానీ, మా ప్రభుత్వం కొత్తగా ఏర్పడినప్పుడు బిపిటి పాత బియ్యానికి జీఓ ఇవ్వమని చెప్పాను. కానీ, అందులో బిపిటీ పాత బియ్యమే కాకుండా ఇంకొక ఎడెనిమిది రకాలతో సెల్లూరు సన్నాలు అనే రకాన్ని కూడా చేర్చడం జరిగింది. అవి చూడడానికి సన్నగానే ఉంటాయి గానీ, వండితే బువ్వ కొద్దిగా దొడ్డుగా అవుతుంది. అలాంటివి ఎక్కడైనా అధికారుల దృష్టికి వస్తే రీప్లేస్ చేయమని చెప్పాము. ఇదంతా మాకు కూడా కొత్త, కొత్తగానే కాబట్టి ఇప్పుడిప్పుడే అనుభవం వస్తుంది. రాబోయే కాలంలో బిపిటి మొదటి రకం బియ్యం మాత్రమే ఇవ్వబోతున్నామని మనవి చేస్తున్నాను. ఆ బ్యాగులమీద ఎవరు సరఫరా చేశారు, ఎక్కడినుండి వచ్చాయనే అడ్రస్ ఉంటుంది. కాబట్టి, ఎక్కడైనా మీకు దొడ్డుబియ్యం వచ్చాయనే దృష్టికి వస్తే, ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్సీలు అక్కడికి వెళ్లి వాటిని సరిచేయాలని కోరుతున్నాను.

చివరిగా అధ్యక్షా, సాధారణంగా నేను ఎవరినీ గాయపరచను. ఇంతకుముందు నేను మాట్లాడిన దాంట్లో పొరపాటుగా ఏదైనా దొర్లితే వాటిని రికార్డులోంచి తొలగించాలని కోరుతున్నాను. కావాలని ఎవరినీ కించపరచాలని లేదు. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకరన్న అహంకారం అనే ఒక మాట మాట్లాడినాడు. ఆ అహంకారమనే మాట దరిలోకి చేరుకోవద్దని కోరుకుంటున్నాను. జీవితాంతం అహంకారమనేది రావద్దని కోరుకుంటున్నాను.

## రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహం

ప్రశ్న నెం. 1332(38)

సర్వశ్రీ సంకూరి రాజు, కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి. లు:- గౌరవనీయులైన ఆబ్కారీ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించాలని, పెంపొందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, కార్యాచరణ ప్రణాళిక వివరాలు ఏమిటి ;

ఇ) ఒలంపిక్స్, అంతర్జాతీయ, జాతీయ స్థాయి టోర్నమెంట్లలో పతకాలు గెలిచిన క్రీడాకారులకు, కోచ్‌లకు నగదు ప్రోత్సహకాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ;

ఈ) అయితే, వాటి వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఆబ్కారీ, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి (శ్రీ టి.పద్మారావు):- అ) అవునండీ.

ఆ) తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించింది. ఆ వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

- క్రీడలతో పాటు విద్యను ప్రోత్సహించడానికి 40 మంది బాలురు, 40 మంది బాలికలతో ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేయడం.

- పౌష్టికాహారాన్ని సమకూర్చడానికి ఇన్‌మేట్ ఒక్కరికి రూ.80/-ల నుండి రూ.150/-ల వరకు డైట్ చార్జీలను పెంచడమయింది.

- దశలవారీగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక క్రీడా స్టేడియాన్ని నిర్మించడం కోసం ప్రభుత్వం ఒక విధాన నిర్ణయాన్ని తీసుకుంది.

ఇ) అవునండీ. 4-1-2016 తేదీ గల వైఎటి&సి(ఎస్) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.1 ద్వారా ప్రభుత్వం పతకాలు గెలిచిన వారికి నగదు ప్రోత్సహకాలను పెంచింది.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, పోరాడి తెచ్చుకున్నటువంటి రాష్ట్రం మనది. మన రాష్ట్రం ఈ రంగం, ఆ రంగం అనేది కాకుండా అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఎదగాలని కోరుకుంటున్నాను. దానికి పెద్దలందరూ కూడా చాలా ప్రయత్నం చేస్తున్నారు. అయితే, క్రీడల్లో కూడా మొట్టమొదటి రాష్ట్రంగా ఉండాలని మేము కోరుకుంటున్నాము.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా) : అధ్యక్షా, మంత్రివర్యులు వెళ్లిపోతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు జరుగుతూనే ఉంటాయి. వాటిని అందరూ కూడా స్పోర్టివ్‌గా తీసుకోవాలని కోరుతున్నాను. సందర్భం వచ్చినప్పుడు ప్రతిపక్షాల వారు మాట్లాడవచ్చు, సందర్భం వచ్చినప్పుడు ప్రభుత్వం వారు మాట్లాడవచ్చు. కానీ, అయిపోయిన దానిని తిరిగి తోడుకోవడం అనేది మర్యాదకరం కాదు. ప్రశ్నను మధ్యలో ఆపడం సంప్రదాయం కాదు. అయినప్పటికీ మంత్రిగారు వెళుతున్నారని అంటున్నారని మీకు అవకాశం ఇస్తున్నాను. మీరు మాట్లాడండి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చాలా సౌమ్యుడు, వారిమీద వ్యక్తిగతంగా మాకు ఏమీ లేదు. వ్యక్తిగతంగా అహంకారం అనేది కాదు. అధికారం, అహంకారం అని సహజంగా ఏదైనా ఫ్లోలో వచ్చి ఉంటే, నావైపున కూడా నేను చెబుతున్నాను. కానీ, మీరు మొఖాలు అన్న మాట. ఇంత పెద్ద తెలంగాణ తెచ్చుకొని, ఏదైనా అధికారం ప్రజలు ఇచ్చేదే. చరిత్రలో, కాలగర్భంలో కలిసి పోతారనే మాటలు కొద్దిగా బాధ కలిగించాయి. అందరికీ ఉంది వ్యక్తిత్వం. కానీ ప్రత్యేకంగా గౌరవ మంత్రివర్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు కొద్దిగా కిందనుండి కొట్టుకొచ్చిన వ్యక్తి. బ్యాక్‌వర్డ్ క్లాస్ అయినప్పటికీ బ్రహ్మాండమైనటువంటి వ్యక్తి. అందరం వెనుకబడినటువంటి తరగతుల నుండి వచ్చిన వ్యక్తులమే. మేమేమి ఆకాశం నుండి ఊడి పడలేదు. కానీ, అందరం సభా హుందాతనాన్ని మెయింటెన్ చేయాలి. కాబట్టి, దయచేసి అలాంటి పదాలు భవిష్యత్తులో రాకూడదనేది చెబుతున్నాను. ప్రతిపక్షాలుగా మేము సంతృప్తి చెందకపోతే బయటకు పోతాం, మళ్లీ తరువాత ప్రశ్నకు వస్తాం. అది సంప్రదాయం. మా లీడర్ కూడా అదే నిర్ణయాన్ని తీసుకున్నారు. అలాంటివి గతంలో కూడా అనేక సంఘటనలు ఉన్నాయి. ఆ రకంగా అర్థం చేసుకోవాలి. కానీ, మేమేదో నేరాలు, ఘోరాలు చేశామన్నట్లుగా తీసుకోకుండా ఈ సభ సంప్రదాయంగా ఉండాలని భావిస్తారని కోరుకుంటున్నాను.

**11.40 ఉ.** అధ్యక్షా, ఎప్పుడూ కూడా ప్రతిపక్షం వారికి ఎక్కువగా మాట్లాడే అవకాశం ఇస్తే, మంచి సూచనలు వస్తాయి. మేము ఏమి మాట్లాడకూడదు, బాయ్‌కాట్ చేస్తే తప్పు అనకుండా ఉంటే మంచిదని మా అభిప్రాయం.

శ్రీ కర్నె ప్రభాకర్ : అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని నెంబర్ వన్‌గా చేయాలనే ఆలోచన చేస్తున్నటువంటి రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇవాళ క్రీడా రంగం చాలా దారుణంగా ఉన్నది. గతంలో గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పాఠశాలలో, కళాశాలలో, విశ్వ విద్యాలయాలలో క్రీడలను పట్టించుకున్న వారు లేరు. ఈ రోజు క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసుకోవలసిన అవసరముంది. ఎందుకంటే మేము గ్రామీణ ప్రాంతాలకు వెళ్లినప్పుడు పాఠశాలలను సందర్శించడం జరుగుతుంది. గత ప్రభుత్వాలు 58 సంవత్సరాల నుండి పాఠశాలలను ఎలా పట్టించుకున్నారో తెలియదు గానీ, అవి ఈ రోజు అస్తవ్యస్తంగా ఉన్నాయి. కాబట్టి తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేసి, రాష్ట్రంలో ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నది. అలాగే అక్కడ ఉన్నటువంటి క్రీడా స్థలాలను కూడా అభివృద్ధి చేసుకోవలసిన అవసరముంది. చాలా సందర్భాలలో వ్యక్తిగతంగా మేము మంత్రిగారితో మాట్లాడుతూ ఉంటాం కాబట్టి మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

క్రీడా అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? రెండవది ఏమిటంటే, అంతర్జాతీయ క్రీడలు, ఒలంపిక్ క్రీడలలో పతకాలు వచ్చిన వారికి మంచి పారితోషకమిచ్చి ఉత్సాహపరిచినట్లయితే, క్రీడలలో నెంబర్‌వన్ స్థానం ఉండేటటువంటి అవకాశముంటుంది. కాబట్టి ఆ

విధంగా చేయాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రామచంద్రరావు : అధ్యక్షా, "స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ" దాంట్లో వివిధ రకాల ఆటలకు సంబంధించి అనేకమంది కోచ్‌లు ఉన్నారు. వీరు ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తూ, చాలా తక్కువ జీతం తీసుకుంటున్నారు. దీని గురించి అనేకసార్లు ప్రభుత్వానికి లేఖలు వ్రాయడం జరిగింది. (జి.ఓ.యం.యస్) నెం.14లో ఔట్‌సోర్సింగ్ వాళ్లకు జీతాలు ఎంతైతే ఇస్తున్నారో, అలాగే క్రీడారంగంలో ఎవరినైతే కోచ్‌లుగా ఔట్‌సోర్సింగ్‌లో తీసుకున్నామో, వాళ్లకు ఆ జీతాలు ఇస్తే బాగుంటుంది. ఎందుకంటే ఇవాళ కోచ్ వల్లనే క్రీడా రంగం అభివృద్ధి చెందేటటువంటి అవకాశముంటుంది. కాబట్టి, వారికి ప్రోత్సాహం కలిగించే విధంగా, ఔట్‌సోర్సింగ్ కోచెస్ జీతాలు పెంచవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, క్రీడల అభివృద్ధి గురించే, క్రీడా శాఖ ఉన్నటువంటి మాట వాస్తవం. 15 సంవత్సరాల వయసులోపు ఉన్నటువంటి బాలబాలికలందరు పాఠశాలలో ఉంటారు. పాఠశాలలో నిర్వహించేటటువంటి క్రీడలేమో పాఠశాల విద్య నిర్వహిస్తుంది. నిధులు మాత్రం క్రీడ శాఖలో ఉంటాయి. పాఠశాలకు సంబంధించిన ఒక్క పైసా కూడా ఉండదు. కాబట్టి, మేము మంత్రిగారిని కోరేదేమిటంటే, క్రీడా శాఖ తరఫున పాఠశాల విద్యకు కూడా ఆటలపోటీలు నిర్వహించేటట్లుగా, అలాగే క్రీడా మైదానాలను కూడా వినియోగించే విధంగా చర్యలు ఏమైనా తీసుకుంటున్నారా?

శ్రీ పూల రవీందర్ : అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. ఎందుకంటే మనం 40-50 యేళ్ల తరువాత ఆరోగ్యం కొరకు ఆలోచన చేస్తున్నాం. అంతర్జాతీయ స్థాయిలో క్రీడలు జరిగినప్పుడు, వాటి గురించి మనం పత్రికలలో చదివేటప్పుడు పైనుండి వరుసలో కాకుండా క్రింది నుండి వరుసలో మనదేశం పేరు చూసుకోవలసిన పరిస్థితి వచ్చింది. కాబట్టి దీంట్లో ప్రాథమిక విద్య నుండే వ్యాయామ విద్యను, యోగా విద్యను కూడా ఒక సబ్జెక్టులాగా ప్రతి క్లాస్‌లో ప్రవేశపెట్టి ఒక పీరియడ్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. దయచేసి మీ ద్వారా ప్రభుత్వానికి, క్రీడా శాఖ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మనం 3 సంవత్సరాల వయసు గల పిల్లలను ఎల్‌కెజిలో చేర్పించినట్లు, చైనా, జపాన్ వంటి దేశాలలో స్పోర్ట్స్ స్కూల్‌లో చేర్పిస్తున్నారు. అక్కడ మంచి ఫలితాలు రావడానికి, ఇక్కడ రాకపోవడానికి కారణం వ్యాయామ విద్యను ప్రవేశ పెట్టక పోవడం.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి : అధ్యక్షా, మనం 21 నెలల్లో క్రీడల విషయంలో ఏమైనా అభివృద్ధి సాధించామా, అంటే మాకైతే ఏమి కనిపించడం లేదు. ముఖ్యంగా ప్రాథమిక సదుపాయాలున్నా కూడా పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలలో అభివృద్ధి జరుగుతున్న సందర్భాలు మాకేమి కనబడటం లేదు. కాబట్టి ఆటల విషయంలో మన రాష్ట్రం ఏమైనా అభివృద్ధి చెందుతున్నట్లయితే తెలియజేయాలి. అలాగే, ప్రస్తుతం హైదరాబాద్ వంటి నగరంలో ఎన్నో ప్రాథమిక సదుపాయాలు ఉన్నా కూడా మొత్తం నిర్వీర్యమైపోతుంది. ఎవరూ కూడా దీనిని ఉపయోగించుకునే పరిస్థితిలో లేదు. కాబట్టి ఈ క్రీడా రంగానికి నిధులు కేటాయించి, వాటిని అభివృద్ధి చేసుకుంటే బాగుంటుంది.

అలాగే రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలలో కొంతమంది విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి ఉంటుంది. కాబట్టి వారికోసం కోచ్‌లు గానీ, ప్రాథమిక సదుపాయాలు గానీ ఇచ్చి ఒక ఖచ్చితమైన స్పోర్ట్స్ పాలసీ కొరకు మీరేమైనా ప్రయత్నం చేస్తున్నారా? అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అలి షబ్బీర్ : అధ్యక్షా, ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక స్టేడియం నిర్మిస్తామని చెప్పారు. ఈ 21 మాసాలలో ఎన్ని స్టేడియంలకు ప్రపోజల్స్ ఇచ్చి మంజూరు చేశారు? ఈ సంవత్సరం ఎన్ని స్టేడియంలు మంజూరు చేయబోతున్నారు? ఇంతకు ముందు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు చెప్పినట్లు, 21 మాసాలలో క్రీడా కార్యక్రమాలు ఎక్కడా కూడా కనిపించలేదు. కాబట్టి ఉన్న స్టేడియంలను ఒక పాలసీతోటి బాగుచేసుకుంటూ పోతే మంచిదని నా అభిప్రాయం.

శ్రీ టి. పద్మారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, కర్నె ప్రభాకర్, మహమ్మద్ అలీ షబ్బీర్, ఫారూక్ హుసేన్, పూల రవీందర్, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎన్. రామచంద్ర రావు గార్లు అందరి ప్రశ్నలకు సమాధానం చెబుతాను. ఒలంపిక్, కామన్‌వెల్త్, ఏషియన్ ఛాంపియన్ షిప్ వంటి అంతర్జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఇచ్చే నగదు బహుమతుల యొక్క పాలసీ విధానాన్ని మారుస్తూ జి.ఓ.యం.యస్ నెం.1 తేదీ 04.01.2016 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్రీడల నగదు ప్రోత్సాహకాలు గణనీయంగా పెంచడం జరిగింది. గతంలో ఒలంపిక్స్ క్రీడలలో గోల్డ్ మెడల్ సాధిస్తే రూ.25.00లక్షలు ప్రభుత్వం ఇచ్చేది. ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారు దానిని రూ.2.00కోట్లకు పెంచడం జరిగింది.

అలాగే సిల్వర్ మెడల్‌కు రూ.16.00లక్షలు ఉండేది. దానిని రూ.1.00కోట్లకు పెంచడం జరిగింది. బ్రాంజ్ (Bronze) మెడల్‌కు రూ.10.00లక్షలు ఉండేది. దానిని రూ.50.00లక్షలకు పెంచడం జరిగింది. అలాగే పారా ఒలంపిక్స్ క్రీడలని కొన్ని ఉంటాయి. దానికి సంబంధించి గోల్డ్ మెడల్‌కు రూ.5.00లక్షలు, సిల్వర్ మెడల్‌కు రూ.3.00లక్షలు, బ్రాంజ్‌మెడల్‌కు రూ.2.00లక్షలు. అంతకు ముందు ఇవన్నీ లేకుండా ఉండేవి. కానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఈ పాలసీతో కొత్త క్రీడా విధానాన్ని అమలు పరచడం జరుగుతోంది.

గతంలో స్పెషల్ ఒలంపిక్స్ క్రింద నగదు ప్రోత్సాహకాలు ఏమీ ఇస్తుండేది కాదు. కానీ, ఇప్పుడు గోల్డ్ మెడల్‌కు రూ.3.00లక్షలు, సిల్వర్ మెడల్‌కు రూ.2.00లక్షలు, బ్రాంజ్ మెడల్‌కు రూ.1.00లక్షలు ఇవ్వడం జరుగుతోంది. అలాగే Work Championship in Olympic Disciplineలో గతంలో గోల్డ్ మెడల్ సాధించిన వారికి రూ.16.00లక్షలు ఉండేది. దానిని ఇప్పుడు రూ.50.00లక్షలకు పెంచడం జరిగింది. సిల్వర్ మెడల్ సాధించిన వారికి రూ.7.50లక్షలు ఉండేది, దానిని ఇప్పుడు రూ.30.00లక్షలకు పెంచడం జరిగింది. అలాగే బ్రాంజ్ మెడల్ సాధించిన వారికి రూ.5.00లక్షలు ఉండేది, దానిని ఇప్పుడు రూ.20.00లక్షలు చేయడం జరిగింది. అదేవిధంగా ఏషియన్ క్రీడలలో గోల్డ్ మెడల్ సాధించిన వారికి గతంలో రూ.10.00లక్షలు ఉండేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారి చొరవతో దానిని రూ.30.00లక్షలు చేయడం జరిగింది. అలాగే సిల్వర్ మెడల్ రూ.7.50లక్షలు ఉండేది. దానిని రూ.20.00లక్షలు చేయడం జరిగింది. బ్రాంజ్ మెడల్ సాధించిన వారికి రూ.5.00లక్షలు ఉండేది. దానిని ఇప్పుడు రూ.10.00లక్షలు చేయడం జరిగింది.

అలాగే కామన్ వెల్త్ క్రీడలలో గోల్డ్ మెడల్ సాధించిన వారికి రూ.10.00లక్షలు ఉండేది. దానిని రూ.25.00లక్షలకు పెంచడం జరిగింది. సిల్వర్ మెడల్ రూ.7.50లక్షలు ఉండేది. ఇప్పుడు రూ.15.00లక్షలకు పెంచడం జరిగింది. బ్రాంజ్ మెడల్ సాధించిన వారికి రూ.5.00లక్షలు ఉండేది. ఇప్పుడు రూ.10.00లక్షలకు పెంచడం జరిగింది. అలాగే జాతీయ క్రీడలలో గోల్డ్ మెడల్ సాధించిన వారికి గతంలో రూ.3.00లక్షలు ఉండేది. ఇప్పుడు రూ.5.00లక్షలకు పెంచడం జరిగింది. సిల్వర్ మెడల్ సాధించిన వారికి రూ.2.00 లక్షలు ఉండేది. ఇప్పుడు రూ.3.00లక్షలకు పెంచడం జరిగింది. బ్రాంజ్ మెడల్ సాధించిన వారికి రూ.1.00లక్షలు ఉండేది. ప్రస్తుతం రూ.2.00లక్షలకు పెంచడం జరిగింది.

అలాగే శాట్స్ (SATS) క్రీడలలో గోల్డ్‌మెడల్ సాధించిన వారికి రూ.3.00లక్షలు, సిల్వర్ మెడల్ సాధించిన వారికి రూ.2.00లక్షలు, బ్రాంజ్ మెడల్ సాధించిన వారికి రూ.1.00లక్షలు ఇవ్వడం జరుగుతోంది. అదేవిధంగా చెస్ టైటిల్స్‌లో ఇంటర్నేషనల్ గ్రాండ్ మాస్టర్స్‌కు రూ.3.00లక్షలు, ఇంటర్నేషనల్ మాస్టర్స్ (ఐయం) వారికి రూ.1.00లక్షలు అలాగే ఇంటర్నేషనల్ ఉమెన్ మాస్టర్ (ఐడబ్ల్యు) వారికి రూ.1.00లక్షలు ఇవ్వడం జరుగుతోంది. అలాగే కొన్ని ప్రైవేటు అసోసియేషన్స్ ఉంటాయి. స్పోర్ట్స్ ఈవెంట్స్ నడిపిస్తూ

ఉంటారు. అటువంటివారికికేటగిరీ ఎ, బి, సి అని 3 సెక్షన్లుగా విభజించడం జరుగుతుంది. అందులో కేటగిరీ వారిగా ఎ-సెక్షన్‌వారికి రూ.20లక్షలు, బి-సెక్షన్‌వారికి రూ.10లక్షలు, సి మరియు డి - సెక్షన్స్ వారికి రూ.10లక్షలు ఇవ్వడం జరుగుతుంది.

తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో దశల వారిగా స్పోర్ట్స్ స్టేడియంను నిర్వహించుటకు, ఒక పాలసీని రూపొందిస్తూ జి.ఓ.యం.యస్. నెం.82 తేదీ:18.10.2012 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 118 నియోజకవర్గాల్లో ప్రస్తుతానికి 89 శాసనసభ నియోజకవర్గాల్లో స్టేడియంలు నిర్మాణంలో ఉన్నాయి. 50-70శాతం వరకు కొన్ని inauguration చేయడం కూడా జరుగుతోంది. 30 శాసన సభ నియోజకవర్గాలలోని వారు ఇంకా స్టేడియంల నిర్మాణం కొరకు దరఖాస్తులు పెట్టుకోలేదు. వారు దరఖాస్తులు పెట్టుకుంటే తొందరగా ఈ సంవత్సరంలోనే మిగతా 30 శాసనసభ నియోజకవర్గాలను కలుపుకొని స్టేడియంలను శాంక్షన్ చేయడం జరుగుతుంది. తొందరలోనే దాని కొరకు నిధులు కూడా విడుదల చేయడం జరుగుతుంది.

గతంలో ఒక స్టేడియం నిర్మాణానికి రూ.2.10కోట్లు ఉండేది. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇంకో రూ.55లక్షలు పెంచి, మొత్తంగా రూ.2.65కోట్లు ఒక స్టేడియంకు కేటాయించడం జరుగుతుంది. తదుపరి 30 శాసనసభ నియోజకవర్గాల్లో కూడా వారు కలెక్టర్‌గారితో రెండు నెలల్లో ల్యాండ్ అప్రూవల్ తీసుకొని ఇస్తే, ఇమ్మీడియేట్‌గా నెల లోపులో 30 స్టేడియంలను కేటాయించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మన రాష్ట్రాన్ని ఒక క్రీడ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారితో చాలా సందర్భాలలో మాట్లాడడం జరిగింది. అందుకు వారు, దానికోసం ఎన్ని కోట్లు అయిన పరవాలేదు నిధులు కేటాయించుకుందాం, నూతన పాలసీతో కొత్త క్రీడా విధానాన్ని ఆమోదించమని చెప్పడమే కాదు, ఉత్తర్వు ఇవ్వడం కూడా జరిగింది.

ఈ మధ్య కాలంలో జరిగిన అన్ని జాతీయ క్రీడల పోటీలలో తెలంగాణ రాష్ట్రం పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కంటే ఎక్కువ పతకాలు సాధించింది. కేరళలోని త్రివేండ్రంలో నేను జాతీయ క్రీడల పోటీలకు వెళ్లినప్పుడు మన వాళ్లు 140 మంది పాల్గొంటే, 12 బంగారు పతకాలను సాధించి తీసుకురావడం జరిగింది. అలాగే క్రీడాకారులను తీర్చిదిద్దే కోచ్ ఎవరైతే ఉంటారో, వారికి గతంలో రూ.8,000/- నుండి రూ.12,000/- వరకు జీతభత్యాలు ఉండేది. కానీ, వాటిని ఇప్పుడు రెట్టింపు చేయాలని ఇటీవల నేను ముఖ్యమంత్రిగారితో మాట్లాడడం జరిగింది. దాని విషయమై ముఖ్య కార్యదర్శి వద్ద ఫైల్ ఉంది. అది రాగానే ఖచ్చితంగా వారి జీతభత్యాలు రెట్టింపు చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

అలాగే షూటింగ్ బ్రాండ్ అంబాసిడర్ గగన్ నారంగ్ ఒలంపిక్ గోల్డ్‌మెడలిస్ట్ గారి మార్గదర్శకంలో ప్రతిభావంతులైన షూటర్‌లను టాలెంట్ హంట్ ద్వారా ఎంపికచేసి, వారికి శిక్షణ ఇచ్చి, జాతీయ, అంతర్జాతీయ స్థాయికివారిని తీర్చిదిద్దడానికి గచ్చిబౌలినందు శాట్స్ ఆధ్వర్యంలో (Sports Authority of Telangana State) షూటింగ్ అకాడమీని మంజూరు చేస్తూ, జి.ఒ.యం.యస్ నెం.346 తేదీ : 25.05.2015 ద్వారా ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో షూటింగ్ సదుపాయాల స్థాపనకు రూ.2.25కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. అలాగే ప్రతి సంవత్సరం దాని ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం రూ.70లక్షలు మంజూరు చేస్తున్నది.

క్రీడల విషయంలో గతంలో ఏమి జరిగిందో మాకు తెలియదు గానీ, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాము. ఇంతకు ముందు పూల రవీందర్ గారు పాఠశాలల్లో, కళాశాలల్లో వ్యాయామ విద్య, యోగ విద్యను ప్రవేశపెట్టాలని అన్నారు. నాకు తెలిసి పాఠశాలల్లో, కళాశాలల్లో పిఇటి పీరియడ్ అనేది ఒకటి ఉంటుంది. దీని గురించి విద్యాశాఖ మంత్రిగారితో మాట్లాడి ఖచ్చితంగా అమలుపరిచి, శాంక్షన్ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను.

ప్రశ్న నెం. 987 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైనది.

**సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ఆన్‌లైన్ చెకింగ్ విధానం**

12.00 మ. ప్రశ్న నెం. 1336(40)

శ్రీ కొంపల్లి యాదవరెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) పన్ను ఎగవేతని నియంత్రించడానికి సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద సి.సి. కెమేరాలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్ చెకింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా ;

బి) అయితే, ఆ వివరాలు ఏమిటి;

సి) ఎప్పటిలోగా ప్రాజెక్టులను చేపట్టడమవుతుంది?

వాణిజ్య పన్నుల శాఖా మంత్రి (శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్):- ఎ) అవునండీ.

బి) సి.సి. కెమేరాలు, ఆన్‌లైన్ చెకింగ్ వ్యవస్థతో పాటు ఆధునిక నిఘా సాంకేతికత కోసం రూ.3.2 కోట్ల మొత్తాన్ని సమకూర్చడమయింది.

సి) 2016, ఏప్రిల్‌నాటికి ప్రాజెక్టును చేపట్టడమవుతుంది.

శ్రీ. కె. యాదవ రెడ్డి: అధ్యక్షా, మనకు కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇంత తక్కువ ఆదాయం రావడానికి కారణాలు ఏమిటో మంత్రిగారు సెలవివ్వాలి. అలాగే చెక్‌పోస్టుల దగ్గర ఏర్పాటు చేసిన కంప్యూటర్ సిస్టమ్స్ చాలా పాతకాలం నాటివి. నిధుల కొరత వల్ల అవి పెట్టారో తెలియదు. మనకంటే చాలా బాగా చెక్‌పోస్టులను నిర్వహిస్తున్న రాష్ట్రాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా, గుజరాత్, రాజస్థాన్‌లలో బాగా చేస్తున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో ఇప్పుడిప్పుడే మొదలు పెట్టారు. అటువంటి మంచి క్వాలిటీ సిస్టమ్స్ మన దగ్గర కూడా పెట్టినట్లయితే, టాక్సుల ద్వారా వచ్చే ఆదాయంలో గణనీయమైన పెరుగుదల ఉంటుంది. నా వద్ద కొన్ని పేపర్లు ఉన్నాయి. వాటిని మీ ద్వారా మంత్రిగారికి అందచేస్తున్నాను.

(కొన్ని పత్రాలను గౌరవ ఛైర్మన్‌గారికి పంపడం జరిగింది)

మంత్రిగారు ఈ సమాచారం ఆధారంగా సంబంధిత అధికారులతో చర్చించి, తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను.

శ్రీ తలసాని శ్రీనివాస యాదవ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు యాదవరెడ్డిగారు చెప్పినట్లు చెక్‌పోస్టుల దగ్గర టాక్స్ వసూలు చేసే విధానం ఎక్కడా లేదు. గతంలో మనకు ఏడు చెక్‌పోస్టులు ఉండేవి. కొత్త రాష్ట్రం ఏర్పడిన తరువాత మరొక ఏడు చెక్‌పోస్టులు పెట్టడం జరిగింది. మొత్తం పద్నాలుగు చెక్‌పోస్టులు ఉన్నాయి. వీటిని పటిష్టంగా నిర్వహించే ఉద్దేశ్యంతో మా డిపార్టుమెంట్ అధికారులు అందరూ కలిసి గత సంవత్సరంన్నర నుండి నూతన ఒరవడిలో వెళుతున్నటువంటి విషయాన్ని నేను సభ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. వీలైనంత వరకు ఈ రాష్ట్రంలో జరిగే అవినీతిని, జీరో వ్యాపారాన్ని అరికట్టాలని ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రయత్నం చేయడం జరుగుతుంది.

అయితే యాదవరెడ్డిగారు చెప్పినట్లు టెక్నాలజీలో ఎన్నో మార్పులు వస్తున్నాయి. అందుకొరకే నేను, ఆర్థిక మంత్రిగారు, మా ప్రిన్సిపల్ సెక్రటరీగారు, కమీషనర్‌గారు, తదితర అధికారులతో మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలలో పర్యటించి, అక్కడ చెక్‌పోస్టుల్లోని టెక్నాలజీని పరిశీలించడం జరిగింది. ఆ పద్ధతిని ఈ సంవత్సరం నుండి మన దగ్గర అమలుచేయడానికి ఈ బడ్జెట్‌లో రూ.10.70 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇంకా అవసరమైతే అదనంగా ఇవ్వడానికి ఆర్థిక శాఖ సిద్దంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో రెండు ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో పనిచేస్తున్నాయి. అదనంగా మరికొన్ని ఏర్పాటుచేయడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారు ఒక కమిటీని వేయడం జరిగింది. పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేసి, బంగారు తెలంగాణ నిర్మాణంలో మా డిపార్టుమెంటు భాగస్వామ్యం, వ్యాపారస్తుల భాగస్వామ్యం ఉండాలనే ఉద్దేశ్యంతోనే పనిచేస్తున్నాము. మేము

వ్యాపారస్తులకు ఒకటే చెబుతున్నాము. మంచిగా వ్యాపారం చేసుకోండి. చెల్లించవలసిన పన్నులు సక్రమంగా కట్టండి. ఆ నినాదంతో మేము ముందుకు వెళుతున్నాము. గతంలో సిబ్బంది చాలినంత లేకపోవడం వలన, చెక్‌పోస్టుల దగ్గర సరైన నియంత్రణ లోపించింది. ఇతర రాష్ట్రాలనుండి అక్రమ రవాణా యదేచ్ఛగా సాగింది. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ పెరిగింది. మేము పూర్తి స్థాయిలో, అధునాతనమైన విధానాలను అనుసరిస్తూ పనిచేస్తున్నామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్: టీ విరామం కొరకు సభను పది నిముషాలు వాయిదా వేయడమయినది.

(Then the House is adjourned for Tea break for 10 minutes at 12.05 P.M.)

12.20 మ. (టీ విరామం అనంతరం సభ మ.12.30 లకు పునః ప్రారంభమైంది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## 2. బడ్జెట్ పై చర్చ

మిస్టర్ ఛైర్మన్: బడ్జెట్‌పై రెండవ రోజు సాధారణ చర్చను కొనసాగించాలని శ్రీపాతూరి సుధాకర్‌రెడ్డిని కోరుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి : ఈటల రాజేందర్ గారి తరఫున కడియం శ్రీహరిగారు సభలో బడ్జెట్ ప్రసంగపాఠాన్ని వినిపించడం జరిగింది. మన అభివృద్ధి పథకాలు ఎక్కడెక్కడ అమలుచేస్తున్నారు, వాటికి ఎంతెంత కేటాయిస్తున్నారు అనే వాటి గురించి చెబుతుంటే ఇది నిజంగా జరుగుతుందా అని ఆశ్చర్యానికి గురి అయ్యాను. తెలంగాణ వచ్చిన తరువాత మన నీళ్లు మనకు ఉంటాయి, మన నిధులు మనకు ఉంటాయి, మన నియామకాలు మనకు ఉంటాయని పోరాటం చేస్తూ వచ్చాము. కె.చంద్రశేఖర్‌రావు గారు 15 సంవత్సరాల పోరాటం తరువాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాలు తిరిగి మనకు ఉన్న వనరులు ఏమిటి, వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, ప్రజల అవసరాలు ఏమిటి, అనేటువంటి అనేక అంశాలను సేకరించి వాటికి అనుగుణంగా, రాష్ట్ర వనరులను సద్వినియోగపరచుకోవడానికి, ఈ బడ్జెట్‌ను రూపకల్పన చేయడం జరిగింది.

ఇది మన రాష్ట్ర ప్రభుత్వానికే దిక్సూచి వంటిది. మొన్న గవర్నర్ గారి ప్రసంగంలో గవర్నర్‌గారు ఎంతో మెచ్చుకున్నారు. రాష్ట్రానికి గవర్నర్‌గా ఉండటం అంటే తెలంగాణ రాష్ట్రానికే గవర్నర్‌గా ఉండాలని అన్నారు. వారు చాలా సంతోషపడ్డారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత ప్రతిపక్షాలు కూడా విమర్శించాలంటే కూడా విమర్శలకు తావు లేకుండా ఉన్నది ఈ బడ్జెట్. మన బడ్జెట్‌లో మూడు ప్రధానమైన రంగాలు ఉన్నాయి. వాటిలో మొదటిది సాగునీరు. దీనికి అత్యధికమైన బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. 2018వ సంవత్సరానికల్లా నల్లా ద్వారా నీరు ఇవ్వకపోతే నేను ఓట్లు అడగను అని చెప్పిన వ్యక్తి మన కె.చంద్రశేఖర్‌రావు గారు. ప్రపంచంలో ఎవరూ ఇంతవరకూ ఈ మాట అనలేదు. స్థిరత్వం, నిబద్ధత ఉన్న ప్రభుత్వం మన ప్రభుత్వం. దేశంలో ఉన్న అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, అంతర్జాతీయంగా కూడా మన ప్రభుత్వ నిర్మాణం గురించి ప్రశంసించారు. మన కరీంనగర్ బిడ్డ శ్రీ ఈటల రాజేందర్ గారు వివరంగా బడ్జెట్‌ను రూపొందించారు. ఈరోజు బడ్జెట్ ఇస్తుంటే మన ఇంటి రాబడి ఎంత, ఖర్చు ఎంత? అనే అంచనాలు వేసుకుంటాం. ఏ బడ్జెట్ అయినా అంచనాలు మాత్రమే ఉంటాయి.

గతంలో మూడవ బడ్జెట్ అని చెప్పినప్పటికీ మొదటిది ఓటాన్ అకౌంట్ కావడమే, జూన్ లో వచ్చాం, జూన్‌లోనే ప్రవేశపెట్టాం. కాబట్టి అది సరియైనది కాదు, రెండవ బడ్జెట్‌లో ఖచ్చితమైన జమా, ఖర్చులు రాలేదు, ఇప్పుడు ఖచ్చితమైన అంచనాలతో రూపొందించడం జరిగింది. దీనిలో మన రాష్ట్ర ప్రతిబింబం కనపడుతుంది. ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ సరియైన దృక్పథంతో ఉన్నట్టుగా మనకు కనపడుతుంది. మన ఆర్థిక పరిస్థితి గురించి ఆలోచిస్తే, సాధారణ వ్యక్తి కూడా నన్ను అడుగుతున్నాడు. ఏమిటీ, రూ.1.30లక్షల కోట్ల బడ్జెట్ అని అడిగితే నేను చాలా ఆశ్చర్యపోయాను.

12.40 మ. ఈరోజు మారాజన్న ప్రవేశపెట్టిన బడ్జెటును సాధారణ వ్యక్తులు కూడా అర్థం చేసుకొని, దాని మీద చర్చించే అవకాశం వస్తోంది. తెలంగాణ రాష్ట్రం వస్తే ఏమొస్తుందంటే ఇదిగో ఇది వస్తుంది. తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం ఎక్కడి నుంచి ఎలా వస్తోంది, దాని మీద సుదీర్ఘంగా చర్చించుకునే అవకాశం వస్తోంది. మొన్ననే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెటును చూశాం. రాష్ట్రప్రభుత్వానికి సుమారు రూ.28000 కోట్లు వస్తున్నట్లుగా దాంట్లో స్పష్టంగా చెప్పారు. మన రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వం పన్నులు వసూలు చేస్తోంది. ఆ పన్నులలో మన రాష్ట్రానికి కూడా వాటా వచ్చే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తున్న పన్నులలో రాష్ట్ర వాటా ఇతోధికంగా వచ్చే అవకాశం ఉంటుంది. ఈసంవత్సరం రూ.40000 కోట్ల నుంచి రూ.50వేల కోట్ల వరకు రాష్ట్రంలో పన్నులు వసూలు ఉంటుందని కమర్షియల్ ట్యాక్స్ మినిస్టర్ శ్రీనివాస యాదవ్‌గారు చెప్పారు.

అదిగాకుండా ఇతర సంస్థల నుంచి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. మా ఊరికి పోయినప్పుడు- సుధాకరన్నా! ఇంత డబ్బు ఎక్కడి నుంచి వస్తోందంటే ఇదీ డబ్బు అని విడమరచి చెప్పే అవకాశం వచ్చింది. సుధాకరన్నా! ఇప్పుడు మన ఊరికి మంచి రోడ్డు పడుతోంది, ఇంతవరకు ఎప్పుడూ వేయలేదన్నారు, నీళ్లు ఇచ్చిన ఉదంతం లేదు. వాగు మీద చెక్‌డ్యాం కట్టమంటే కట్టిన ఉదంతాలు లేవు. ఈరోజు చెక్‌డ్యాం అవుతోంది, రోడ్డు అవుతోంది. సంక్షేమ కార్యక్రమాలన్నీ ఈరోజు సామాన్య ప్రజలకి కళ్లకు కట్టినట్లుగా కనబడుతున్నాయి. మా ఊరికే ఇంత పెద్దమొత్తంలో నిధులు వస్తే, మరి తెలంగాణ రాష్ట్రం మొత్తానికి ఎంత రావాలి? ఈవిధంగా రాబడి వస్తోంది, ఖర్చు జరుగుతోంది. అధ్యక్షా, మనం ఉద్యమం సందర్భంగా ఏమంటుంటిమి? ఇదెక్కడి అన్యాయమన్న రోజులుండేవి. మనం అనుకున్నట్లుగా ఇంత రాబడి వస్తోంది కాబట్టి మన నీళ్లు మనకు వస్తున్నాయి, మన అభివృద్ధి మనం చేసుకునే అవకాశం వస్తుందని స్పష్టంగా ఈరోజు బడ్జెటులో కనబడుతోంది.

తెలంగాణ రాష్ట్రవార్షిక ప్రణాళికను ఒకసారి గమనిద్దాం. అందరూ అబ్బురపడేలా ఉంది. ప్రణాళికా వ్యయం ప్రణాళికేతర వ్యయం కన్నా ఎక్కువ ఉంది. ఇది నభూతో నభవిష్యత్. ఇది చేసి చూపిస్తున్నాం. అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ప్లాన్ బడ్జెట్ క్రింద రూ.67,000 కోట్లకు పైగా వ్యయం చేయబోతున్నాం. ప్రణాళికేతర వ్యయాన్ని చూస్తే ఇంకా ఆశ్చర్యపోతారు. మిషన్ భగీరథ, డబుల్ బెడ్ రూము ఇళ్లు చేసి చూపించాం. ప్రజలకు నమ్మకం కలిగేలా ఇళ్లు నిర్మించి ఇచ్చాం. ఐడిహెచ్ కాలనీని గవర్నర్‌గారు విజిట్ చేసినపుడు ఏమన్నారు? అరే, మా ఐఏయస్ ఆఫీసర్స్‌కు కూడా ఇటువంటి ఇళ్లు లేవే అన్నారు. అటువంటి ఇళ్లు నిర్మాణం చేసి చూపించిన ఘనత కెసిఆర్ గారికే దక్కుతుంది.

డబ్బు ఎక్కడి నుంచి వస్తుందని ప్రతిపక్షాల వాళ్లు అడుగుతున్నారు. మా రాష్ట్రమంటే ఏమనుకుంటున్నారు? రాష్ట్రాన్ని చూస్తేనే డబ్బు ఇస్తామంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉండే వనరులను చూస్తుంటే, ఇక్కడ అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూస్తుంటే, గత 21నెలలుగా రాష్ట్రంలో ప్రభుత్వం చెప్పిన వాటిని ఆచరణలో పెట్టడం చూసి ఎందరో మహనీయులు వచ్చి ప్రశంసించడం మనం చూశాం. మిషన్ భగీరథకి లోను ఇస్తామని హడ్కో ముందుకు వచ్చిన విషయం మీకు తెలియదా? హడ్కో ద్వారా రుణం తీసుకొచ్చి దాన్ని అమలు చేస్తున్నారు. ఇతర సంస్థల నుంచి, బ్యాంకుల నుంచి, నాబార్డు ద్వారా రుణాలు తీసుకొస్తున్నారు. అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన ఒకటే. నిర్ణీత గడువులోగా చేసి చూపించాలనే తపన. ప్రజలు మాకు ఇచ్చిన గడువు ఐదు సంవత్సరాలే. ఇప్పటికే 21నెలలు పూర్తయిపోయింది. కాబట్టి దానికి అనుగుణంగా ఉరికి ఉరికి డబ్బులు తీసుకొచ్చి, ఉరికి ఉరికి పనులు చేయాలనే ఆలోచన మాది. ఎలా చేస్తారని ప్రతిపక్ష సభ్యులు అంటున్నారు. ఎలా చేస్తామో చూడండి, చూస్తే తెలుసుంది. ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. గజ్వేల్‌కి వెళ్లి చూడండి, గోదావరి జలాలు వచ్చేసాయి. ఇంటింటికీ నల్లా ద్వారా గోదావరి జలాలు ఇస్తుంటే ప్రజలు అబ్బురపడే పరిస్థితి ఏర్పడింది. చెప్పింది చేసి చూపించే సత్తా కేవలం కెసిఆర్ గారికి మాత్రమే ఉంది. అలా చేసుకుంటూ వస్తున్నారు.

బడ్జెటులో అత్యధిక నిధులు సాగునీటికి కేటాయించడం జరిగింది. ఎన్నికల సందర్భంగా ఏమి చెప్పాం? ఒక కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పాం. సగటున ఒక్కొక్క నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీరు పారిస్తామని చెప్పాం. ఇచ్చిన హామీలకు అనుగుణంగా ప్రాజెక్టుల పనులు చేస్తున్నాం. అధ్యక్షా, అటు తలాపున గోదావరి, ఇటు తలాపున కృష్ణా ఉన్నా ఒక్క చుక్క నీరు రాలేదు మాకు. రెండు నదులూ బిరాబిరా పరుగిడుతుంటే మేమంతా బీరుపోయి చూసే పరిస్థితి ఉండేది. 60 సంవత్సరాలుగా మాకు చుక్క నీరు రాలేదు. గత పాలకులందరూ గోదావరి మీద ప్రాణహిత-చేవెళ్ల ఆనకట్ట కడతామని చెప్పారు . కానీ ఒక తట్టెడు మన్ను తీయలేదు, మాకు ఒక చుక్క నీరు రాలేదు. మనం చేస్తే అలా జరగకూడదని ముఖ్యమంత్రిగారు సంకల్పించారు. మనం చేసే పని నిర్దిష్టంగా ఉండాలని, కాలపరిమితికి అనుగుణంగా ప్రాజెక్టులను పూర్తి చేసి తెలంగాణ రాష్ట్రంలో ఉండే పది జిల్లాల జనానికి నీళ్లు తాగించాలని, పొలాలకు నీరందించాలనే ప్రయత్నం చేస్తున్నాం.

అందుకే సాగునీటికి ఈ బడ్జెటులో రూ.25,000 కోట్లు కేటాయించడం ఎంతో ముదావహమైన విషయం. నిన్న షబ్బీర్ అలీగారు అంటున్నారు, సార్ మీరు రూ.25,000 కోట్లు సాగునీటికి కేటాయించడం చాలా సంతోషదాయకం, కానీ ఆచరణలో జరుగుతుందా అది? అన్నారు. గత పాలనకి, ఈ పాలనకి చాలా తేడా ఉంది. ప్రభుత్వంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చాం. పూర్తిగా ప్రక్షాళన చేసి ఎక్కడికక్కడ బిగించి చర్యలు తీసుకోవడం వల్ల ఈ విధమైన మార్పు కనిపిస్తోంది. ఈ రూ.25,000 కోట్లలో ఒక్కొక్క ప్రాజెక్టుకు ఏవిధంగా కేటాయింపులు చేశారో స్వయంగా రాజేందర్‌గారు బడ్జెటులో చెప్పారు. కొత్తగా మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, మన రాష్ట్రానికి రాష్ట్రపతి గారు వచ్చినపుడు మన ముఖ్యమంత్రిగారితో ఒక మాట అన్నారు. ఏమయ్యా చంద్రశేఖర్ రావు గారూ, పొరుగు రాష్ట్రాలతో ఎంత సత్‌సంబంధాలు కలిగివుంటే అంత మీ రాష్ట్రం అభివృద్ధి అవుతుంది అనే హితవు చెప్పారు. ఆ హితవుకి అనుగుణంగా మహారాష్ట్రతో సత్‌సంబంధాలు ఏర్పాటు చేసుకొని గోదావరి ఉపనదుల నుంచి నీళ్లు పారించడానికి ప్రయత్నం చేస్తున్నారు. గోదావరి మీద యస్ఆర్‌యస్‌పి కడితే ఈరోజు ఆ ప్రాజెక్టు ఎండిపోయిన పరిస్థితిని చూస్తున్నాం, దాని పైన ఉండే నిజాంసాగర్ ఎండిపోయింది. దానిపైన ఉన్న సింగూరు ప్రాజెక్టు ఎండిపోయింది. మరి నీళ్లు ఎలా రావాలి అని ముఖ్యమంత్రిగారు నిరంతరం తపన పడ్డారు.

అధ్యక్షా, నేను ఒకసారి ముఖ్యమంత్రిగారి దగ్గరకి వెళ్లాను. నన్ను చూడగానే - ఏమయ్యా సుధాకర్ రెడ్డి, టీచర్ల సమస్యలను పట్టుకొచ్చావా? అని ముఖ్యమంత్రిగారు అన్నారు. లేదు సార్, మిమ్ములను చూసిపోదామని వచ్చానన్నాను. కూర్చోవయ్యా సుధాకర్ రెడ్డి, ఈరోజు నీటిపారుదల ప్రాజెక్టుల మీద చర్చ జరుగుతోంది, మంచి ఇంజనీర్లంతా వస్తున్నారు, వాళ్లతో చర్చ చేద్దామన్నారు. గోదావరి, దాని ఉపనదుల్లో నీళ్లు ఎలా వస్తాయో వాళ్లు చర్చిస్తుంటే నేను ఆశ్చర్యపోయాను. రిటైర్డ్ ఇంజనీర్లు శ్యాంప్రసాద్‌రెడ్డిగారు, రామకృష్ణారెడ్డి గారు, ఇప్పటి చీఫ్ ఇంజనీర్ మురళీధర్ గారు, ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు గారు, ఆర్థిక శాఖామంత్రి రాజేందర్ గారు .. వీళ్లందరూ కూర్చొని చర్చించారు. సుమారుగా నాలుగు గంటల పాటు చర్చ జరిగింది. చర్చ ఆవిధంగా జరుగుతుంటే నేను అలా బీరుపోయి కూర్చున్నాను. చర్చ ఇలా జరుగుతుందా అని ఆశ్చర్యపోయే పరిస్థితి. నిరంతరం అధ్యయనం చేసి నీళ్లు ఎలా పారించాలనే తపన ఉన్న ముఖ్యమంత్రిగారు కాబట్టి ఇది సాధ్యమయ్యే అవకాశం వచ్చింది.

అధ్యక్షా, ఈరోజు గోదావరి నుంచి నీళ్లు వచ్చే అవకాశం లేదు. దాని ఉపనదులైన పెన్‌గంగ, ప్రాణహిత, ఇంద్రావతి... ఆ మూడు ఉపనదుల్లో పారే నీళ్లను ఒక్కొక్క బొట్టు ఒడిసిపట్టి ఆదిలాబాదు జిల్లాను సస్యశ్యామలం చేయాలని, కరీంనగర్, మెదక్, వరంగల్, నిజామాబాదు జిల్లాలకు కూడా నీరందించాలని సంకల్పించారు. ఎలా వస్తాయి? నీళ్ల

స్థిరత్వం ఎక్కడ ఉందో చూడాలి. ఎక్కడ నీళ్లు 365రోజులుంటాయో చూడాలి. ముఖ్యమంత్రిగారికి కొంత అవగాహన ఉంది. కానీ ముఖ్యమంత్రిగారు చెబితే నీళ్లు వినే అవకాశం ఉంటుందా? ఇది వరకు హెలికాప్టర్‌లో కేవలం ముఖ్యమంత్రిగారే పోయేవారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత - రిటైర్డ్ ఇంజినీర్లంతా తమకు గతంలో ఉన్న కమిట్‌మెంటు ప్రకారం, మేము కూడా పర్యటన చేస్తాం సార్, చేసి ఎక్కడెక్కడ నీటివనరులు ఎక్కువగా ఉంటాయో తెలుసుకుంటామన్నారు. ఎక్కడ నీటి సామర్థ్యం ఎక్కువగా ఉందో గుర్తించి సర్వే చేయడంలో ప్రముఖ పాత్ర నిర్వహించిన వాళ్లు రిటైర్డ్ ఇంజినీర్లు. లైడార్ సర్వే చేసిన తర్వాత మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు నిర్మాణం చేసినట్లయితే 365రోజులు నీటి సామర్థ్యం ఉండే అవకాశం ఉంది. ప్రాణహిత, ఇంద్రావతిలో నీళ్లు నిల్వ ఉండే అవకాశం ఉంది. కాబట్టి అక్కడ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే అక్కడి నుంచి సుందిళ్ల, దాని నుంచి అన్నారం, అన్నారం నుంచి ఎల్లంపల్లిలో నీరు పోసే అవకాశం ఉంది. వీటన్నింటికీ ఈరోజు రూ.25,000 కోట్లు ఖర్చు పెట్టే అవకాశం ఏర్పడింది.

(గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఈరోజు ప్రాణహిత మీద, పెన్‌గంగ మీద, మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోంది. దక్షిణ తెలంగాణాలో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టాం. ఖమ్మం జిల్లాలో దుమ్ముగూడెం దగ్గర మన ప్రాజెక్టు నిర్మాణం చేయాలని సంకల్పించారు. దానికి అనుగుణంగా ఈరోజు మూడు ప్రాజెక్టుల నిర్మాణం జరగాలనే తలంపుతో, ఎక్కువ కష్టతరమైన పరిస్థితి ఉంది కాబట్టి పాలమూరు జిల్లాకి నీరు అందించాలనే తలంపుతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.7,861కోట్లు కేటాయించారు. వలసల జిల్లా పాలమూరు జిల్లా . రంగారెడ్డి, పాలమూరు జిల్లాలు రెండూ కరువుకాటకాలుండే జిల్లాలు కాబట్టి వాటికి తక్షణమే నీరు అందించాలనే తలంపుతో సముచితమైన నిర్ణయం తీసుకొని దానికి రూ.7,861కోట్లు వెచ్చించడానికి ప్రతిపాదించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ. 6286కోట్లు ఖర్చు చేయాలని అంచనా వేశారు. భక్తరామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకి రూ.1,152కోట్లు ఖర్చు పెడుతున్నాం.

తెలంగాణ ప్రాంతం మెట్ట ప్రాంతం, ఇక్కడ జల వనరులు తక్కువగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో కాలువల ద్వారా వ్యవసాయం నడుస్తుంది. మన దగ్గర అలా కాదు. అందుకే ఆరోజుల్లోనే కాకతీయ రెడ్డిరాజులు గొలుసు చెరువులు త్రవ్వించిన విషయం మనకి తెలుసు. సుమారు 46వేల చెరువులను ఈరోజు పునరుద్ధరించే కార్యక్రమం తీసుకున్నాం. ఇటువంటి చిన్న తరహా, మధ్య తరహా ప్రాజెక్టుల నిర్మాణం కోసం రూ.2574.48కోట్లు ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం.

మన రాష్ట్ర స్థూల ఉత్పత్తి 11.67శాతంగా ఉంది. నిన్ననే షబ్బీర్ అలీగారు అన్నారు, ఎలా వస్తుంది, ఎక్కడి లెక్కలు ఇవి అనే మాట అన్నారు. ఇది మేము చెప్పింది కాదు. ధరల సూచీ ప్రాతిపదిక మీద స్థూల ఆదాయాన్ని లెక్క కడతారు. ఈరెండు సంవత్సరాలు వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ, వ్యవసాయ రంగం నుంచి ఆదాయం లేకపోయినా, సేవా రంగం ద్వారా కొంత పురోభివృద్ధి కనబడడం వల్ల ఇంత ఆర్థికాభివృద్ధి జరిగే అవకాశం ఉంది. జాతీయ స్థాయిలో తలసరి ఆదాయం రూ.93,231. తెలంగాణాలో తలసరి ఆదాయం రూ.1,43,023లుగా ఉండే అవకాశం ఉంది. అంటే సగటు మనిషి ఆదాయం పెరిగే పరిస్థితి వచ్చింది. మొన్న విమానాల విన్యాసాల ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిగారు వచ్చినపుడు వారే స్వయంగా చెప్పారు. ఎయిరోస్పేస్ గణనీయంగా పెరిగే అవకాశం ఉంది, సగటు జీవి ఆదాయం గణనీయంగా పెరుగుతుంది, 60 శాతం మంది ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందనే మాట చెప్పారు. బడ్జెటులో ఆ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని కేటాయింపులు చేయడం జరిగింది. ఈరోజు సాగునీటి విషయంలో ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చాం. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయడానికి మూడు సంవత్సరాల టార్గెట్ పెట్టాం. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందని అడిగితే, 2017 డిసెంబర్ వరకు పూర్తి అవుతుందని ఇంతకు

ముందు ఇరిగేషన్ మంత్రి చెప్పారు. ఆదాయానికి అనుగుణంగా ఉండే రీతిగా ఖర్చుతో కూడుకొని ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ జరగకపోతే మాత్రం సరైన రీతిలో ప్రణాళిక ఉండదు, దానికి అనుగుణంగా ఈరోజు రూపకల్పన చేశాం.

వ్యవసాయ రంగానికి సంబంధించి చెప్పాలంటే గత రెండు సంవత్సరాల నుంచి వర్షాలు పడకపోవడం వల్ల మనం అనుకున్నంతగా ఆ రంగంలో అభివృద్ధి జరగలేదు. 1956 నుంచి ఇప్పటి వరకు చూస్తే, 1956లో కేవలం వ్యవసాయం ద్వారానే 76శాతం ఆదాయం వచ్చేది. అటువంటిది ఈరోజు 23శాతానికి పడిపోయిన విషయాన్ని మనం గమనిస్తున్నాం. వర్షాలు పడక, నీళ్ల లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో వ్యవసాయ కూలీలు, వ్యవసాయదారులు వలస పోయే పరిస్థితి ఏర్పడింది. అందుకే నీటిపారుదల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం. నీటిపారుదల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామంటే వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లే.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : సార్, సుధాకర్ రెడ్డిగారు నాపేరు రెండు, మూడుసార్లు తీసుకున్నారు కాబట్టి మాట్లాడదలుచుకున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ఇదే సభలో చెప్పారు - ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు, ప్రాజెక్టుల రీ-డిజైనింగ్ వాటన్నింటి మీద రెండు రోజుల పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాను, వాటి మీద అప్పుడు చర్చిద్దాం, మీరు కూడా అప్పుడు మాట్లాడండి, ఇప్పుడు వాటి గురించి మాట్లాడవద్దంటే మేము వారిమీద గౌరవంతో, లీడర్ ఆఫ్ ది హౌస్‌గా వారు చెప్పారు కాబట్టి అంగీకరించాం. కానీ ఇప్పుడు సభ్యులు సుధాకర్ రెడ్డి గారు తుమ్మిడిహట్టి, కాళేశ్వరం, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. కాబట్టి మాకు కూడా వాటి మీద మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. లీడర్ ఆఫ్ ది హౌస్ చెప్పిన మాటకి విలువ లేకుండా సభ్యులు మాట్లాడితే మేము ఏమీ చేయలేం.

1.00 మ. శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఏమైనా నిజాలు మాట్లాడినప్పుడు కొద్దిగా ఇబ్బందే అనిపిస్తుంటది. బడ్జెట్ మీదనే మాట్లాడినాను. బడ్జెట్‌లో ఉన్నదే మాట్లాడినాను. కాళేశ్వరం-మేడిగడ్డ ప్రాజెక్టుకి రూ.6,286కోట్లు ఎలా ఖర్చు పెడుతున్నామనేది చెబుతున్నాను.

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ (మైకు లేకుండా) : అధ్యక్షా, ఇరిగేషన్ మీద డిబేటు ఓపెన్ చేయండి మాకు అవకాశం ఇవ్వండి. మేము కూడా ఇరిగేషన్ అంశం మీద మాట్లాడుతాము.

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, బడ్జెట్‌లో వ్యవసాయ శాఖ గురించి రూ.6,759కోట్లు కేటాయించడం జరిగింది. ఇదే కాకుండా సాగునీటి శాఖ, మార్కెటింగ్, హార్టికల్చర్, విద్యుత్ కూడా వ్యవసాయ రంగం క్రిందకే వస్తుంది. కాబట్టి వీటన్నింటిలో పెట్టేటువంటి పెట్టుబడి ఏదైతే ఉన్నదో ఇదంతా కూడా వ్యవసాయ రంగానికి అనుగుణంగా ఉండే రీతిగా ఉంటుంది. ఎవరైతే పంట ఋణాలు తీసుకున్నారో, వారందరికీ వచ్చే మార్చి నాటికి వంద శాతం ఋణాలు మాఫీ చేస్తామనే మాట మా గౌరవ మంత్రివర్యులు శ్రీ ఈటల రాజేందర్ గారి నోట విన్న తరువాత ఇంకా అనుమానం ఎలా ఉంటుంది. కాబట్టి ఏ రైతుకు కూడా ఇబ్బంది లేని రీతిగా ఎన్నో బృహత్తరమైన కార్యక్రమాలు తీసుకుంటున్నాము.

వినూత్నమైన రీతిలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచాలనే తలంపుతో పశువులు లేనటువంటి పరిస్థితుల్లో వ్యవసాయంలో మెకనైజేషన్ చేయాలనే దృక్పథంతో ట్రాక్టర్లను కొనుగోలు చేయడానికి సబ్సిడీ ఇస్తున్నాము.

తెలంగాణను విత్తన భాండాగారాన్ని చేస్తామనే మాట చెప్పాము. గౌరవ ముఖ్యమంత్రి గారు 30సంవత్సరాల క్రితం నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ గ్రామానికి వెళ్లి అక్కడ విత్తనాలను ఎలా శుద్ధి చేస్తున్నారనే కోణంలో అధ్యయనం చేసిన తరువాత తెలంగాణ ప్రాంతంలో ఉండేటువంటి తేలికపాటి నేలలు కాబట్టి వాటిలో విత్తనాలను అభివృద్ధి

చేసినట్లయితే బాగుంటుందని తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకుంటున్నాము.

కరీంనగర్ జిల్లాలోని ముల్కనూరు ప్రాంతంలోని సహకార రంగాన్ని విత్తన భాండాగారంగా చేస్తున్నాము. దాని ప్రక్కనే ఉన్నటువంటి గట్ల నర్సింగాపురం అక్కడ విత్తనాలను అభివృద్ధి, ప్రాసెసింగ్ చేసేటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అలాగే ప్రైవేటు రంగంలో కూడా కావేరి సీడ్స్ రూపంలో శ్రీ భాస్కర్ రావు గారనే వ్యక్తి గడీలల్లో వ్యాపారం చేస్తున్నారు. గతంలో గడీలంటే కేవలం దేశ్‌ముఖ్‌లే ఉండేవారని అనుకునేవారం. కానీ, ప్రస్తుతం అక్కడ ఉన్నటువంటి గడీలన్నీ కూడా వ్యాపార కేంద్రాలుగా మార్చిన ఉదంతం ఉన్నది. అటువంటి దానికి తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తున్నది.

గతంలో మనందరం గుమ్మీలలో విత్తనాలు దాచుకునేవారము. ఈరోజు వాటిని నిలువ చేసుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా గోదాముల నిర్మాణం చేస్తున్నాము. తద్వారా రైతులు పండించుకున్నటువంటి ధాన్యాన్ని నిలువ చేసుకునేటువంటి అవకాశం వస్తుంది. అందుకని ఈ సంవత్సరం గోదాముల నిర్మాణం యుద్ధప్రాతిపదికన నిర్మించడం జరుగుతోంది. దాంతో రైతులు ధాన్యాన్ని గోదాముల్లో నిలువ చేసుకొని వారికి గిట్టుబాటు ధర వచ్చిన నాడే అమ్ముకునే సదుపాయం ఉంటుంది. ఆవిధంగా రైతులకు లాభం చేకూరుస్తుంది ఈ ప్రభుత్వం.

ఈరోజు విస్తరించినటువంటి హైదరాబాద్ నగరానికి కావాల్సిన పండ్లు, పూలు, కూరగాయలు లభించలేనటువంటి పరిస్థితి ప్రస్తుతం ఉంది. అందుకని అటువంటి పండ్లు, పూలు, కూరగాయలు పండించడానికి ఎవరైతే రైతులు ముందుకు వస్తారో వారికి సబ్సిడీ ఇచ్చేటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం జరిగింది. కాబట్టి ఎస్సీ/ఎస్టీలు గ్రీన్ హౌజ్, పాలీహౌజ్ ద్వారా పండ్లు, పూలు, కూరగాయలు ఎవరైతే పండిస్తున్నారో వారికి 100శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. అంతే కాకుండా భూసార ఆరోగ్య కార్డులు కూడా ఇవ్వడం జరుగుతుంది. వాటివల్ల ఏ భూముల్లో ఎటువంటి పంట పండుతుందనే విషయాన్ని వారికి తెలియజేసి అంటే diagnosis of the land, భూమికి ఆరోగ్య పరీక్ష చేసి దానికి అనుగుణంగా రైతులు పంటలు పండించే విధంగా రైతులను ప్రోత్సహించే కార్యక్రమం చేస్తున్నాము.

గతంలో ఎస్సీలకు ఒక హెక్టారుకే సబ్సిడీ వర్తించేది. ఆ పరిమితిని ఒక హెక్టారు నుండి ఐదు హెక్టార్లకు పెంచడం జరిగింది. అదే విధంగా రాష్ట్రంలో పండ్లు, పూలు, కూరగాయలు పండించడానికి ఒక హార్టీకల్చర్ కార్పోరేషన్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కార్పోరేషన్ ద్వారా రైతులకు ప్రోత్సాహం ఇచ్చి వారికి ఎక్కువ దిగుబడి కల్పించే విధంగా ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తున్నది.

గతంలో పత్తిమీద బీమా కావాలంటే, సుమారు 14 శాతం ప్రీమియం కట్టేటువంటి ఉదంతం ఉన్నది. ఈరోజు అలా కాకుండా ఖరీఫ్ సీజన్‌లో కేవలం 2శాతం తీసుకునేట్లుగా, రబీలో మాత్రం 1.5 శాతం ప్రీమియం కడితే మిగతాదంతా కూడా ప్రభుత్వం చెల్లించే విధంగా ఏర్పాటు చేశాము. తద్వారా ఎవరైనా రైతులు పంటను నష్టపోయినట్లయితే వందశాతం పరిహారం పొందేటువంటి ఏర్పాటు చేశాము. గిడ్డంగుల నిర్మాణం కొరకు దాదాపుగా రూ.1,024.05కోట్లు ఖర్చు చేస్తున్నాము.

నారాయణఖేడ్‌లో పర్యటన చేస్తుంటే పాపం అక్కడి మహిళలు ఎన్నో కిలోమీటర్ల నుండి నీళ్లు తెచ్చుకునేటువంటి ఉదంతం చూశాం. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా ఇప్పటికీ అదే పరిస్థితి ఉన్నదంటే ఇంకా ఏమన్నట్టు అధ్యక్షా. అటువంటి పరిస్థితులను గమనించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంటింటికి నల్లాద్వారా మంచినీరు అందిస్తామనే బృహత్తరమైన కార్యక్రమాన్ని మిషన్ భగీరథ రూపంలో ప్రకటించారు.

ఈ ప్రణాళికను చూసి ఇతర రాష్ట్రాలైనటువంటి ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ మరియు ఇతర రాష్ట్రాల వారందరూ కూడా ప్రశంసిస్తున్నటువంటి ఉదంతం ఉంది. కాబట్టి, దానికనుగుణంగా హడ్కో నుండి, నాబార్డు నుండి మరియు ఇతర కేంద్ర బ్యాంకుల నుండి ఋణాల రూపంలో తీసుకువచ్చినటువంటి రూ.8,400కోట్లు నిలువ ఉండే పరిస్థితి వచ్చింది.

పెట్టుకున్నటువంటి టార్గెట్ మేరకు 2019వ సంవత్సరం నాటికి అందరికీ ఇంటింటికి నీళ్లు ఇచ్చేటువంటి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. అదేవిధంగా 2017నాటికి సుమారు 95శాతం గ్రామాలకు మంచి నీళ్లందించే కార్యక్రమాన్ని తీసుకున్నాము.

అధ్యక్షా, నిజమైనటువంటి బడ్జెట్ అంటే ఇది. ఏదో అంకెల గారడీ చూపిస్తామనంటే అవుతుందా? అధ్యక్షా. అదేవిధంగా డిసెంబర్ 2016 నాటికి 6 వేల గ్రామాలకి, 12 మున్సిపాలిటీలకు మంచినీరు అందించే కార్యక్రమం ఏర్పాటు చేశాము. ఈమధ్యనే నేను నకిరేకల్ వెళ్లినప్పుడు రోడ్డు వెంబడి పైపులను గమనించడం జరిగింది. దీనిద్వారా ప్రజలకు ఈ ప్రభుత్వం పని చేస్తుందనే నమ్మకం కలుగుతుంది.

గ్రామాలలో ఒక్కొక్క వ్యక్తికి 100 లీటర్ల మంచినీరు అందిస్తామని, పట్టణాల్లో-135 లీటర్ల మంచినీరు అందిస్తామని, కార్పొరేషన్‌లో అయితే 150 లీటర్లమంచినీరు అందిస్తామనే మాట చెప్పడం జరిగింది. ప్రస్తుతం గ్రామాలలో కొనుగోలు చేస్తున్నటువంటి డబ్బాల నీటికి స్వస్తి చెప్పి శుద్ధి చేసినటువంటి నీటిని అందించే కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత లభిస్తుంది. ఈ పథకాన్ని నీతి ఆయోగ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రశంసిస్తున్నటువంటి విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

సుమారు 26 సెగ్మెంట్లలో నీటిని తీసుకువచ్చి, తద్వారా ఆయా గ్రామాలలో మంచినీటిని పంపిణీ చేసేటువంటి కార్యక్రమం చేస్తున్నాము. ఇది మొత్తం కృష్ణా, గోదావరి అయినటువంటి ప్రధాన రిజర్వాయర్‌లలో 42.27టిఎంసీల నీటిని తీసుకువచ్చి ఇంటింటికి మంచినీటిని అందించే కార్యక్రమాన్ని తీసుకువచ్చాము.

విద్యుత్ రంగంలోనైతే ఒక విప్లవం తీసుకువచ్చాము. అధ్యక్షా, ఇలా వస్తుందని ఎవరైనా ఊహించారా? తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు నేను ఒక డిబేట్‌కి వెళ్లాను. ఆ డిబేట్‌లో ఒక వ్యక్తి అడుగుతూ, చిన్న పరిశ్రమలకు కనీసం నాలుగు గంటల విద్యుత్తు సరఫరా చేస్తే అంతకన్నా ఎక్కువ అడగమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కేవలం మూడు మాసాల్లోనే కంటి రెప్ప పాటుగా విద్యుత్తు సరఫరా నిలిచిపోకుండా ఉండేటట్లుగా ఒక విప్లవాత్మకమైనటువంటి మార్పు కనిపించింది. గౌరవ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు వినియోగం తక్కువగా ఉందనే మాట చెబుతుంటారు. వినియోగం ఎక్కడ తక్కువ ఉన్నదో లెక్క చేయండి. గతంలో కన్నా ఇప్పుడు వినియోగం పెరిగినటువంటి పరిస్థితి ఉంది. చిన్న తరహా, మధ్య తరహా, భారీ పరిశ్రమలకు నిరంతరం విద్యుత్తు సరఫరా చేసేటువంటి యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినటువంటి విషయాన్ని గమనించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ మహమ్మద్ ఆలి షబ్బీర్ గారు మాట్లాడుతూ, మేము ఆరోజు వేసినాము గనుకనే ఈరోజు విద్యుత్తు వస్తుందనే మాట చెబుతున్నారు. మీరు ఎలాగైతే చెబుతున్నారో అలాగే ఈరోజు మేము యాదాద్రి దగ్గర, మణుగూరు వద్ద, రామగుండం వద్ద, జైపూర్‌లో ఉత్పత్తి కేంద్రాలు తీసుకు వస్తున్నాము. అదేవిధంగా హైడ్రో, థర్మల్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నాము. తద్వారా రెండు సంవత్సరాలలోగా పుష్కలంగా విద్యుచ్ఛక్తి వచ్చేటువంటి పరిస్థితి వస్తుంది.

కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏవైతే ఉన్నాయో, దిగువ జూరాల, పులిచింతల వద్ద హైడ్రో ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నాము. అలాగే భద్రాద్రి, యాదాద్రి థర్మల్ కేంద్రాల నుండి మొత్తం 6,160మెగావాట్ల విద్యుత్తును తయారు

చేసేటువంటి పరిస్థితిని కల్పిస్తున్నాము. మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొత్తలో ఆంధ్రప్రదేశ్‌వాళ్లు మీ MoU కుదరదని మేము సరఫరా చేయమనే మాట వచ్చింది. కాబట్టి ప్రైవేటు ప్రాజెక్టులకు స్వస్తి చెప్పి, పబ్లిక్ రంగంలో ఉన్నటువంటి బిహెచ్‌ఈఎల్ సంస్థతోటి విద్యుత్తు ఉత్పత్తి రంగాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

ఇవే కాకుండా సౌర విద్యుత్తు రంగాన్ని పెంపొందించేందుకు మహబూబ్ నగర్ జిల్లా నుండి చాలామంది ముందుకు వస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్యుత్ రేట్లను నిర్ధారణ చేసేటువంటి ప్రాజెక్టులను ఎంకరేజ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చాలా కృషి చేస్తుంది. సుమారు 2017-18 నాటికి 5000 మెగావాట్ల సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసేటువంటి పరిస్థితి వస్తుందని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తి కొరకు సుమారు రూ.91,500కోట్ల పెట్టుబడితో జెన్‌కో, సింగరేణి, ఎన్‌టిపిసి, సోలార్ యూనిట్స్ సంస్థలన్నీ ముందుకు వస్తున్నాయి. దాంతో రైతులకు వచ్చే ఖరీఫ్ నాటికి 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాము. వ్యవసాయదారులను ఆదుకునేటువంటి ప్రభుత్వం కాబట్టి రైతులకి ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేసేటువంటి కార్యక్రమాన్ని చేస్తున్నాము.

మానవ వనరులను అభివృద్ధి పరచాలనే తలంపుతో విద్యా, వైద్య రంగాలను అభివృద్ధి పరిచడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎందుకంటే మానవ వనరులను సరిగ్గా వినియోగించుకున్నప్పుడే మన రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందేటువంటి అవకాశం ఉంటుంది. కాబట్టి, ఆరోగ్య రంగంలో ఒక విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకువస్తున్నాము. గతంలో ఆరోగ్య శ్రీ పథకం పెట్టి ప్రైవేటు వారిని ప్రోత్సహిస్తున్నటువంటి ఆరోపణలు వచ్చాయి. అలా కాకుండా ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రులన్నింటినీ పటిష్టం చేసే దిశగా ప్రయత్నం చేస్తున్నాము. గతంలో 'పద్దుర బిడ్డో సర్కారు దవాఖానకి' అనే పాట పాడేవారు. కానీ రేపటినుండి నాణ్యమైన వైద్యమంటేనే సర్కారు దవాఖాన అనే పాట వస్తుంది. అటువంటి వ్యవస్థను రూపకల్పన చేస్తున్నాము.

సర్కారు దవాఖానాలో వైద్యుల్ని నియామకం చేస్తున్నాము. 400 సెంటర్లల్లో రోగ నిర్ధారణ చేసేటువంటి కేంద్రాలు వస్తున్నాయి. తద్వారా ప్రభుత్వ వైద్యశాలల్ని పటిష్టపరిచేటువంటి చర్యలు తీసుకుంటున్నాము. తదనుగుణంగా ఆరోగ్య రంగానికి రూ.5,967 కోట్లు ఖర్చు పెట్టేటువంటి పరిస్థితికి తీసుకువచ్చాము. స్వాతంత్ర్యం రాకముందు నుండి ఉన్నటువంటి మంచాలన్నింటిని తీసివేసి, అక్కడ వాడేటువంటి పరికరాలను మార్చివేసి కొత్త పరికరాలను కొనుగోలు చేసేటువంటి ప్రయత్నం చేస్తున్నాము. వాటికి రూ.225 కోట్లు, రోగ నిర్ధారణ సెంటర్లకి రూ.316 కోట్లు, వైద్య శాఖాధిపతులకు రూ.56 కోట్లు కేటాయించడం జరిగింది. మందులు లేవనే అపప్రద తెలంగాణ రాష్ట్రానికి ఉండడానికి వీలు లేదు.

రాబోయే సంవత్సర కాలంలో జిల్లా ఆసుపత్రులు గానీ, ప్రైమరీ హెల్త్ సెంటర్లు గానీ, ప్రసూతి కేంద్రాలు గానీ ఏవైతే ఉన్నాయో వాటన్నింటినీ అభివృద్ధి చేసేటువంటి కార్యక్రమం చేస్తున్నాము.

గతంలో ప్రైవేటు పాఠశాలలు ఇబ్బడి, ముబ్బడిగా తెరిచినటువంటి పరిస్థితులున్నాయి. కాబట్టి వాటన్నింటిని రెగ్యులేట్ చేసేటువంటి ప్రయత్నం చేస్తున్నాము. వసతి గృహాలన్నింటినీ కూడా సాంఘిక సంక్షేమ పాఠశాలలుగా మార్చేటువంటి ప్రయత్నం చేస్తున్నాము. ఒక్కొక్క నియోజక వర్గానికి పది సాంఘిక సంక్షేమ పాఠశాలలు తీసుకువచ్చి అక్కడ ఉండేటువంటి బడి ఈడు కలిగినటువంటి పిల్లలందరు కూడా మంచి చదువు చదివేటువంటి ప్రయత్నం చేస్తున్నాము. ఉపాధ్యాయుల నియామకం కార్యక్రమం ఇప్పటికే ప్రారంభమయింది. కళాశాలలో చదివేటువంటి పిల్లలకి కూడా సన్నబియ్యం తీసుకువచ్చే కార్యక్రమం చేస్తున్నామని గౌరవ ఆర్థిక మంత్రి గారు తెలియజేయడం జరిగింది. కాబట్టి బట్టలు, పుస్తకాలు, సన్నబియ్యం, విద్యార్థులకు

నాణ్యమైనటువంటి విద్యనందించేందుకు ఉపాధ్యాయుల నియామకం లాంటివి ప్రభుత్వపరంగా తీసుకుంటున్న విషయాన్ని మనవి చేస్తున్నాను.

1.20 మ. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇవ్వాళ విద్యా పద్దు క్రింద, ప్రణాళిక పద్దు రూ.1,694 కోట్లు, అదేవిధంగా ప్రణాళికేతర వ్యయం రూ.9,044 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుంది. ఈ నిధులన్నీ కూడా కేవలం పాఠశాల విద్యకు, ఉన్నత విద్యకు, సాంకేతిక విద్యకు ఖర్చుపెట్టడం జరుగుతుంది. ఈ ఎస్సీ, ఎస్టీ, బిసి రెసిడెన్షియల్ పాఠశాలలు ఏవైతే ఉన్నాయో, వారు దానినుంచే ఖాతాలు చెల్లించే అవకాశముంటుంది. ఈ విధమైన మార్పు రావడానికి కారణం ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ తయారు చేస్తున్నప్పుడు ఏవైతే నిరుపయోగంగా ఉన్నటువంటి 379 పథకాల వలన అటు ఉద్యోగులను కొనసాగించడం, దానికి నిధులు కేటాయించడానికి వీలు లేదు కాబట్టి, బడ్జెట్ నుండి తొలగించమైంది.

ఇవ్వాళ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఈ సంక్షేమ పథకాలలో ప్రధానమైనది ఆసరా పథకం. ఈ పథకం వల్ల గ్రామాలలో ఉన్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పింఛను తీసుకొని ప్రయోజనం పొందుతున్నారు. గతంలో వికలాంగులకు రూ. 500 ఇస్తే, ఇప్పుడు రూ.1,500 ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా గీత కార్మికులకు, నేత కార్మికులకు, ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఈ ఆసరా పథకం ద్వారా ప్రభుత్వం పింఛన్లను ఇవ్వడం జరుగుతుంది. ఈ ఆసరా పథకం వలన వన రూ. 35.74 లక్షల మంది ప్రయోజనం పొందుతున్నారు. కేవలం ఆసరా పథకానికే రూ.4,693 కోట్లు ఖర్చు పెట్టడం జరుగుతుంది. అలాగే ఎస్సీ సంక్షేమం కొరకు రూ.7,122 కోట్లు ఖర్చు చేస్తుంది. నేను మొన్న మెదక్ జిల్లాకు వెళ్లినప్పుడు మా పథకం ద్వారా ఒక్కొక్క మహిళకు 3 ఎకరాల భూమి సాగుచేసుకోవడానికి ఇవ్వడం జరిగింది. ఎంత ఆదాయం వచ్చిందని అడిగినప్పుడు వారు " మాకు ఒక్క నాయకుడు కూడా సెంటు భూమి ఇవ్వలేకపోయే, మా కెసిఆర్‌గారు మాకు 3 ఎకరాల భూమిస్తే, మేము దానిని సాగుచేసుకుంటే ఇవ్వాళ లక్షరూపాయలు వచ్చాయని " చెబితే మాకు కళ్లలో ఆనందబాష్పాలు వచ్చాయి.

అలాగే పల్లెల్లోని గ్రామాలను చూసినట్లయితే, అక్కడ వ్యవసాయ భూములను కొనుగోలు చేసి ఎవరైతే వ్యవసాయం చేస్తామంటరో, వారందరికి కూడా కొనుగోలు చేసినటువంటి ఉదంతం ఉన్నది. కళ్యాణ లక్ష్మీ ఇవ్వాళ అందరు మెచ్చే కార్యక్రమం. ఇవ్వాళ ఎస్సీ, ఎస్టీ, బిసిలకు కూడా ఈ కళ్యాణ లక్ష్మీ పథకం పేరుతో ఆదాయం తక్కువున్న ఒక్కో కుటుంబంలోని ఆడపిల్లల పెళ్లికి రూ.51,000/- ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ విద్యార్థులు విదేశాలలో చదువుకోవడానికై ఆర్థిక సహాయం కల్పించే ఏర్పాట్లు చేయడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ వాడల్లో నివాసముండే వారికి ఉచితంగా 50 యూనిట్ల విద్యుత్‌ను అందిస్తున్నాము. అలాగే వారి కోసం డబుల్ బెడ్రూం కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నాం. ఎస్టీ, బిసి సంక్షేమం కొరకు ఇవ్వాళ అన్ని జిల్లా కేంద్రాలలో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తున్నాం. సుమారు బిసి సంక్షేమం కొరకు రూ.2538 కోట్లు కేటాయించడం జరిగింది. ఇందాక మా మహమ్మద్ మహమూద్ అలీ గారు చెబుతూ వచ్చారు. మైనార్టీ సంక్షేమం కొరకు గత పాలకులెవరు పట్టించుకోకపోతే వారికి ఉర్దూను అభివృద్ధి చేయాలనే తలంపుతో ఇవ్వాల ఉర్దూ పాఠశాలల్లో ఎవరైతే మైనార్టీ విదార్థులున్నారో వారికి ఉర్దూతో పాటు ఆంగ్లం కూడా చదువుకోవడానికి 70 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతోంది.

దానికొరకు రూ.350 కోట్లు ఖర్చు పెడుతున్నాం. అదేవిధంగా మైనార్టీల కొరకు షాదీముభారక్, అలాగే వారు విదేశాలలో చదువుకోవడానికై సుమారు రూ.1204 కోట్లు ఖర్చు పెడుతున్నాం. ఇక మహిళ శిశు సంక్షేమానికొస్తే, మన గ్రామాల్లోని అంగన్ వాడి కేంద్రాలలో ఎవరైతే బాలింతలు, గర్భిణీల కొరకు ఒక ఉడకపెట్టిన గుడ్డు, మంచి పౌష్టికాహారం కలిగిన భోజనం, 200 ml పాలు సరఫరా చేసి వారికి సహాయ

సహకారాలను అందజేస్తున్నాం. ఇంతవరకు సభూతో సభవిష్యతు అధ్యక్షా, ఇవ్వాళ బ్రాహ్మణులు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో ఉండడం గమనించి, వారికి బడ్జెట్‌లో రూ.100 కోట్లు పెట్టిన ఉదంతం ఉన్నది. ఇవ్వాళ రోడ్లు, భవనాలకు కూడా ఇతోధికమైన నిధులు కేటాయించడం జరుగుతుంది.

సంక్షేమానికి, మంచి నీటికి, సాగునీటికే కాదు ఇవ్వాళ ప్రతి పద్దు క్రింద కూడా నిర్దిష్టమైనటువంటి నిధులు కేటాయించి దేశంలో ఎక్కడా లేని విధంగా, ఈ రోజు బడ్జెట్‌లో ప్రవేశ పెట్టినందుకు ఇవ్వాళ మా రాజేందర్‌గారిని ప్రశంసిస్తున్నాను. ఈ బడ్జెట్‌లో, మా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి దార్శనీయకత కనబడుతుంది. అదేవిధంగా కరీంనగర్ బిడ్డ, కరీంనగర్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తునటువంటి ఇగరమంతా కూడా ఈ బడ్జెట్‌లో కనబడుతుంది. కాబట్టి ఈ విధంగా, అన్నీ మూర్తీభవించిన బడ్జెటే ఈ రోజు ఈటల రాజేందర్ ప్రవేశపెట్టిన బడ్జెట్. కాబట్టి, ఇవ్వాల ఈ బడ్జెట్‌ను అన్ని విధాల స్వాగతిస్తున్నాను. ప్రతిపక్షాలను కోరేదేందంటే ఇన్ని రకాలుగా, ఇన్ని పథకాలతోటి సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు మీరు కూడా మమ్ములను ప్రశంసిస్తూ, అలాగే మీరు కూడా సరియైన సూచనలివ్వాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణ.

శ్రీ యన్. రామచంద్ర రావు : అధ్యక్షా, సుధాకర్ రెడ్డి గారు మాట్లాడిన తర్వాత మేము మాటలలో చెప్పలేము. సునామీ తర్వాత ఒక ప్రశాంతమైన నది ప్రవహిస్తున్నట్లు ఉందిప్పుడు. ప్రభుత్వం బడ్జెట్‌ను మా ముందు పెట్టి, ఒక రంగు, హంగులతో మా అందరికి చూపెట్టడం జరిగింది. మొన్న గవర్నర్ గారి ప్రసంగంలో ఒక కాస్మోటిక్ గురించి నేను చెప్పడం జరిగింది. ఈ రోజు కూడా ఈ కాస్మోటిక్ బడ్జెట్‌గురించి, హిందీలో రోటీ అనే సినిమాలో ఒకపాటుంది. తేరే గోరే రంగ్ పే ఇత్‌నా, తేరా గోరా రంగ్‌తో ఎక్ దిన్ చల్‌జాయాంగా, ఇటువంటి ఒక బడ్జెట్ చూడటానికి, వినడానికి, చాలా అందంగా, ఆకర్షణగా ఉంటుంది.

ప్రభుత్వం ఆలోచించాల్సిన ఒక విషయం ఏమిటంటే, ప్రభుత్వం చెప్పిన అంచనాలు, అంకెలు, అభివృద్ధి ఏవైతే ఉన్నాయో, ఇవన్నీ కూడా ఒక్కసారి విశ్లేషిస్తే, మొట్టమొదటిగా ప్రభుత్వం చెప్పినటువంటి గ్రోత్‌రేట్ విషయాన్ని పరిశీలించాల్సి వస్తుంది. గత బడ్జెట్‌లో రూ.1.15 కోట్లు పెట్టిన సమయంలో, ఆ రోజు 11.6 శాతం గ్రోత్ రేట్ చూపెట్టడం జరిగింది. ఈ రోజు రూ.1.38 కోట్ల బడ్జెట్ ప్రకారం గ్రోత్ రేట్ 12 శాతం కన్నా ఎక్కువ పెరగవలసి ఉంది. ఈ విషయం ఏ ఎకనామిక్ విద్యార్థిని అడిగినా చెబుతాడు.

అందులో రూ.18,000 కోట్లు exaggeration అనేది స్పష్టంగా ఈ అంకెల్లో మనకు కనబడుతుంది. ఎక్కువగా చూపెట్టిన విషయం స్పష్టంగా మనకు కనబడుతుంది. రెండవది రాబడి ఎక్కడి నుండి వచ్చినా ఖర్చు ఎలా పెట్టాలనే విషయంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి ఏదో పదం వాడారు. అందుకని మనకు వచ్చేటటువంటి రాబడి ఏదైతే ఉందో, ముఖ్యంగా మనకు వచ్చే non tax రెవెన్యూ ఏదైతే ఉందో, రూ.22,413 కోట్లు చెప్పారు. దాంట్లో మనకు వచ్చినటువంటి రెవెన్యూ రూ.10,721 కోట్లు. ఈసారి 2016-17 బడ్జెట్‌లో ప్రభుత్వం చెప్పినటువంటి non tax రెవెన్యూ రూ.17,500 కోట్లు. కాబట్టి పోయినసారి non-tax రూపంలో పెట్టిన రూ.22,413 కోట్లకు గాను రూ.10,721 కోట్లు వచ్చిందన్నారు. కానీ ఈసారి non-tax రెవెన్యూ రూపంలో చూపించినటువంటి రూ.17,500 కోట్లు ఏవిధంగా తీసుకువస్తారనే విషయంలో ప్రభుత్వాన్ని అనుమానించాల్సి వస్తుంది. ఈ tax రెవెన్యూలో రూ.43,000 కోట్లు గతంలో చూపెట్టడం జరిగింది. ఇప్పుడు ఇంచుమించుగా రూ.55,000 కోట్లు tax రెవెన్యూ చూపెడుతున్నారు. ఈ 26 శాతం బడ్జెట్ అనేది ఒక impossible proposition. ఎప్పుడు కూడా taxలో అంత రాబడి 26 శాతం, ఒక ఏడాదిలోనే పెరిగేటటువంటి అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి.

కాబట్టి ఖచ్చితంగా వీళ్లు ఏవైతే tax రెవెన్యూ ఎక్కువగా చూపెడుతున్నారో, ఈ tax రాని పక్షంలో, ఈ భారమంతా

సామాన్యుడి మీద పడుతుందని బావిస్తున్నాను. అదేవిధంగా ఈ బడ్జెట్ గురించి మాట్లాడుతూ, ప్రభుత్వానికి కొన్ని flagship programmes ఉన్నాయి. ఆ flagship programmes చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకునేటటువంటి కార్యక్రమాలు. అందులో మిషన్ భగీరథ, డబుల్ బెడ్రూం ఇళ్లు, అదేవిధంగా దళితులకు 3 ఎకరాల ల్యాండ్స్ కానీవ్వండి, కేజి టు పీజి విద్య కానీవ్వండి, లక్ష ఉద్యోగాలివ్వడం కానీవ్వండి, ఇవన్నీ కూడా బడ్జెట్‌లో ఎక్కడా చెప్పలేదు. మన ఆర్థికశాఖ మంత్రిగారు ఏమన్నారంటే, ఈ మిషన్ భగీరథకు రూ.40,000 కోట్లుగా పోయినసారి అంచనా వేయడం జరిగింది. వారు 2018 వరకు మిషన్ భగీరథ 95 శాతం పూర్తి చేస్తామని చెబుతున్నారు? పోయిన సారి అంచనా ఇచ్చినటువంటి రూ.40,000 కోట్లు బడ్జెట్‌లో కేటాయింపు లేకున్నా కూడా, ఇతర కేటాయింపు తోటి 2018 వరకు 95 శాతం మిషన్ భగీరథను ఏ విధంగా పూర్తి చేస్తారనేది ప్రశ్న?

ఈ కార్యక్రమాలు కాకుండా, మిషన్ భగీరథకు రూ.40,000 కోట్లు, డబుల్ బెడ్రూం ఇళ్ల విషయానికొస్తే 2 లక్షల ఇళ్లు నిర్మిస్తామని వాగ్దానం చేయడం జరిగింది. ఈ 2 లక్షల ఇళ్లలో, ఒక లక్ష ఇళ్లు హైదరాబాద్‌లో కట్టడం జరుగుతుంది. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో నలభై వేల ఇళ్లు, హైదరాబాద్ కాకుండా ఇతర పట్టణ ప్రాంతాలలో అరవై వేల ఇళ్లు మొత్తం కలిపి ఒక లక్ష ఇళ్ల నిర్మాణం జరవలిసి ఉంది. కేంద్ర ప్రభుత్వం రూ.1,500 కోట్లు ఒక లక్ష ఇళ్లకు ఇవ్వడం జరుగుతుంది. కానీ ఈ cost చూస్తే , మొన్న ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు, ఒక ఇంటికి ఆరు లక్షల రూపాయలు నిర్మాణానికి ఖర్చవుతుందని అన్నారు. కాబట్టి ఆరు లక్షల రూపాయలు ఒక ఇంటి నిర్మాణం అయినప్పుడు, ఈ లక్ష ఇళ్లకు ఆరు లక్షల కోట్ల రూపాయలు కావాలి. ఇవన్నీ కలిపి మొత్తంగా రూ.12,000 కోట్లు ఏ సోర్స్ నుండి తీసుకొస్తారో, ఎక్కడా స్పష్టత లేదు కాబట్టి, ఈ డబ్బులన్నీ ఎక్కడ నుండి తీసుకోస్తారో తెలియజేయాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, నేను అనేది ఏమిటంటే, బడ్జెట్‌లో ఏ రాబడి ఉంటే అదే మాట్లాడాలి గానీ, ఇతర విషయాలు బడ్జెట్‌లో రాకూడదు. అసలు రాబడి ఏ విధంగా వస్తుంది. హడ్కో నుండి రూ.4,000 కోట్లు. అందుకనే, ఇవన్నీ కూడా flagship programmes పద్దతిలో రూ.40,000 కోట్లు ఒకటి, రూ.12,000 కోట్లు ఒకటి, ఇలా అన్ని పథకాలు కూడా వేలాది కోట్లతో ముడిపడిన ప్రోగ్రామ్స్. బడ్జెట్‌లో మీరు ప్రవేశ పెడుతున్న భారీ పథకాల ద్వారా సామాన్యుడి మీద భారం పడుతుందని మా బాధ. ఇతర ప్రాజెక్టుల గురించి, బడ్జెట్‌లో రాకూడదని మేము ప్రస్తావిస్తున్నాం. అంతేగానీ మీరు ప్రస్తావించట్లేదని కాదు. అంతేకాకుండా ఈ రోజు మనం చూసినట్లయితే, ఇందుకొరకు గత సంవత్సరం మాదిరిగా మనం ఒక కమిటీ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. ముఖ్యంగా 2015-16 బడ్జెట్‌లో ఇంతకుముందు నేను చెప్పినట్లు మొత్తం రూ.2,413 కోట్లు ఈ tax రెవెన్యూ ద్వారా రావడం, అదేవిధంగా కెసిఆర్ గారి మిషన్ భగీరథ, కేజి టు పీజి విద్య కూడా ఒక బ్రహ్మాండమైనటువంటి flagship ప్రోగ్రాములే. కానీ ఇది ఇంకా మొదలు కాలేదని వారే ఒప్పుకుంటున్నారు.

1.40 మ. అధ్యక్షా, విద్యా రంగానికి ఉన్న ప్రాముఖ్యత ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఈ రంగం అభివృద్ధికి కొంత కృషి జరుగుతున్నప్పటికి, అది చాలదు. మనం విద్యాపరంగా వెనుకబడి ఉన్నాము. తెలంగాణలో ఉన్న పదకొండు విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్స్ లేరు. గత బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ. 11,216 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ సారి రూ.10,300 కోట్లు మాత్రమే కేటాయించారు. దాదాపు రూ.1500 కోట్లు తక్కువ కేటాయించారు. అదీ కాక, ప్రస్తుతం చేసిన కేటాయింపులో రూ.9,700 కోట్లు Non-Plan Expenditure క్రింద చూపించారు. ఆ డబ్బు సిబ్బంది జీతభత్యాలకుగాని, ఇతర మేనేజ్‌మెంటుకి ఖర్చవుతుంది. కాబట్టి ఈ రంగానికి ఈ సంవత్సరం అదనంగా ఇచ్చిన బడ్జెట్ ఏమీ లేదని చెప్పవచ్చు.

ఉస్మానియా యూనివర్సిటీ స్థాపించబడి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంలో వచ్చే సంవత్సరం Centenary celebrations జరగవలసి ఉంది. ఇక్కడ ఉన్నవారిలో నేను, డా.పల్లా రాజేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి గారు అందరమూ అక్కడ చదువుకున్నవారమే. ఇంకా చాలామంది సభ్యులు అక్కడ చదువుకున్నవారే. తెలంగాణలో ఉస్మానియా యూనివర్సిటీ చాలా విశిష్టస్థానం సంపాదించుకున్నది. అటువంటి గొప్ప యూనివర్సిటీ Centenary Celebrations కొరకు ఈ బడ్జెట్‌లో ఏ మాత్రం నిధులు కేటాయించకపోవడం విచారకరం. మన ఆర్థిక మంత్రి శ్రీ ఈటల రాజేందర్‌గారు కూడా అక్కడ చదువుకున్నవారే.

అలాగే గిరిజన సంక్షేమం గురించి చెప్పాలంటే తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామని చెప్పారు. గత సంవత్సరం సుమారు రూ.8,000 కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం గిరిజన సంక్షేమానికి రూ.3752 కోట్లు కేటాయించారు. అంటే సగానికి సగం, యాభైశాతం కంటే తక్కువ మొత్తం ఈ సంవత్సరం గిరిజన సంక్షేమానికి కేటాయించారు. అలాగే SC,ST Sub-Plan క్రింద ఖర్చుపెట్టని మొత్తాన్ని ఇతర పథకాలకు మళ్లిస్తున్నారా? Sub-Plan చట్టంలో అలా చేయకూడదని పేర్కొన్నారు. ఖర్చుకాకుండా మిగిలిన మొత్తాన్ని క్యారీ ఫార్వర్డ్ చేస్తున్నారా, లేదా అన్నది కూడా ఈ బడ్జెట్‌లో స్పష్టంగా చెప్పలేదు.

విద్యుత్ విషయంలో చాలా గొప్పగా చెప్పుకున్నారు. గత వేసవిలో విద్యుత్ కోతలు లేకపోవడం మాకూ చాలా సంతోషంగా అనిపించింది. మనకు 24,000 MW విద్యుత్ అవసరం ఉంది. అయితే మనం ఉత్పత్తి చేస్తున్నది మాత్రం 6000 MW మాత్రమే. బయట నుండి మనం విద్యుత్తును కొనుగోలు చేయడం జరుగుతున్నది. గృహావసరాలకు 8000 MW విద్యుత్ అవసరం ఉంటుంది. అంటే మన దగ్గర ఉత్పత్తి ఉన్నా, లేకపోయినా, కొనుగోలు చేసి ప్రజల అవసరాలు తీరుస్తున్నాము. ఎక్కువ ధరకు మనం కొనుగోలు చేసి, నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తున్న మాట వాస్తవమే కాని, దాని వలన ప్రజలపై భారం పడే మాట నిజం. డిస్కామ్‌లు విద్యుత్ చార్జీలు పెంచాలనే ఆలోచనలో ఉన్నట్లు పేపర్లలో చూస్తున్నాము. చివరికి ఆ భారం సామాన్యుడు భరించవలసి వస్తుంది. యాదాద్రి ప్రాజెక్టుగాని, సోలార్ ఉత్పత్తిగాని, దామరచర్ల కానివ్వండి, కొత్త ప్రాజెక్టులు ఇంకా ఉత్పత్తిని ప్రారంభించవలసి ఉంది. కేంద్ర ప్రభుత్వం ఒక వారం లోపలే environmental clearance కూడా ఇవ్వడం జరిగింది. కేంద్రం నుండి కూడా మనకు అన్ని విధాల సహకారం అందుతున్నది. కాని ఈ 24000 MW విద్యుత్తును మీరు ఏ విధంగానైతే బయటనుండి కొనుగోలు చేస్తున్నారో, అలాగే దానితో పాటు డిస్కామ్‌లు సామాన్యుడి మీద భారం వేయకుండా చూడవలసిన అవసరం ఉంది. NTPC నుండి మనకు 4000 MW. విద్యుత్ రావలసి ఉంది.

హైదరాబాద్‌ను World Class Cityగా తీర్చిదిద్దాలనుకున్నారు. GHMC ఎన్నికల ప్రచారంలో ప్రజలకు చాలా బ్రహ్మాండంగా చెప్పడం జరిగింది. శానిటేషన్, ఫ్లైఓవర్స్‌కు బడ్జెట్‌లో HMDAకి రూ. 600 కోట్లు కేటాయిస్తే, అందులో వారు తీసుకువచ్చిన అప్పులు తీర్చడానికే దాదాపు రూ. 500 కోట్ల వరకు ఖర్చవుతుంది. అలాగే GHMCకి గత సంవత్సరం రూ. 4,980 కోట్లు కేటాయించగా, ఈ సంవత్సరం కేవలం రూ. 3,300 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ రూ. 3,300 కోట్లతో శానిటేషన్స్ కానివ్వండి, రోడ్లు కానివ్వండి, ఫ్లై ఓవర్ కానివ్వండి చక్కగా నిర్వహిస్తూ, అందమైన నగరాన్ని సృష్టించడం ఎలా సాధ్యపడుతుంది ? Outer Ring Roadకి గాని, రెండు రిజర్వాయర్స్‌కి గాని ఈ బడ్జెట్‌లో అసలు కేటాయింపులే లేవు.

ఇక ఇరిగేషన్ విషయానికి వచ్చినట్లయితే గత సంవత్సరం రూ. 8,000 కోట్లు కేటాయించినప్పటికీ, అందులో యాభై శాతం కూడా ఖర్చు పెట్టలేకపోయారు. భూసేకరణ, రీ డిజైనింగ్ వంటి కారణాల వల్ల ఖర్చుపెట్టలేకపోయామని చెప్పారు. అందువల్ల బడ్జెట్ మిగిలిపోయిందన్నారు. ఈ

సంవత్సరం రూ.25,000 కోట్లు భారీగా కేటాయించారు. ఇప్పటివరకు ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుని మొదలుపెట్టలేక పోయారు. తెలంగాణ అభివృద్ధి కావాలని మేమంతా కోరుకుంటాం. ఏ ప్రాజెక్టయినా సకాలంలో మొదలుపెడితేనే బడ్జెటును పూర్తిగా వినియోగించుకోగలుగుతాము. ఎప్పటినుండో పెండింగ్‌లో ఉన్న పాలమూరు-రంగారెడ్డి వంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు త్వరగా పూర్తయితే, రైతులకు మేలు జరుగుతుంది.

మొత్తం భారతదేశంలో మున్సిపాలిటీలు, స్థానిక సంస్థలు కలిపి దాదాపు మూడు లక్షల వరకు ఉండగా, వాటికి నిధుల కేటాయింపు న్యాయబద్ధంగా జరుగుతుంది. కానీ మన రాష్ట్రంలో మున్సిపాలిటీలకు నిధుల కేటాయింపు యూనిఫాంగా లేదు. రాజకీయ ప్రాధాన్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిధుల కేటాయింపు జరిగినట్లు కనబడుతున్నది.

మీరు ఎంతో గొప్పగా వర్ణించిన ఈ బడ్జెట్ వల్ల సామాన్యుడి మీద భారం పడే అవకాశం ఉంది. రెవెన్యూ రావాలంటే ప్రజల మీద పన్నులు వేయవలసి ఉంటుంది. ప్రాజెక్టులు పూర్తి కానప్పుడు కేంద్రాన్ని తప్పు పట్టడం జరుగుతుంది. కేంద్రం మనకు రూ.28,000 కోట్ల మేరకు సహాయం అందజేయడం జరుగుతున్నది. అదే కాకుండా, ఇరవై తొమ్మిది ప్రాజెక్టులకు మనకు కేంద్రం నుండి ఫండింగ్ అందుతున్నది. అంతే కాకుండా గిరిజన విశ్వవిద్యాలయానికి రూ.30.00 లక్షలు, ఎస్.సి. సబ్‌ప్లాన్‌కి రూ.20.00 కోట్లు, ఐఐటికి రూ.35.00 కోట్లు, సర్దార్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీకి రూ.65.00 కోట్లు కేంద్రం నుండి మనకు పన్నుల రూపంలో వచ్చిన డబ్బు.

ఈ బడ్జెట్ గురించి ప్రభుత్వం ఎంత గొప్పగా చెప్పుకున్నప్పటికీ, విద్యా రంగంలో ఇంకా ఎక్కువ మొత్తంలో కేటాయింపులు జరగవలసిన అవసరం ఉన్నది. వెంటనే వైస్ ఛాన్సలర్స్ నియామకం జరగవలసి ఉంది. ముఖ్యమంత్రిగారు ఆ మధ్య మాట్లాడుతూ అందుకు కొన్ని కారణాలు ఉన్నాయని చెబుతూ, గతంలో అవకతవకలు జరిగినట్లు చెప్పారు. నిజమే కావచ్చు. అంత మాత్రాన విద్యార్థులకు నష్టం చేయలేము. గత ఇరవై ఒక్క నెలల నుండి వి.సి.లు, ఫ్యాకల్టీ, స్టాఫ్ లేకపోవడం ఇలాంటి ఇబ్బందులతో మనం తెలంగాణను బంగారు తెలంగాణగా ఎలా మార్చగలుగుతాము? చాలా మంది యువకులు ఉద్యోగాలు వస్తాయని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికి కొన్ని వేల ఉద్యోగాల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది.

వ్యవసాయంగాని, ఇతర రంగాలకు గాని గత ఏడాది కంటే బడ్జెట్ కేటాయింపులు తగ్గినప్పటికీ, ప్లాన్ బడ్జెట్ ఎక్కువ చేసాము, నాన్ ప్లాన్ తగ్గించాము అని గొప్పగా చెప్పుకున్నారు. ప్రజల పై భారం పడుతుందనే భయం మాకు ఉంది. సామాన్యుడు కష్టపడతాడు, నష్టపోతాడు అని తెలియజేసుకుంటూ,

".. ఇది కలల బడ్జెటు, పేద ప్రజల కళ్లకు గంతలు కట్టిన బడ్జెటు, ఇది వలల బడ్జెటు, బడుగు జీవులకు వేసిన వలల బడ్జెటు, పేద ప్రజల ఆకలి తీర్చలేని బడ్జెటు, నిరుద్యోగులను తీరానికి చేర్చలేని బడ్జెటు, ఇది రంగుల బడ్జెట్, ఇది హంగుల బడ్జెట్" అంటూ definiteగా it is not a satisfactory budget. It is a burden on common man అని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం- వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ) : అధ్యక్షా, తెలంగాణ బడ్జెట్‌ను ఆర్థిక శాఖామాత్యులు అసెంబ్లీలోను, మన దగ్గర ఉప ముఖ్యమంత్రి శ్రీ కడియం శ్రీహరిగారు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ మధ్య కాలంలో బడ్జెట్ ఎలా రూపకల్పన చేయాలి, అదేవిధంగా ప్లాన్ బడ్జెట్ అంటే ఏమిటి, నాన్ ప్లాన్ బడ్జెట్ అంటే ఏమిటి అనేటువంటి అంశాల గురించి మాట్లాడుతూ ప్రభుత్వం వైపున ఉన్న వారు బడ్జెట్ ప్రవేశపెట్టగానే ఇది చాలా మంచి బడ్జెట్ అని, ఎంతో అద్భుతంగా ఉందని మెచ్చుకుంటారు. అదే విధంగా ప్రతి పక్షంలో ఉన్న వారు ఇదొక అంకెల గారడీ అని, ఈ బడ్జెట్ సరిగా లేదని, విమర్శించడం అలవాటుగా మారింది. కానీ

ప్రస్తుత బడ్జెట్ రూపకల్పనలో మన ముఖ్యమంత్రి గారు, మంత్రులు మరియు అధికారులు చేసిన కృషిని నేను స్వయంగా కళ్లతో చూడడం జరిగింది. అంతకు పూర్వం కూడా నేను ఒక విద్యార్థిగా, ఆ తరువాత లెక్చరర్‌గా, ఆ తదుపరి ఒక సంస్థ నిర్వాహకుడిగా అనేక బడ్జెట్లను చదువుతూ, చర్చల్లో పాల్గొంటూ, అనేక విషయాలు నేర్చుకోవడం జరిగింది.

కానీ, ఈ ప్రస్తుత బడ్జెట్‌లో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా కెసిఆర్‌గారు చేసిన కృషి అనేది శ్లాఘనీయం. ఎందుకంటే నేను రెండు, మూడు శాఖల బడ్జెట్ సమీక్షలో పాల్గొనడం జరిగింది. ఒక ఉదాహరణ చెప్పాలంటే హోం శాఖ బడ్జెట్ రూపకల్పన చేసేటప్పుడు పది, పదిహేను విభాగాల అధికారులు మంత్రిగారితో పాటు కూర్చుని, గత బడ్జెట్‌లో ఎంత కేటాయించారు, ఈ బడ్జెటులో వారి అవసరాలు ఏమిటి అనే విషయాలను కూలంకషంగా చర్చించడం జరిగింది. Recurring expenditure, Non-recurring expenditure గురించి కూడా వివరంగా చర్చించడం జరిగింది. అదే ఈ రోజు మనం Plan and Non-Plan expenditure అంటున్నాము. ఆ సమయంలో అక్కడ ఉన్న అధికారులు ఒక మాట చెప్పారు. మేము గత ఇరవై సంవత్సరాలుగా బడ్జెట్ తయారీ ప్రక్రియలో పాల్గొంటూ వస్తున్నాము. కానీ, మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు మా బడ్జెట్ గురించి, మా శాఖ అవసరాలైన భవనాలు, వాహనాల గురించి ఎంతో శ్రద్ధ తీసుకుని, చాలా చక్కటి క్లారిటీతో చర్చించడం ఇంతకుముందు ఎప్పుడూ జరగలేదని చెప్పారు. మేము రూపొందించిన అంచనాల వ్యయం గురించి అనేక ప్రశ్నలు వేసి, నిజంగా మీరు ఆ పథకాలకు పూర్తి మొత్తం ఖర్చుపెట్టగలరా, లేదా? అని అడుగుతూ, అలా ఖర్చు పెట్టగలిగే శక్తి మీకు ఉంటేనే ఇందులో పొందుపరచమని చెప్పడం చాలా కొత్త విధానం అని పేర్కొన్నారు.

గత నెల రోజులుగా అనేక వర్గాలను, అనేక శాఖలను సంప్రదిస్తూ, చర్చలను జరిపి, కొత్త ఒరవడికి నాందీ పలికారు. అందువల్లనే ఈనాడు కెసిఆర్‌గారి నాయకత్వంలో ఒక అమోఘమైన బడ్జెట్ రూపుదిద్దుకుందని తెలియజేస్తున్నాను. రూ.1.30లక్షల కోట్లతో రూపొందిన ఈ బడ్జెట్ వెనుక అశోక చక్రవర్తి దార్శనికత కావచ్చు, లేకపోతే కౌటిల్యుని యొక్క ఆర్థిక నీతిని బాగా అవగాహన చేసుకోవడం వల్ల కావచ్చు, తెలంగాణ ప్రజల యొక్క ఇగురం, ఒక ఇల్లాలి యొక్క ఇగురం ఎలా ఉంటుందో, అలాగే మన ఆర్థిక మంత్రిగారి ఇగురం ఇందులో కనబడుతున్నదని నేను మనవి చేస్తున్నాను. ప్రతిపక్షసభ్యులు ప్లాన్, నాన్-ప్లాన్ గురించి చెబుతూ, బడ్జెట్ చాలా పెద్ద మొత్తంలో పెడుతున్నారు, అది ఖర్చు చేయగలరా అని అడిగారు. గత సంవత్సరం రూ.1,00,000కోట్లకు గాను, రూ.85,000కోట్లు మాత్రమే ఖర్చు చేసారు. ఈ సారి ఎలా ఖర్చు చేయగలరనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అయ్యా, ఇప్పటి వరకు అనేక దేశాలు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఉంటాయి. అలాగే మన దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలు కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరుగుతూనే ఉంది. అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా కేటాయించిన బడ్జెట్‌ను నూటికి నూరు శాతం ఖర్చుపెట్టిన సందర్భాలు ఉన్నాయా? అనేక అడ్డంకులు అందరికీ ఎదురవుతూనే ఉంటాయి. పరిపాలన అనుమతులు, కోర్టు ఉత్తర్వులు, అనుకూలించని వాస్తవ పరిస్థితులు ఇలా ఏ ప్రభుత్వానికైనా అడ్డంకులు ఎదురుకావడం సహజం. మన దగ్గర రూ.1.30 లక్షల కోట్లతో బడ్జెట్ రూపకల్పన జరిగినప్పుడు, పూర్తి మొత్తం ఖర్చు కాకపోవచ్చు. గత సంవత్సరం రూ. 85,000 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టడం జరిగింది. ఈ సారి పూర్తి మొత్తం ఖర్చు చేయడానికి, వాస్తవిక అంశాలను కూలంకషంగా పరిశీలించి, బడ్జెట్‌ను తయారుచేయడం జరిగింది. ఈ సంవత్సరం 90 నుండి 95శాతం బడ్జెట్ ఖర్చు కావడానికి ఖచ్చితంగా అంచనాలు రూపొందించడం జరిగింది. ఆ లక్ష్యంతోనే అధికారులు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

**2.00 మ.** వీటికి సంబంధించిన రూపకల్పన, ఎక్కడెక్కడ నుండి రుణాలు పొందాలనేది నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది మన ప్లాన్‌బడ్జెట్‌లో ఇన్‌డైరెక్ట్ అంశం. ఎవరు

దీనిని మెచ్చుకున్నా, మెచ్చుకోకున్నా ప్రజలు దీనిని అద్భుతంగా మెచ్చుకున్నారు. అధికారులు అందరూ మా యొక్క కృషి ఉందని చెప్పారు. మొట్ట మొదటిసారి ఇంత బాగా బడ్జెట్ తయారుచేశారని నిపుణులు, అధికారులు ప్రశంసలను తెలియజేశారు. దీనికి ఆర్థికశాఖ మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. సంక్షేమం, అభివృద్ధి అనేది రెండు జోడు ఎద్దులుగా వెళ్లాలని కెసిఆర్ గారు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అన్ని సంక్షేమ శాఖలకు బడ్జెట్ ఖచ్చితంగా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా పెట్టడం జరిగింది. మైనారిటీ సంక్షేమంలో రూ.200 కోట్లు పెట్టని ప్రభుత్వాలు ఉంటే, 2014-15లో మా ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయిస్తే, 2015 – 16లో రూ.1100 కోట్లకు పైగా కేటాయించి ఈ సంవత్సరం రూ.1200 కోట్లకు పైగా పెట్టి దానిని ఖచ్చితంగా ఖర్చు పెట్టాలని, ఖర్చు పెట్టని పక్షంలో carry forward చేయాలని సభ్యులు, మిగతావారు ఆశిస్తున్నారు. ఒకేసారి 70 స్కూల్స్‌ను ఒకే మైనారిటీ రంగంలో ఒకే సంవత్సరంలో ఇవ్వడం అనేది నూతన తెలంగాణ చరిత్రలో లిఖించదగినది. కళ్యాణ లక్ష్మీ అనే పథకం గత సంవత్సరం దళితులకు, గిరిజనులకు, మైనారిటీ వాళ్లకు షాదీ ముబారక్ ఇస్తున్నారు మరి మా పరిస్థితి ఏమిటని బిసి వర్గాలు, మిగతా కులాలలో ఉన్న పేద వర్గాలవారు అడిగారు. దానికి ఈ రోజు దళిత, గిరిజన, అట్టడుగు వర్గాలకు చెందే విధంగా ఈ కళ్యాణ లక్ష్మీని ప్రకటించడం జరిగింది. దీనిని ఉపయోగించుకొని 70 వేల మంది వధువులు పెండ్లి చేసుకొని సుఖంగా ఉన్నారు. అందరికీ మెచ్చే విధంగా చేరువ చేయడం మన ముఖ్యమంత్రిగారి లక్ష్యం. ఈ పథకం రాష్ట్రంలో ఉన్న పెండ్లికాని ఆడపిల్లలకి, పేద తల్లి దండ్రులకు ఒక పెద్ద ఉపశమనం.

సాగునీటి కోసం ప్లాన్ బడ్జెట్‌లో 40% వరకు ఉన్న రూ.25,000 కోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయించాం. పెద్ద పెద్ద రాష్ట్రాలలో కూడా ప్లాన్ బడ్జెట్ కూడా రూ.25,000 కోట్లు ఉండటం లేదు. మన తెలంగాణ రాష్ట్రంలో రూ.25,000 కోట్లు సాగునీటికి పెట్టడం మామూలు విషయం కాదు. ఈ సాగునీటి బడ్జెట్ కృష్ణా, గోదావరి మీద పెట్టే అన్ని కార్యక్రమాలకు, తుమ్మిడిహట్టి మొదలుకొని కాళేశ్వరం , దేవాదుల, గోదావరిలో ఉన్న దుమ్ముగూడెం ప్రాజెక్టు వరకు కృష్ణాలో పాలమూరు, దిండి ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయించడం చాలా సంతోషించ వలసిన విషయం. మరొక ముఖ్యమైన విషయం కొత్త ఆయకట్టు కోసం నిధులు సమకూర్చుకోవడం, వచ్చే మూడు సంవత్సరాలలో ప్రతి నియోజక వర్గంలో, ఒక్కొక్క నియోజక వర్గానికి లక్ష ఎకరాలకు నీటిసరఫరా కోసం రూ.25,000 కోట్లు కేటాయించడం, అనుమతుల కోసం ప్రయత్నాలు, అగ్రిమెంట్ల కోసం అడ్వాన్స్‌లు ఇవ్వడం సాగునీటి కోసం చేసిన కృషి గర్వించదగినది. గత 21 నెలల్లో ముఖ్యమంత్రిగారు చాలా సమయాన్ని సాగునీటి కోసం కేటాయించి అద్భుతమైన ప్రాజెక్టుల రూపకల్పనలో ఇంజనీర్‌గా మారిన మన ముఖ్యమంత్రిగారు ప్రజల కష్టాలను ఆదుకోవడానికి ఇన్ని వేల కోట్ల రూపాయలు కేటాయించారు. గత సంవత్సరం కృష్ణా, గోదావరికి ఒక చుక్క కూడా నీరు అందని పరిస్థితి. ఇంద్రావతి, ప్రాణహిత ప్రాజెక్టుల క్రిందకు మాత్రమే నీళ్లు ఉన్నాయని, ఆ నీరు మనకే గాక ఇంకా ఇతర రాష్ట్రాలకు కూడా ఉపయోగపడతాయి. ఈనాడు 500 TMCలుగా ఉన్న నీటి నుండి 600 TMCల నీరు తీసుకోలేము, కాబట్టి వచ్చే మూడు సంవత్సరాలలో రూ.25000 కోట్లు తెలంగాణ ప్రాజెక్టులకు, ప్రతి జిల్లాలో 10లక్షల ఎకరాల సాగుకు ఉపయోగపడే విధంగా ఉంటుందని తెలుపుతున్నాను. బ్రాహ్మణ సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించడం దీనిని బట్టి అన్ని వర్గాలను సమానంగా చూస్తుంది.

జాతీయ సగటు వృద్ధిరేటు 8.6% ఉంటే, మన రాష్ట్రంలో వృద్ధిరేటు 11.67%గా ఉంది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.93,231 కోట్లు ఉంటే మన రాష్ట్ర జాతీయ ఆదాయం రూ.1,43,000 కోట్లుగా ఉండటం, అక్కడ ఉన్న వృద్ధి రేటు దాదాపుగా రూ.50,000 కోట్ల పైచిలుకు పెరగడం జరిగింది. సంక్షేమంలో, అభివృద్ధిలో వేగాన్ని పుంజుకుంటున్నాం.

ఆరోగ్యం, విద్యా ఈ రెండు రంగాలు ప్రజలకు ఎక్కువ ఉపయోగపడేవి. ఆరోగ్యం గురించి ఆలోచిస్తే హైదరాబాద్‌లో 6 దశాబ్దాలుగా కోటికి పైగా జనాభా పెరిగారు కాని హాస్పిటల్స్ పెరగలేదు. కార్పోరేట్ హాస్పిటల్స్ పెరిగాయి కాని ఉస్మానియా, నిమ్స్, గాంధీ హాస్పిటల్స్ తప్ప కొత్తగా ఏమీ ఏర్పాటు కాలేదు. మాజీ యం.పీగారు ఉస్మానియా హాస్పిటల్‌లో ఉంటే చూడడానికి వెళ్లినప్పుడు అక్కడ ఐసియు పరిస్థితి చాలా గందరగోళంగా ఉంది, కానీ ఈ మధ్యకాలంలో అనేక మార్పులు వచ్చాయి. గత సంవత్సరం బడ్జెట్‌లో రూ.4,500 కోట్లు ఉంటే, దానిని ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.1,100 కోట్లకు పెంచడం జరిగింది. హైదరాబాద్‌లో నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పెట్టడం, వాటికి కావలసిన నిధులు, సదుపాయాలు మొదలుగువాటికి ఈ బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

విద్యకు సంబంధించి రూ.11,000 కోట్లను కేటాయించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సాగు నీరు, విద్యా, ఆరోగ్యం, కళ్యాణ లక్ష్మీ, మిషన్ భగీరథ మొదలైన వాటి కోసం ఎక్కువ సమయం కేటాయించి, ఆ కార్యక్రమాలను నిర్వహించడానికి 11 మంది వి.సి.లను నియమించడం మొదలైనవన్నీ ఈ బడ్జెట్ తరువాత నిర్వహిస్తుందని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం పట్టణ అభివృద్ధి కొరకు మున్సిపాలిటీలు, కార్పోరేషన్స్ పట్టించుకోలేదు. కానీ, మన ప్రభుత్వం వరంగల్ నగరం కార్పోరేషన్ అయిన తరువాత రూ.300 కోట్లు కేటాయించడం జరిగింది. మిగతా నాలుగు కార్పోరేషన్‌లుగా ఉన్న రామగుండం, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం వీటన్నింటికీ కూడా ప్రతి సంవత్సరం రూ.100 కోట్లు కేటాయించాలని పెట్టిన బడ్జెట్ ఇది. మున్సిపాలిటీలుగా ఉన్న మిగతా ప్రాంతాలకు కూడా రూ.500 కోట్లు కేటాయించింది. అన్ని గ్రామాలలో అనేక సంక్షేమ పథకాలను నిర్వహించిన ఘనత మన ముఖ్యమంత్రిగారిది. ఆసరా పెన్షన్ పథకంలో రూ.28 లక్షలు ఉంటే దానిని రూ.35 లక్షలకు పెంచడం జరిగింది. రేషన్ కార్డులను కూడా పెంచడం జరిగింది. సాగు నీటి, వైద్య ఆరోగ్య, సంక్షేమ రంగాలలో కేటాయింపులు చేసుకొని భారతదేశంలోనే కొత్త పద్ధతిలో బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగింది. అన్ని వర్గాల ప్రజలు, అన్ని రాజకీయపక్షాలు తెలంగాణ ప్రభుత్వానికి సహకరించాలని కోరుతూ, ఈ అవకాశాన్ని ఇచ్చిన మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again tomorrow, the 18h March, 2016 at 10.00 A.M.

(The House then adjourned at 2.15 p.m. to meet again at 10.00 am on 18.03.2016 )

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana  Legislative Council and Printed at  the Assembly Press, Public Gardens, Hyderabad.”**